శ్రీ సాయి అనురాగము

భక్తుల యెడ బాబా యొక్క అవ్యాజమైన ప్రేమ



తెలుగు రచయితలు

పెండ్యాల శ్రీనివాస్

డా॥ ఒరుగంటి ప్రసాద్

షిరిడీ సాయిబాబా, సైదాబాద్, హైదరాబాద్

శ్రీ సాయి అనురాగము

భక్తుల యెడ బాబా యొక్క అవ్యాజమైన ప్రేమ

సేకరణ

విన్ని చిట్లూరి

ఆంధ్రీకరణ

పెండ్యాల శ్రీనివాస్

(Pendyala Srinivas)

డా. ఓరుగంటి ప్రసాద్

(Dr. Oruganti Prasad)

మొదటి ప్రచురణ	:	2021 సంవత్సరము
కాపీలు	:	500
వెల రూ.	:	225
ప్రచురణ మరియు ప్రతులకు		శ్రీ శిరిడి సాయిబాబా మందిరము రోడ్ నెం.4 లక్ష్మీ నగర్ కాలనీ సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణా – 500 059
ఫోన్	:	8019262315 7702003403 7660999338
ప్రింటింగ్	:	శ్రీ సాయిరాం ప్రింటర్స్, హైదరాబాద్ 040– 23232316

విషయ సూచిక

ముందుమాట vi

కృతజ్ఞతలు .... vi i

ప్రవేశిక viii

అవతారిక ix

అధ్యాయము – 1 బాబా యొక్క రహతా సంబంధము 01

అధ్యాయము – 2 నీమగాంతో సాయిబాబా సంబంధము 09

అధ్యాయము – 3 ధూప్ ఖేడా గ్రామము - సాయిబాబా 18

అధ్యాయము – 4 బాబా బాంద్రాకు (ముంబయి) ఏతెంచుట 28

అధ్యాయము – 5 హార్డాకు బాబా వెళ్లుట 32

అధ్యాయము – 6 బాబా భివ్ పురి ప్రయాణము 47

అధ్యాయము – 7 శిరిడీలో బాబా భక్తుల గృహములు 59

అధ్యాయము – 8 బాలాజి పిలాజి గురవ్ గృహము 63

అధ్యాయము – 9 తుకారామ్ సుతార్ గృహము 66

అధ్యాయము – 10 భాగోజి షిండే గృహము 71

అధ్యాయము – 11 మాధవరావ్ దేశ్ పాండే (శ్యామా) గృహము 73

అధ్యాయము – 12 మహల్సాపతి గృహము 76

అధ్యాయము – 13 రామచంద్ర దాదా పాటిల్ గృహము 87

అధ్యాయము – 14 లక్ష్మణ్ కచేవార్ జాకడి గృహము 92

అధ్యాయము – 15 లక్ష్మణ్ రత్న పార్కే గృహము 94

అధ్యాయము – 16 కాశీరామ్ షింపి గృహము 97

అధ్యాయము – 17 **బాబా అనురాగము వ్యక్తమగుట—శరీరమునకు.......103**

అధ్యాయము – 18 **నానా సాహిబ్ చందోర్కర్ మరియు తేనీరు............108**

అధ్యాయము – 19 **బాబా తన భక్తులకు ఆహారమునిచ్చి పోషించుట..... 111**

అధ్యాయము – 20 **జ్యోతింద్ర తర్కడు మరియు కరుబూజా పండ్లు........115**

అధ్యాయము – 21 **రేగే మరియు అరటిపండ్లు..120**

అధ్యాయము – 22 **అనురాగమును వర్షించుటలో....................................122**

అధ్యాయము – 23 **బాబాకు తన భక్తుల యందు ప్రేమ మరియు సంరక్షణ........129**

అధ్యాయము – 24 **అబ్దుల్ కరిమ్ రంగారి..133**

అధ్యాయము – 25 **ఇమామ్ భాయ్ చోటా ఖాన్.......................................135**

అధ్యాయము – 26 **మిస్టర్ క్లర్క్...141**

అధ్యాయము – 27 **రావు బహుదూర్ ఎస్.బి. ధుమాల్...........................145**

అధ్యాయము – 28 **రఘువీర భాస్కర పురందరే...150**

అధ్యాయము – 29 **బాబు ప్రధాన్...158**

అధ్యాయము – 30 నానా సాహిబ్ నిమోన్కరు అను శంకర్రావు రఘునాథ్ దేశ్పాండే........**161**

అధ్యాయము – 31 **బాలకృష్ణ వామన్ వైద్య.......................................166**

అధ్యాయము – 32 **రామచంద్ర రామకృష్ణ సమంత్................................172**

అధ్యాయము – 33 **బాలకృష్ణ కపర్డే...175**

అధ్యాయము – 34 **విఠల్, ఎన్.వైద్య...177**

అధ్యాయము – 35 **దత్తాత్రేయ దామోదర్ రస్నే (నానా సాహోబ్ రస్నే).179**

అధ్యాయము – 36 **చిన్నవి మరియు పెద్దవియగు జంతువుల..................189**

అధ్యాయము – 37 **హజరత్ దుర్వేష్ హాజి మోహమ్మదు సిద్ధిక్ ఫాల్కే...192**

ముగింపు

ముందుమాట

బాబాకి సశీరీరులుగా ఉన్నప్పుడు, రహతా, నీమగాం, గ్రామములను దాటి వెళ్ళలేదు. ఒకటి, రెండు యిండ్లకు నేరుగా వెళ్లినను, అనేక భక్తుల గృహములకు ఛాయాచిత్రపట రూపములుగా వెళ్లియున్నారు. ఈ భక్తులు జీవితములు / వారి గృహములు యీ పుస్తకమును వ్రాయబడియున్నవి.

శిరిడి చాలా మార్పు చెందుతూ వచ్చుచున్నది. శ్రీసాయి సచ్చరిత్రలో తెలుపబడిన భక్తులు గృహములు, బాబా శిరిడిలో నడచిన మార్గములు, భక్తులను ఆశీర్వదించిన పలు రీతులు, వీటి వివరములను శిరిడీకి వచ్చు భక్తులు తెలుసుకొనుటకు కుతూహలపడుచున్నారు. అందువలన వీటి గురించి తెలుపుటకు ఒక సమగ్రమైన పుస్తకమునకు అవసరము వచ్చినది.

ప్రతియొక్క భక్తుడు, భక్తులను వెన్నంటి వచ్చువాడు, భక్తవత్సలుడు, అగు సాయిని తన జీవితములో ముఖ్యముగా తెలిసికొని, ఆయన ప్రేమను పొందవలెను. ఇందులో ఇవ్వబడిన వివరములు శ్రీ సాయి సచ్చరిత్రను పఠించుట సులభము చేయును. ఇదియే ఈ పుస్తక రచనకు ముఖ్యోద్దేశము.

ఈ పుస్తకమును ఆంగ్లములో విన్ని చిట్లూరి గారు రచించియున్నారు. సాయి కృపతో యిప్పుడు తెలుగు భాషలోకి అనువదించబడియున్నది.

ఇట్లు

సాయి సేవలో

పెంద్యాల శ్రీనివాస్

(Pendyala Srinivas) 9444408264

డా. ఓరుగంటి ప్రసాద్

(Dr. Oruganti Prasad) (8019262315)

కృతజ్ఞతలు

- తెలుగులోకి అనువాదానికి అనుమతిని ఇచ్చిన శ్రీ విన్ని చిట్లూరి గారికి
- ముఖ్య రచయిత మరియు అంతా తానై రాసిన శ్రీ పెండ్యాల శ్రీనివాస్ గారికి
- గురుతుల్యులు సాయి భక్తులు బ్రహ్మాండము అంతా తానై అయిన శ్రీ చిల్లర కృష్ణ మూర్తి గారికి
- నా శ్రీమతి అనంత లక్ష్మీ సత్యవతి గారికి
- మిత్రులు, సాయి భక్తులు, ఆర్థిక సహాయము చేసిన శ్రీ మోపిదేవి వెంకట శివ గారికి
- శ్రీ షిర్డి సాయిబాబా మందిరము లక్ష్మీనగర్ ట్రస్టు మెంబర్లకి
- శ్రీ సాయి రామ్ ప్రింటర్స్ యాజమాన్యానికి మరియు సిబ్బందికి

ఇట్లు

డా ఓరుగంటి ప్రసాద్

రచయిత

ప్రవేశిక

బాబా యొక్క అనురాగము / ప్రేమ, సమైక్య దృష్టితో ఈ జగత్తునంతయు ఆవరించియున్నది. తనకు, తన భక్తులకు మధ్య వున్న ఋణానుబంధము, ఈ నాటితో, ఏ నాటిదో కాదు గత బహుజన్మల నాటిది యని బాబా నుడివియున్నారు.

ఈ పుస్తకము పెక్కు భక్తుల గృహములను వివరించుచున్నది. నానా సాహేబ్ డెంగలే మరియు కుశాల్ చంద్ యిండ్లకు సశీరీరులుగా వెళ్ళియున్నారు. తక్కిన భక్తుల గృహములకు చిత్ర పటములు రూపమున వెడలి యున్నారు.

ఇంతేకాక జీవజంతువులకు కూడ ముక్తి నొసగియున్నారు. ఒక పులికి సద్గతి కలిగించినది మనమందరము యెఱిగినదే.

చాలా దుర్ఘటనలను ఆపివేసిరి. దుఃఖములను తొలగించిరి. సంతానమును ఆశీర్వదించిరి, రోగములను హరించిరి. భక్తులు బాబా యెడల కృతజ్ఞతతో వుండిరి. బాబా సాక్షాత్ భగవంతుడే యని పూజించిరి.

ఈ పుస్తకమున బాబాతో ముడిపడిన భక్తుల జీవితములు వారి గృహములు, విశదీకరింపబడినవి.

మనము, యిందు తెలుపబడిన బాబా భక్తుల మార్గమునను సరించి బాబా ఆశీర్వాదమును పొంది, తరించెదము గాక.

అవతారిక

బాబా యొక్క ప్రేమ సమైక్య దృష్టితో ఈ విశ్వమంతయు ఆవరించుకొన్నది. అయినప్పటికిని, కొందరి భక్తులతో, బాబాకు గాఢమైన గత జన్మల బంధముండినది. ఆయన అనంతప్రేమ పెక్కు తరములకు చెందినది. శ్యామాతో బాబాకు 72 తరముల బాంధవ్యము, అలాగే నానాతో 4 తరముల బాంధవ్యము, బాబాయే దీనిని చెప్పియున్నారు. ఈ కూర్చు భక్తులు విశేష కటాక్షమును పంచుకొనిరి. ఈ విశేష యోగ్యత వలన వారు అనుగ్రహింపబడిరి. తక్కిన వారితో సంబంధం యొక్క దీర్ఘత తెలియదు.

ఈ పుస్తకము, శిరిడిలో మరియు చుట్టుప్రక్కల వున్న అనేక బాబా భక్తుల స్వస్థానములను గురించి వివరించుచున్నది. బాబా శరీరముతో శిరిడి విడిచి ఎక్కడికి వెళ్ళినట్లు కనపడదు. కానీ ఆయన రహతా నివాసి కుశాల్ చంద్ మరియు నీమగాం నివాసి నానాసాహెబ్ గృహములకు వెళ్లియున్నారు. దాబోల్కర్ యింటికి బాబా ఉబ్బెత్తు చిత్ర పట రూపమున వెళ్లియున్నారు. దాబోల్కర్ వంశస్థులు ఈరోజు కూడా ఆ చిత్రపటమును భద్రపరిచి పూజించుచున్నారు.

బాబా ఈ పుడమిలో సకల ప్రాణులను తొండ, పక్షి లేక పనికి మాలిన కుక్క అన్నింటిని ప్రేమించారు. ఆయనకు వాటిపై విశేషమైన బంధము మరియు ప్రియము ఉండెను. దీనికి సరియగు ఉదాహరణ బాబా, బాధపడుచున్న ఒక పులికి సద్గతి కలుగజేసినది.

సాయిబాబా ప్రేమ మనుజులలో, ధనికులకు పేదలకు యువకులకు మరియు వృద్ధులకు విస్తరించెను. బలవంతులను ప్రేమించెను, రోగులను, వారి బాధలను మరియు మనో వ్యాకులతను, మిక్కిలి అవగాహన చేసికొని తన ప్రేమ నందించెను. చీము కారుచూ, దుర్వాసనతో కూడి ఉన్న ఒక భక్తుడు భాగోజి షిండే యిందులకు ఉదాహరణము. అతడు బాబా సేవకులందరిలో మొదటివాడు, బాబా సహవాసము పూర్తిగా ననుభవించినవాడు. భాగోజి ప్రతిరోజు బాబా కాలిన చేతిని చేతితో తోమి, తిరిగి కట్లను కట్టుచుండెను. ఆ వ్యాధి మనకు అసహ్యము వేసినను, బాబా పూర్తిగా దానిని జ్ఞప్తిలో వుంచుకొనలేదు.

బాబా విపత్తులను తప్పించారు. దుఃఖములను తొలగించారు. కొందరికి సంతానము అనుగ్రహించారు. వాటిలో కొన్ని లీలలు ఈ పుస్తకమున యివ్వబడినది.

ఆ లీలను, వారి జీవితములను తెలుసుకుకొని, అర్థము చేసుకొనుట వలన, ప్రతి భక్తుడు, ఆ స్థితిని చేరుటకు కోరుకొనవచ్చును. ఆ లీలలను అనుభవించిన భక్తులు బాబాను మరిచిపోగలరా? నిజముగా వారు, తమ జీవిత కాలములో ప్రతి క్షణము బాబాను జ్ఞప్తి యందు వుంచుకొనిరి. మనము కష్టముల పాలైనప్పుడు మత గ్రంథములను చదువుటకు ఉపక్రమించెదము. అందవలన ఈ లీలలను చదివిన యెడల మనము వాటినుంచి అమూల్యమైన పాఠములను మన మేలు కొరకై నేర్చుకొనెదము. అవి మనకు ప్రేరణ కలగుజేయును మరియు జీవాధారము కల్పించును. ఉపశమనమునిచ్చును. బాబాకు మనము వేయు ప్రతి మెట్టు తెలియును.

భక్తుల గృహస్థానములు మరియు వారి జీవితములు, వర్ణింపబడుయున్నవి. మనము ఆ ప్రదేశములకు వెళ్లవచ్చును మరియు బాబా యొక్క ప్రేమామృతమును, పరిమళమును, ఆస్వాదించవచ్చును. ఆ భక్తులు, వారి ప్రస్తుత జీవితములలోనే గాక, గత జన్మలలో కూడ బాబాచే ఆశీర్వదింపబడియున్నారు. వారు, వారి గొప్ప అదృష్టము (పూర్వ పుణ్యము) కొలది బాబాను తమ గృహములకు ఆహ్వానించడమైనది. వారు బాబా రాకను ఆతురతతో యెదురుచూచుచుండిరి. వారు తమ గురువు బాబాకు, పూనికతో సేవలు చేయు ఆకాంక్షతో వుండిరి.

శిరిడిలో వున్న భక్తులతో బాబాకు మిక్కిలిగా బంధము వుండెను. ఆ భక్తులు, బాబా తమ గృహములు మీదుగా వెళ్లుటను ఉత్సాహముతో నిరీక్షించుచుండిరి. వారి పాద రేణువులు తమ యిండ్లను మరియు తమ ఐహిక జీవితములను పావనము చేయునని వారి ధృఢ నమ్మకము.

సాయి భక్తులైన మనకు వీరి గృహములను గురించి తెలుసుకొనుట చాలా ముఖ్యము. ఎందులకనగా, మనము సద్గురువు అడుగు జాడలలో నడవవచ్చును. పరిస్థితులు మారినప్పటికిని, ఆధునికత చోటు చేసుకొనినప్పటికిని, మనము గతకాలపు (గతించిన) స్మరణలోనికి వెళ్లి, ఆ మధుర స్మృతులను అనుభవించవచ్చును. బాబా అనుసరించిన క్రమబద్ధ దినచర్యలయందు పాల్గొనుటవలన, సద్గురువు బాబాను దరిచేరుటకు యిది యొక ఆశీర్వాదము.

అధ్యాయము - 1

బాబా యొక్క రహతా సంబంధము
చంద్రబాన్ చాంద్ సేటు గృహము
(ఛాయా చిత్రము 1.0)

బాబాచాంద్ కుటుంబమును అమితముగా ప్రేమించెడివారు. పలుమార్లు వారి గృహమునకు వెళ్లెడివారు. వీరిని గురించి సాయి సచ్చరిత 8వ అధ్యాయమున చెప్పబడియున్నది. శిరిడి నుండి పశ్చిమ వైపు ఉన్న రహతాకు వెళ్లి, అచటి ప్రవేశ ద్వారము గుండా లోనికి వెళ్ళిన, వీరి గృహము ఎడమవైపును కొన్ని గజముల దూరములో ఉన్నది. గృహము చక్కగా నిర్వహింపబడినది. పురాతన వస్తుశాలవలె కనిపించును. కుశాల్ చంద్ తాతగారు శివరాం రాజస్థాన్ నుండి కుటుంబముతో రహతాలో స్థిరపడ్డారు. రహతాలో స్థిరపడినందు వలన వారు కుటుంబమునుకు రహతేకర్ యను నామము ఏర్పడెను. ఆయనకు రాంచంద్, చంద్రభావ్ మరియు ఫ్రిజ్ చంద్ యను ముగ్గురు కుమారులు. రామ్ చంద్ యొక్క జ్యేష్ఠకుమారుడు కుశాల్ చంద్.

వారు మార్వాడి జైనులు మరియు సంపన్నులు మార్వరీలు మార్వర్ నుంచి వచ్చిన ధనిక వర్తకులు. జైనులు

మహావీర్ భగవానుని అనుచరులు. ఇచ్చట ముఖ్యముగా గమనించవలసినదే మన, వారు జైన మతస్థులయినను, బాబా గాని చాంద్ కుటుంబీకులు గాని పట్టించుకొనలేదు. బాబా గారికి వీరి కుటుంబము పై సమదృష్టి మరియు అమిత ప్రేమ వుండినదని చెప్పుటకు లవలేశమైన అనుమానము లేదు.

ఈ రోజు కూడా బాబా కూర్చున్న గదిలోకి ప్రవేశించగానే, గోడపైన ఎత్తుగా అమర్చబడిన మందిరమును, ఎడమచేతి వైపున చూడవచ్చును. ఈ మందిరమున భగవంతుడు మహావీర్ వెలసియున్నారు. దానిపైన చిన్నదైనా బాబా ఛాయా చిత్రపటమును చూడవచ్చును. ఆ ఛాయా చిత్రపటము అసలైనది. బాబా గారు వారి కుటుంబమునకు స్వయముగా యిచ్చినది. (చిత్రపటము 1-1) ఆ యిరువురికి ప్రతి రోజు పూజలు సలిపెదరు. ప్రతి సాయంత్రము, బాబాగారు కూర్చొనిన పవిత్ర స్థలములో ఒక నూనె దీపమును వెలిగించియుంచెదరు. ఇది ఒక విధమగు శ్రద్ధతో కూడిన ఆరాధన. బాబా కూర్చున్న స్థలము మరియు గది చక్కగా భద్రపరచబడియున్నవి.

చంద్రభాను కులీనులు బాబా భక్తులను, దయతోను, మర్యాదతోనూ తమ గృహమునకు ఆహ్వానించెదరు. వాస్తవానికి ఈ గది ఉదయము 8 గంటలకు తెరువబడి రాత్రి 8 గంటలకు

మూయబడుతుంది. భక్తుల ప్రశ్నలకు జవాబులిచ్చుటకు ఎప్పుడు, ఎవరైనా వొకరువుంటారు. (చిత్రము 1-2) ఈ గదికి చేరువలోనే, ఒక పెద్ద విశాల భవనములో చంద్రభాను వంశస్థులు నివసించెదరు. ప్రతియొక్క సాయి భక్తుడు తన యాత్రలో ఈ గదిని తప్పక దర్శించవలెను.

వీరి కుటుంబమునకు 2000 యెకరములు స్వంత భూమి గలదు. తమ కుటుంబ వృత్తికి "షివరాం రామచంద్ర చాంద్" అను నామమును 1928 సంవత్సరము వరకు వుంచుకొనిరి. వారికి ఔరంగాబాద్, జాల్నా మరియు సేలూలో ప్రత్తి మిల్లులు స్వంతముగ వుండెడివి. కాటన్ మార్కెట్, ఆహమ్మదు నగరు మరియు ఇతర ప్రదేశములలో గిడ్డంగులు గలవు. అహమ్మదు నగరు మరియు వేంబోరిలో ప్రత్తి గింజలు వేరు చేయు కర్మాగారములు లవు. గాంంగ్‌నగ ర్, అహమ్మదు నగరులో ఋణ సంస్థలు ఉండెడివి.

(సాయి లీలా మ్యాగజైన్ సంపుటము 66 నంబర్ 4.

"చంద్రభాన్ సాంద్ - రహతా"

"ఇతని జన్మ తారీకు తెలియదు. 13వ తారీకు డిసెంబర్ 1911 సంవత్సరమున మరణించెను. చంద్రబాను మరియు బాబా, వీరి మధ్య పూర్వజన్మ బంధము చాలా బలీయముగా

వుండెను. (చిత్రం 1-3) సంపన్నుడైనప్పటికిని వినయశీలుడు మరియు బాబాను అధికముగా ప్రేమించుచుండెను. ఇతనికి సంతానము లేదు.

ఎందులకనగ భార్యకు గర్భస్రావము జరుగుచుండెను లేదా శిశువు విగతజీవిగా జన్మించుచుండెను. ఇతనికి ముగ్గురు భార్యలు వున్నను బాబాను సంతానము కలుగుటకై ప్రార్థింపలేదు. కాని యితని అన్న కుమారుడు కుశాల్ చంద్ మిగులు పట్టింపుతో వుండెను మరియు బాబాను తన పినతండ్రికి సంతానము కలుగుటకు ఆశీర్వదింపమనెను. 1903 సంవత్సరమున బాబా ఆశీర్వాదము వలన ఒక పుత్రుడు జన్మించెను. ఆ శిశువుకు అమెల్ చంద్ అని పేరు పెట్టిరి. (నామకరణము చేసిరి) ఆ తరువాత అతడు 75 సంవత్సరములు జీవించెను. అమెల్ చంద్ తమ యింటికి బాబా చాలాసార్లు వచ్చిరని చెప్పెను. ఆఖరి సారిగా తన నిర్యాణమునకు మూడు రోజుల ముందు బాబా తమ యింటికి వచ్చిరి. వారి కుటుంబీకులు బాబాను సుఖాసీనులుచేసి, స్వల్పాహారమును యిచ్చువారు. బాబా 15 నుండి 30 నిమిషములు వరకు వుండి శిరిడికి వెళ్ళువారు. "

గ్రామస్థులు, బాబాను ఉరేగింపుగ, తాళవాద్యములతో తీసుకుని వెళ్లి ప్రవేశద్వారము వద్ద వదిలి పెట్టువారు



1.0 రహత్ లోని చంద్రబాన్
సాంద్ గృహము

1.2 బాబా గారు కూర్చున్న గది

1.1 బాబా గారి
ఒరిజనలు ఫోటో



1.3ఎ చంద్రసాంద్ యొక్క కుమారుడు
అమొలోక్ చాంద్

1.3 చంద్రసాంద్ (రహతా)

1.4 కుశాల్ చంద్ సాంద్

1.7 రహతాలోని ఈద్గా

1.8 రహతాలోని ఒక వీధి

1.6 లక్ష్మణ్ ముంగి

1.5 రహతాలోని మారుతి మందిరము

2.0 తృయంబక్ డెంగ్లె



2.2 బాబా కూర్చునే పవిత్రమైన స్థలము

2.1 తలుపు

2.3 నీమ్ గావ్ లోని ఖండోబా మందిరము

2.3 ఎ నీమ్ గావ్ లోని
ఖండోబా మందిరము

2.4 బాబా గారి విగ్రహము



2.4 ఎ బాబా గారి పాదుకలు

2.5 నీమ్ గావ్ లోని చావడి

2.6 నీమ్ గావ్ లోని బావి



3.0 చాంద్ పాటిల్ ఇల్లు

3.1 వేప చెట్టు



3.2 చాంద్ పాటిల్ సమాధి



3.3 బాబా వారి మందిరము



3.4 ధూప్ ఖైడీ గుడిలో
బాబా గారి విగ్రహము

3.5. ధునిమాయి

4.0 దబోల్కర్ గృహము
(1918)

4.0 ఎ ఇప్పటి దబోల్కర్ గృహము



4.1 గోవింద రఘునాథ్
దబోల్కర్

4.2 మెట్లు

4.3 శ్యామ్ రావ్ జయకర్
చిత్రించిన బాబా ఫోటో

4.4 కాకా మహజని ఇచ్చిన బాబా గారి ఫోటో

4.5 బాబా

4.8 దబోల్కార్ యొక్క కళ్ళజోడు పాదుకలు మరియు 3 నాణెములు

4.6 పుస్తకం

4.7 బాబా గారి చెక్కిన ప్రతిరూపము



4.8 ఎ దబోల్కార్ యొక్క టోపి

5.0 చోటుభయ్యా పారూల్కరే

5.1 సాధుభయ్యా నాయక్

5.2 ప్లేగు వచ్చిన గృహము



5.4 లక్ష్మణ రావు

5.5 చోటు భయ్యాకు బాబా గారు ఇచ్చిన చెక్కిన ఫోటో

5.6 చోటు భయ్యాకు బాబా గారు ఇచ్చిన పాదుకలు



6.0 కేశవ రావు ప్రధాన్



6.2 భివపూరిలోని బాబా వారి మందిరము

6.3 తులసి బృందావనము



6.4 భివ పురలో బాబా గారి సచ్చరిత్ర పారాయణలు చేస్తున్న దేవ్ బాబా



7.1 లక్ష్మీభాయి తుకారమ్ షిండే

7.2 లక్ష్మీ భాయి విగ్రహము

7.0 లక్ష్మీభాయి గృహము



7.3 లక్ష్మీ భాయి సమాధి



7.3 ఎ లక్ష్మీభాయి సమాధి పై మందిరము



8.0 పిలాజి గౌరవ్ ఇల్లు

8.1 తులసి బృందావనము

9.0 సిబ్బంది ధరించిన జెండాలు

9.1 జెండాలతో ప్రదర్శన

9.2 సంస్థానము నుంచి వచ్చిన
కాషాయ జెండా



10.0 భాగోజి షిండె ఇల్లు

10.1 భాగోజి షిండె



11.0 మాధవరావ్ దేశ్ పాండె ఇల్లు

11.1 మాధవరావ్ దేశ్ పాండె

11.2 గణపతి విగ్రహము

12.0 మహల్సాపతి ఇల్లు

12.1 బాబా గారి సటకా, కఫ్నీ (గోధుమ రంగు ప్లాస్టిక్ కవరులు) ఒక నాణెము

12.3ఎ బాబా గారి పాదుకలు

12.2 మూడు నాణెములు

12.4 మహల్సాపతి సమాధి


12.5 మహల్సాపతి

12.6 మార్తాండ్

13.0 రామచంద్ర దాదా
పాటిల్

14.0 లక్ష్మణ్ కచేవార్ జాకడి

16.0 కాశీరామ్ షింపి

18.0 నానా సాహెబ్ చందోర్కర్



కేశవ్ బి.గవాంకర్

20.0 జ్యోతేంద్ర తర్కడ్



21.0 మోఘు శ్యామ్ రేగె



22.0 తాత్యా కొటెపాటిల్

22.1 బైజా భాయి గణపత్ కోటె

27.0 రావు బహదూర్
యస్.బి. ధుమాల్

27.1 బాబా గారు ద్వారకామాయిలో
గోడ ప్రక్కన నిల్చోనుట

28.0 రఘువీర్ భాస్కర్ పురందర్

28.1 బాపు సాహెబ్ జోగ్

30.1 నానా సాహెబ్ నిమోంకర్ గృహము

30.2 కడవ

33.0 బాలకృష్ణ



35.0 నానా సాహెబ్ రాస్నె లేక దాము అన్న

37.0 ఫాల్కే వాడ



37.1 ఫాల్కేని సమాధి చేసిన స్థలము

కుశాల్ చంద్

ఇతను రాంచంద్ కు 1854 సంవత్సరమున జన్మించెను. సంపన్నుల గృహములో పుట్టినను, చాలా వినయశీలుడు. నియత విద్య లేకున్న అతను వ్యాపార దక్షత గల వ్యాపారస్థుడు. అతని నైపుణ్యము వలన వారి వ్యాపారము బాగుగ అభివృధి చెందెను.

"బాబా కుశాల్ చంద్ ను అమితముగ ప్రేమించెను"(చి 1-4) అందువలన ప్రతి పక్షమునకు ఒకసారి అతనిని కలియుటకు బాబా వెళ్ళిరి. కుశాల్ చంద్ శిరిడికి రాలేకపోయినచో బాబా అతనని పిలుచుకొని వచ్చుటకు టోంగాను పంపిరి. బాబా రహతాకు టోంగాలోను లేక కాలినడకను వెళ్ళువారు. రహతాను చేరగానే బాబా ప్రధానశాలకు ప్రక్కన ఉన్న పళ్ళ తోటకు మొదట వెళ్ళువారు. అది కుశాల్ చంద్ కు స్వంతమైనది. తరువాత బాబా తన రాకను కుశాల్ చంద్ కు తెలుపగా, అతను తన కార్యమును వదలివైచి వెంటనే వెళ్ళి బాబాను పిలిచికొని వచ్చెను. (వచ్చును)

కుశాల్ చంద్ బాబాకు రాజమర్యాద చేసెను. అతను సంగీత వాయిద్య బృందముతో పళ్లతోటకు వచ్చెను. గొప్ప ఉత్సవ వేడుకలతో బాబాను తన గృహమునకు ఆహ్వానించెను. తన గృహమున పూజించెను. సుఖాసీనులను చేసి బాబాకు

అనుకొనుటకు బాలీసును అమర్చెను. తరువాత స్త్రీలు, బాబాకు పండ్లు, మిఠాయిలు అల్పాహారములను యిచ్చువారు, సాధారణముగ చేసిన రొట్టె ముక్కను పాలతో సహా సేవించేవారు. తరువాత ఒక అరగంట సమయము కుతుహలముగ గడిపి, శిరిడికి మరలి వెడలువారు.

కుశాల్ చంద్ చెప్పుచున్నాడు, "బాబా రహతాలోని చావడి లో కొన్ని రోజులు శిరిడికి వెళ్లుటక పూర్వము గడిపిరి". కుశాల్ చంద్ సత్ఫలముగ జీవితమును గడిపి 15వ తారీకు నవంబర్ 1918లో కాలము చెందెను. బాబాకు కుశాల్ చంద్ కు మధ్య లోతైన అనురాగము వుండినందువలన తన గురువు నుండి వేరుచేయబడిన ఎడబాటును ఓర్పుకొనలేక బాబా నిర్యాణమునకు సరిగ్గా ఒక నెల తరువాత, కుశాల్ చంద్ మృతి నొందెను. "

(సాయి లీలా పత్రిక, సంపుటము 66 నెం.4)

రహతాలోని మారుతి మందిరము

రహతా ప్రవేశద్వారమును ప్రవేశించి కొంతదూరము వెళ్ళినచో ఎడమచేతి వైపున కుశాల్ చంద్ గృహము మరియు కుడివైపున మారుతి మందిరము కాననగును.

(చి ప –5)

ఈ మందిరము కుశాల్ చంద్ గృహము వీధికి ఎదురుగా వున్నది.

(చి ప 1-6) లక్ష్మణ్ ముణ్గే యను భక్తుడు తాను బాబాను 1890 సంవత్సరమున మొదటిసారిగా దర్శించితినని చెప్పుచున్నాడు. అప్పుడు బాబా మారుతీ మందిరములో వున్నారు. తన వివాహమునకు కొంత పైకమును తన బంధువుల వద్ద నుండి తెచ్చుకొనుటకు రహతా వెళ్ళెను. అచ్చట బాబాను దర్శించినపుడు బాబా "నీకు నగలు ఖరీదు చేయుటకు 1000 లేక 2000 రూపాయలను కావలెనని నా వద్ద నుండి పుచ్చుకొనుము" అని చెప్పరి. గోనె సంచిపై కూర్చొని రేకు డబ్బాను వుంచుకొని యున్న, ఈ బాబా తనకు యెలా సహాయము చేయ వీలగునని ముణ్గే సంశయించెను. నిరాశతో ఆ స్థలమును వదిలిపెట్టను. కాని ఆ దారిలో ఒక స్నేహితుని కలిసెను. అతడు తనను ఒక గుజరాతి షావుకారుకు పరిచయమొనర్చెను. అతడు ముణ్గేకు కావలసిన పైకమును సమకూర్చెను. వివాహము సంతోషముగా జరిగిపోయెను

ఈద్ గాః

"ఈద్ గా" (చి.ప.1-7) తెల్లని గోడ వలె నుండు ఒక నిర్మాణము. ఇది వీరభద్ర మందిరము సమీపమున వున్నది. ఈద్-ఉల్-ఫితర్ యను పండుగ నాడు మహమ్మదీయులు

నిలుచొని ప్రార్థించు గోడయే "ఈద్గా" జవహర్ అలీ యను ఫకీరొకడు, అహ్మద్ నగర్ నుండి శిష్యులతో రహతా వచ్చెను. వీరభద్ర మందిరమునుకు సమీపములో నున్న స్థలములో దిగెను. ఆ ఫకీరు బాగా చదువుకున్నవాడు.

ఖురానంతయు వల్లించగలడు. మధురభాషణుడు. ఆ యూరిలోని భక్తులు వచ్చి వానిని సన్మానించుచు, గౌరవముతో చూచు చుండెడి వారు, వారి సహాయముతో, వీరభధ్ర మందిరమునకు దగ్గరగా "ఈద్ గా" నిర్మించుటకు పూనుకొనెను. ఈ విషయములో వివాదము లేచి, అది ఘర్షణలకు దారి తీసెను. దానితో జవహర్ అలీ రహతా విడిచి, షిరిడి చేరి, బాబాతో మసీదు నందు ఉండసాగెను. అతడు బాబా తన శిష్యుడని చెప్పువాడు. తరువాత జవహర్ అలీ బాబాను తనతో తీసుకుని రహతా వెళ్లెను. కాని షిరిడిలోని సాయి భక్తులకు బాబా రహతాలో నుండుట్ల ఎంత మాత్రము ఇష్టము లేకుండెను. అందుచే వారందరూ కలిసి రహతాకు వెళ్లి, మరల సాయిబాబాను షిరిడికి పిలుచుకొని వచ్చిరి. (శ్రీ సాయి సచ్చరిత్ర అధ్యాయము 5) ముస్లిం భక్తులు 2500 సంవత్సరములు పురాతన "ఈద్ గాను" పడగొట్టి దాని చుట్టూ వున్న స్థలమును శుభ్రపరిచిరి. ఇప్పుడు, అచట, దాని స్థానంలో క్రొత్త ఈద్గా ఉన్నది.

ప్రవేశ ద్వార తోరణము

ఈ ప్రవేశ ద్వారము తోరణము (విలు వంపు) ఆకారములో నిర్మించబడినది. దీనిని గూర్చి సాయి సచ్చరిత 5వ అధ్యాయములో చెప్పబడినది. ఈ ప్రవేశ తోరణ ద్వారము వద్ద బాబాను రహత గ్రామస్థులు ఆహ్వానించుటకు వచ్చిరి. మరియు బాబా కుశాల్ చంద్ గృహమునకు వచ్చి, మరలి వెళ్ళినప్పుడు ఈ ద్వారము వద్దనే సాగనంపిరి.

అధ్యాయము ౨

నీమగాంతో సాయిబాబా సంబంధము

షిరిడీలో మహాలక్ష్మి మందిరమునకు ముందర వున్న ప్రదేశమంతయు పూర్వము చెరుకు పొలాలుగా వుండేవి. చెరుకు పంటకు అధికముగా నీరు కావలయును. అందుకే పొలములను దీర్ఘ చతురస్రాకారముగ విభజించి, పెరుగుటకు నీళ్లను నింపారు. పొలముల గట్టుపైన "కోట్ గల్లి" లో నడిచి ప్రధాన శాలకు బాబా వారు వెళ్లెడివారు. ఇప్పుడు దీనిపేరు, నగర్ – మన్మాడు రహదారి. శిరిడికి తూర్పున 2 మైళ్ళలో నీమగాం ఉన్నది. బాబా రహదారిలో నడుచునప్పుడు, ఆయనకు ఎడమవైపు "నీమగాం" ఉన్నది మరియు "నిగోజ్" బాబాకు

కుడివైపు రహదారికి ఎదురుగా ఉన్నది.

బాబాకు డెంగలే కుటుంబము పై మిక్కిలి ప్రేమ, తరచుగా నానా సాహెబ్ ఇంటికి పోవువారు శ్రీ సాయి సచ్చరిత్రలో 5వ అధ్యాయములో ఇతని గురించి చెప్పబడియున్నది. ఇతను క్రీ.శ. 1800 సంవత్సరమున పీష్వాగా (ప్రధాన మంత్రి వలె) వుండిన, ప్రసిద్ధిచెందిన త్రయంబక్ డెంగల్ (చి.ప. 2.0) వంశమునకు చెందినవాడు. ఈయనకు 2000 సిపాయిల సైన్యము వుండెను. ఈయన ధైర్యమునకు మెచ్చి గౌరవించేవారు. ఈయన ఒక కోటలో నివసించెను. బాబా సాహబ్ పై బాబా మిక్కిలి అనురాగము చూపిరి. అతని యింటిలో పెక్కు మధ్యాహ్నములు గడిపిరి.

నానా సాహెబ్, బాబా సాహెబ్ యొక్క చిన్న తమ్ముడు. ఇద్దరు భార్యలు వున్నప్పటికిని, నానా సాహెబుకు పుత్ర సంతానము కలుగలేదు. బాబాసాహెబ్ బాబాను ఎక్కువగా సేవించుచుండెను. బాబాకు గొప్ప భక్తుడు. అందువలన తన తమ్ముని శిరిడికి బాబాను దర్శించుటకు (సత్పురుషుల లేక దైవ దర్శనము చేసి వారి ఆశీర్వాదము పొందుటకు) పంపెను. బాబా అనుగ్రహము వలన పుత్రసంతానము కలిగెను. నానా సాహెబ్ కృతజ్ఞతతో బాబా కీర్తిని నలుదిశల వ్యాపింప జేసెను.

నానాసాహెబ్ బాబా కూర్చు భక్తులలో ప్రధమ శ్రేణికి చెందిన వాడు. అందువలన అతనికి బాబా నీటితో దీపములు వెలిగించు లీలను చూచు భాగ్యము కలిగెను. దాసుగణు, ఈ లీలను, అధ్యాయమ 31, భక్త లీలామృతములో వర్ణించెను. నూనె వర్తకులు దీపము వెలిగించుట బాబాకు, నూనె యిచ్చుటను నిలిపివేసిరి, వారు, బాబా ఏమి చేయుదురో చూచుటకు మసీదుకు వెళ్ళిరి. బాబా ప్రమిధలను పావనమైన నీటితో నింపెను. దీనిని చూచిన వర్తకులు ఇది ఒక పిచ్చి పని యని నుడివిరి. నానా సాహెబ్ ఇందులకు వారితో తన అసమ్మతిని దెలిపెను. శ్రీహరికి తెలియును, బాబా యొక్క శక్తియని చెప్పను. రాళ్ళకుప్పలో మణి వుండిన, దానిని రాయి అని చెప్పగలరా? యని వర్తకులను ప్రశ్నించెను. దీపములను ముట్టించిన వెంటనే, అవి రాత్రి యంతయు వెలుగుచునే యుండెను. ఆ అద్భుతమును చూచి ఆశ్చర్యచకితుడయి, బాబా పాదములపై బడెను. తన జీవితాంతము వరకు బాబాకు కూర్చు భక్తుడుగ వుండెను.

నానాసాహెబ్ నిద్రించుటకై ఒక కొయ్య పలకను తీసికొని వచ్చెను. బాబా దీనిని మసీదు పైకప్పు నుండి వేలాడదీసి నిద్రించుచుండెను. ఈ అద్భుత లీల శ్రీ సాయి సచ్చరిత 10-వ అధ్యాయమును చదవరులు చూడవచ్చును.

నానా సాహెబ్ ఆచారవిధి ప్రకారము పూజించుటకు బాబాను కోరెను. కానీ బాబా అనుమతించలేదు. బాబా ఇలా పలికెను ధుని దగ్గర వున్న ఎర్రని రంగు పూయబడిన స్తంభమునకు మరియు ఆచార విధి ప్రకారము పూజ చేయుము. నానాసాహెబ్ బాబా సాహెబ్ యొక్క ఛాయాచిత్ర పటములు దురదృష్టవశాత్తు వీరి వంశస్థుల దగ్గర లేవు.

దుర్గము (కోట) తలుపులు

నానా సాహెబ్ గృహము ఒక దుర్గము లోపల వున్నది. దుర్గము రెండు గోడలతో బలపరుచబడినది. రెండు గోడలు బండరాళ్లతో నిర్మించబడినది. వాటికి మధ్య 20 అడుగుల దూరము వున్నది. అందువలన రెండు తలుపులు గలవు (చి.ప. 2-1). రెండు తలుపులు చాలా బలమైనవి, మరియు దృఢమైనవి. తలుపుల చట్టములు శృంగారముగ చెక్కబడినవి.

సాయిబాబా నానా గృహమునకు మొదటిసారి వెళ్ళినపుడు సాయిబాబాను ఆహ్వానించు విధముగ, తలుపులు అవిగానే తెరుచుకున్నాయి యని చెప్పెదరు. గృహములోని వారు ఆశ్చర్యచకితులైరి. సాయిబాబా వచ్చారని వారికి తెలియును.

బాబా సాహెబ్ మరియు నానా సాహెబ్ కులీనులు యింకను అచ్చట వసించుచున్నారు.

బాబా కూర్చున్న పవిత్ర స్థలము

నానాసాహెబ్ గృహమును ప్రవేశించగానే మొదట బురదతో (మట్టితో) నిర్మించబడిన ఆవరణ గలదు. ప్రతిరోజు ఆ గృహిణిలు పేడతో అలుకుతారు. బాబాసాహెబ్ వంశస్థుడైన వసంతరావు ప్రకారము సాయిబాబా ఆవరణలోనే కూర్చునిరి. లోపటికి వెళ్ళటం అరుదు. బాబా ఆసీనులైన ఈ పవిత్ర స్థలమునకు గుర్తుగా తులసి బృందావనమును నిర్మించిరి (తులసి మొక్కను ఒక పాత్రలో వుంచిరి) (చి.ప. 2-2) ఇప్పుడు తులసి బృందావనము లేదు. అనతి కాలములనే ఒక మందిరమును ఇచ్చట నిర్మించనున్నారు. జనవరి 2010 సంవత్సరమున ఈ స్థలము చదును చేయబడి మందిర నిర్మాణము ప్రారంభమైనది.

వేప చెట్టు

సాయిబాబా కూర్చొనిన స్థలమునకు కొన్ని గజముల దూరమున ఒక వేప చెట్టు తనంతట పెరిగినది. బాబా మహాసమాధికి 20 సంవత్సరముల అనంతరం వేప చెట్టు

పెరిగినదని చెప్పెదరు. వేప చెట్టు విరివైన పచ్చని ఆకులతో, బాబా కూర్చొనిన స్థలమునకు నీడను యిచ్చుచున్నది. చెట్టు యొక్క లేత చిగుళ్ళు నిజముగ చేదుగ వుండవు.

నీమగాం గ్రామము

గ్రామమును ప్రవేశించినప్పుడు అచ్చట ఒక ఖండోబా మందిరము గలదు. (చి.ప. 2-3 మరియు 2-3ఎ). అది ప్రధానశాల దగ్గర వున్నప్పటికి, ప్రవేశించిన వెంటనే, ప్రశాంతముగా వుండును. ఆ మందిరము 12వ శతాబ్దము నుండి అచట వున్నది. మొదట చిన్న ముంగిలి, తరువాత మూలస్థానము గలదు. పురాతన మందిరముల వలె, ద్వార తలుపులు చిన్నవిగ క్రిందికి వుండును. వాస్తవముగ ప్రాకుతు ప్రవేశింపవలెను. ఇది అందరూ వారి అహమును బయట వదిలిపెట్టుటను గుర్తింప చేయును. (అహమును బయట వదిలి పెట్టుటకు సంకేతము)

ఈ ముంగిలిలో బాబా కూర్చున్నారు బాబా మందిరమునకు వచ్చిన దానికి గుర్తుగా బాబా విగ్రహమును పాదుకలను బాబా ఆసీనులైన ప్రదేశములో మూలలో ప్రతిష్ఠించారు. (చి.ప. 2-4 / 2-4ఎ)

మందిరమునకు ముందర, అగ్నిని రగుల్చు పల్లము గలదు. పవిత్ర దినమగు "చంప షష్ఠి" రోజు (నవంబర్ నెల) ఈ పల్లము నందు రగిల్చిన నిప్పును (బొగ్గులు) నింపుదురు. భక్తులు ఖండోబాను ప్రార్థించి రగులుతున్న నిప్పు పై నడిచెదరు. ఎవరి పాదములు కాలవు.

ఈ మందిరము చుట్టూ ఇతర చిన్న మందిరములు గలవు. బాబా వీటిలో ప్రవేశించారా యనునది తెలియదు. సుందరమైన దత్తాత్రేయ విగ్రహముతో ఒక మందిరం గలదు. దీనికి తరువాత "పంచముఖి శివలింగ" మందిరము వున్నది. ఇది యొక అతిశయమైన మందిరము. మధ్యలో ఒక పెద్ద లింగము, చుట్టూర 4 చిన్న లింగములు గలవు. ఐదు లింగములు శంకరుడు, అంబిక, నారాయణుడు, గణపతి మరియు సూర్యునికి ప్రతీకలు. దురదృష్టముగ ఐదు లింగములు ప్రతిష్టింపబడిన తారీఖు తెలియదు. ఈ పురాతన ఆలయము 12వ శతాబ్దమున ఖండోబా మందిరము నిర్మింపబడినపుడే నిర్మింపబడినదని ఊహింపవచ్చును.

ఈ శివలింగములను పంచముఖియని చెప్పుటకు బదులు "పంచాయతనము " అని చెప్పవచ్చును. ఋగ్వేవదము "సత్ " అనునది "నిత్యము " అని ప్రకటించెను, కాని మునులు వివిధ నామములతో పిలిచెదరు. కనుక మనము వివిధ

దైవములను, ఆ పరమాత్ముని విభిన్న రూపములేయను దృష్టితో కొలువ వలయును.

ఈ దేవతలను ఐదు వర్గములుగ విభజింపవచ్చును. ఒక్కొక్కొ వర్గము పరమాత్ముని విభిన్న రూపములను తెలుపును. అవి విష్ణువు, శివుడు, దేవి, గణపతి మరియు సూర్యుడు, తాము ఆరాధించు దైవమే శ్రేష్ఠమనుచు, వేర్వేరు మతములు ఏర్పడెను. వీరు అన్నింటికి మూలం ఒక్కటే యను అంశమును మరచిపోయిరి. ఇవి మత విభేదములకు దారి తీసెను. ద్వేషము ప్రబలెను.

ఈ సమయమున, ఆదిశంకరులు, పంచాయతన పూజ విధానమును ఏర్పరిచి, మత సామరస్యమును నెలకొల్పిరి.

ఈ పంచాయతన విధాన పూజలో ఇష్ట దైవమును మధ్య నుంచి ఇతర దేవతలను నాలుగు మూలలో వుంచెదరు. ప్రతిమా రూపములోను, లేక సాంకేతిక ముగింపు పూజ చేయవచ్చును. విష్ణువునకు సాంకేతిక రూపము సాలగ్రామము (గండకి నదిలో దొరుకును) శివునికి సాంకేతిక రూపము బాణలింగము (నర్మదా నదిలో కాననగును) లోహపు శిల (రాయి) దేవికి ప్రతీక, కావిరాయి గణపతిని సూచించును. శిలాస్పటికము సూర్యునికి ప్రతీక. ఈ దైవములు, ప్రతిమల

రూపములలోను లేక ప్రతీకలు ఒక చతరస్రాకారములో వుంచబడును.

ఐదు దేవతలు ఒక చతురస్రాకారములో వుంచబడును.

ఐదు దేవతలు పంచభూతములకు ప్రతినిధులు. అవి గణపతి (భూమి) శివుడు (జలము) దేవి (అగ్ని) సూర్యుడు (వాయువు) విష్ణు (ఆకాశము).

చావడి

ఖండోబా మందిరమునుకు ప్రక్కన పురాతన చావడి (చి.ప 2-5) సాయిబాబా అందులో పచార్లు చేసెదరని చెప్పెదరు. అచ్చట స్థంభమున, పైన కీ.శ. 1209కి చెందిన ఫలకము వున్నది.

బావి లేక విహిర్

బాబా నీమగాం వచ్చినప్పుడెల్ల, ఈ బావి నీటితో కాళ్లు, చేతులు శుభ్రపరుచుకుని ఖండోబా మందిరమునకు వెళ్ళెదరు. విహిర్ అనునది చదురముగ వుండు బావి, కొలను వలె వుండును. అందులోకి మెట్లు గలవు. ఈ విహిరా నుంచి ఒక సొరంగం దారి వున్నదని చెప్పెదరు. గ్రామమును ఎవరైనను ముట్టడించినపుడు స్త్రీలు మరియు పసిపిల్లలు, సొరంగం ద్వారా బయటికి తరలింపబడెదరు. బాబా ఈ బావిలోని నీటిని

ఉపయోగించి నందు వలన అనగా తన పాదములను శుభ్రపరచి నందు వలన యిది నిజముగ " పాదతీర్థము" (పాదతీర్థము అనగా దేవతల పాదములను కడిగి లభించిన పుణ్య తీర్థము). ఈ బావి ప్రస్తుతము కూడా గ్రామమునకు మరియు పొలములకు నీటిని సమకూర్చుచున్నది.

అధ్యాయము - ౩

ధూప్ ఖేడా గ్రామము - సాయిబాబా

దారి తప్పిన అశ్వమును జూపి, చాంద్ భాయికి లీలలు జూపిన సాయీశుడు

మనము శ్రీ సాయి సచ్చరిత్రలో సాయిబాబా చాంద్ భాయ్ కి తప్పిపోయిన గుఱ్ఱమును సూచించెను మరియు అతను దూప్ ఖేడా గ్రామమునకు చెందిన వాడు అను అంశములను గురించి చదివెదము. ఈ చాంద్ భాయ్ ఎవరు, దూప్ ఖేడా గ్రామము ఎచట నున్నది, బాబా అతని గృహమునకు వెళ్లినది వీటిని గురించి విశదముగా వివరములను ఇప్పుడు తెలుసుకుందాము.

చాంద్ పాటిల్ గృహము:

చాంద్ పాటిల్ గృహము దూప్ ఖేడా యను చిన్న

గ్రామమున వున్నది. శిరిడి నుండి పైతానుకు వెళ్ళు మార్గములో వెళ్ళవలెను. ఆ గ్రామము పైతాను తాలూకాలో దక్షిణ పశ్చిమ వైపున వున్నది. 1340 ఎకరముల విస్తీర్ణము గలది. సుమారు 1000 మంది ప్రజలు నివసించి యుండిరి. గ్రామస్థుల జీవనోపాధి వ్యవసాయము. ఔరంగాబాద్ వరకు మార్గము ఫరవాలేదు. దాని తర్వాత శ్రమతో కూడిన పయనము చేయవలయును.

ఔరంగాబాదునకు దక్షిణ–పశ్చిమమున దూప్ ఖేడా గ్రామము గలదు. చాంద్ పాటిల్ ఆ గ్రామమునకు మునసబు (పాటీలు). అతనికి సంతానము కలుగలేదు. అతని భార్య తమ్ముని కుమారునికి శిరిడి గ్రామమున ఉన్న యువతితో పెళ్ళి కుదిరెను.

దారి తప్పిన అశ్వమును చాంద్ బాయికి బాబా ప్రదర్శించిన లీల శ్రీ సాయి సచ్చరిత్రలో చదువరులు చూడవచ్చును. సాయిబాబా షిరిడి నుంచి వెళ్ళిపోయి, మరల చాంద్ బాయ్ పెండ్లి గుంపుతో తిరిగి వచ్చుట మొదలగు వివరములు గలవు.

చాంద్ భాయ్ ఒకసారి ఔరంగాబాదునకు వెళ్ళునపుడు అతని గుర్రము తప్పిపోయెను. రెండు మాసములు జాగరూకతతో వెదికెను. కానీ ఫలితము లేకపోయెను.

నిరాశతో, చివరకు వెదుకుటను మానుకొని, జీనును భుజముపై వేసుకొని, గ్రామమునకు మరలిపోవుచుండెను.

చాంద్ భాయ్ మనుమడు బాల్ ఖస్ ప్రకారము అశ్వము దూప్ ఖేడా గ్రామము నుండి 15 / 20 మైళ్ళ దూరములో జంట గ్రామములగు సింధోన్ మరియు బింధోన్ దగ్గర తప్పిపోయెను. అశ్వ నష్టమునకు చాలా దీనముగా, జీనును భుజముపై వేసుకొని బరువుగా (అతి కష్టముగా) నడిచి పోవుచుండెను. అటు పిమ్మట చాంద్ భాయ్ ఒక ఫకీరు (ముస్లిము సన్యాసి) పెద్ద మామిడి చెట్టు నీడలో కూర్చుని యుండటను చూచెను. ఫకీరు చిలుము త్రాగుటకు ప్రయత్నించుచుండెను. దారి వెంట పోవు చాంద్ భాయిని పిలిచి, జీను గురించి ప్రశ్నించెను. అది తాను పొగొట్టుకొనిన గుఱ్ఱముదని చెప్పెను. ఆ దగ్గరలో నున్న కాలువ ప్రక్కన వెదుకుమని చెప్పెను. అతడచటకు పోయి గడ్డి మేయుచున్న గుఱ్ఱమును చూచి మిక్కిలి అచ్చెరువు నొందెను.

సంతసముతో, గుఱ్ఱమును తీసికొని ఫకీరు వద్దకు వచ్చెను. చిలుము తయారుగ నుండెను. కానీ చిలుము వెలిగించుటకు నిప్పు, గుడ్డను తడుపుటకు నీరు కావలసి యుండెను. ఫకీరు సటకాను భూమిలో గ్రుచ్చగా నిప్పు వచ్చెను.

మరల అక్కడే సటకాతో మోదుగ నీరు వచ్చెను. ఆ చిలుమును ఫకీరు తాను పీల్చి, పిమ్మట చాంద్ పాటీలుకు అందించెను.

ఇదంతయుచూచిచాంద్పాటీలుఆశ్చర్యచకితుడయ్యెను. తన గృహమునకు అతిథిగా రమ్మని వేడెను. బాబా ఆహ్వానమునకు సమ్మతించి, పాటీలు యింటికి పోయి అచ్చట కొంతకాలము వుండెను. పాటీలు భార్య తమ్ముని కొడుకు పెండ్లి సమీపించెను. కుటుంబములోని వారందరూ శిరిడికి వెళ్లిరి. వారు బాబాను తమతో రమ్మనిరి. ఈ విధముగా బాబా శిరిడికి వచ్చెను. పెండ్లి వేడుకలు ముగిసిన తరువాత పెండ్లి వారు దూప్ గ్రామము తిరిగి వెళ్లిరి. కానీ బాబా శిరిడీలో స్థిరముగా నిలిచెను.

బాబా ప్రదర్శించిన లీల అంతరార్థముః

ఇచ్చట దూప్ ఖేడా గ్రామము మన శరీరమును సూచించును. "దూప్ " అను పదము ఉష్ణమును తెలుపును. అనగా జీవిత సుఖములు అను వేడిమిలో మనము నివసించుచున్నాము. మనము చాలా విలువైన వారమని యెంచి "చాంద్ " లేక చంద్రుని మరులు కొలువు (ఆకర్షించు) చున్నామని యెంచెదము. ఇతరులు పాటించుటకు నియమములు చెప్పెదము కానీ మనము మాత్రము

నియమబద్ధులము కాము. అందుకనే "పాటిల్ " లేక గ్రామ అధికారి యను పేరు, కలిగినది, కాబోలు.

చాంద్ పాటీలు యను పేరుతో ఉన్న శరీరము అశ్వము తప్పిపోయినపుడు, సద్గురువును కలిసెను. గుఱ్ఱము యిచట మనస్సునకు ప్రతీక. అది (మనస్సు) తప్పిపోయి, అనవసరముగా గమ్యము లేక సంచరించుచున్నది. గుఱ్ఱము యజమాని జీనును గొని పోవును. అనగా మన శరీరము, మనస్సును అదుపులో నుంచుటకు పగ్గములు చేపట్టును. అశ్వము వెదుకుట ఆత్మానుభవమును పొందుటకు ప్రయత్నించు మన శరీరము.

చాంద్ పాటీలు 4 ½ నుండి 9 మైళ్ళు నడిచిన తరువాత తన గురువును కలిసెను. తొమ్మిది సంఖ్య యిచట శరీరమున గల నవ ద్వారములకు గుర్తు (సాంకేతికము). నవ ద్వారములను వీడిననే మనము, సద్గురువును చేరగలము. తరువాత ఆత్మ సాక్షాత్కారమునకు సద్గురువు దారి చూపును. ఆత్మ సాక్షాత్కారము అనగా, ఆత్మయే సంపూర్ణ స్వతంత్రమైన మూలము. కాని ఈ సత్యము తెలియక, మనము అజ్ఞానముతో ఉండెదము. ఈ అజ్ఞానము మనలను బంధములలోనికి గొని పోవుచున్నది. జ్ఞానము ఆత్మను, దాని నిజ స్వరూపము

గుర్తించుటకు, దారి తీయును. ఇది ఆత్మ సాక్షాత్కార స్థితిని పొందుట కాదు. నిరంతరముగా వున్న మూల స్థితిని (నిజసత్యము) మరల పొందుట. ఈ స్థితిలో ఆత్మ కాలుష్యము లేని పరమానందమును అనుభవించును.

వేప చెట్టుః

చాంద్ పాటీలు గృహము నుండి కొలది దూరములో ఒక పచ్చని వేప చెట్టు వున్నది.

(చి.ప 3-1). బాబా, ఈ చెట్టు క్రింద, పగలు పలుమార్లు వెళ్లి దాని నీడలో కూర్చున్నారని చెప్పబడినది. చాంద్ పాటీలు సమాధి, ఈ వృక్షమునకు అనతి దూరములో గలదు.

చాంద్ పాటీలు సమాధి:

చాంద్ పాటీలు మరణించిన తారీఖు గాని, అప్పటి వయస్సు గాని తెలియదు. ఐనను అతని సమాధి (చి.ప. -2) వద్దకు వెళ్ళి నమస్కరింప వచ్చును.

కొలది సంవత్సరములు క్రితము చాంద్ పాటీలు గృహమునకు ముందర వున్న ఖాళీ స్థలములో శ్రీ సాయి మందిరము (చి.ప. 3-3) నిర్మింపబడెను. అందులో సాయిబాబా సుందరమూర్తి (చి.ప. 3-4) గలదు. ధునిమాత

(చి.ప. 3-5) మందిర ప్రధాన ద్వారమునకు కుడివైపు వుంచబడినది.

సద్గురువు మోక్షము నొసగు మామిడి వృక్షము క్రింద కూర్చుని యున్నాడు. తన చిలుమును సిద్ధము చేయుచున్నాడు. సద్గురువు పొగాకును నలుపుట మన కర్మలకు సాంకేతికము. గురు కటాక్షము వలన, మన కర్మలు దగ్ధమగుటను, పొగాకును కాల్చుట సూచించును. మనలో ప్రతి యొక్కరు కర్మల మూటలను మోసెదము, గురువే వాటి బరువును తగ్గించగలరు.

సద్గురువు యొక్క సటకా, విద్యుద్బంధని వంటిది, మాయ యొక్క అదురు నుండి మనలను కాపాడును.

గురువు యొక్క కృప ఆయన చిలుమును అందించుట వంటిది. అశ్వము యొక్క ఉనికిని చూపును. అనగా మనలను సన్మార్గమున పెట్టి మోక్షమునకు దారిని చూపును.

గుఱ్ఱము కాలువలోని నీటిని సంతోషముగా త్రాగుచున్నది. ఇది మనస్సు విషయసుఖములకు లోనై దారి తప్పపోవుటకు తెలియజేయును.

సాయి సద్గురువు, మండుచున్న నిప్పు కణములను రెండు ప్రక్కల గల సటకాతో తీయుట శ్రద్ధ సబూరిలను

తెలుపును. ఆత్మ సాక్షాత్కారమును పొందుటకు ఆతురతతో వున్న కోరికలకు సమానము.

శ్రద్ధ అనునది గురువు మీద గల పరిపూర్ణ సడలని (స్థిరమైన) సమ్యకము. సూఫి పదము "సబర్ " నుండి, సబూరి పదము వచ్చినది. సబూరి యనునది ప్రతికూలతలన్నింటికి, ఓర్పు మరియు సహనము కలిగియుండుట. ఓర్పు మరియు కృతజ్ఞతా భావము కలిగియుండట. ఒక భక్తుడు, గురువు లేక భగవంతునికి, పరిపూర్ణముగా శరణు జొచ్చుట యని చెప్పవచ్చును.

సటకాను నేలపై మోదగా భూమి నుండి నీరు వచ్చెను. ఇది నిత్యానిత్య భేద జ్ఞానములను తెలిసికొను జ్ఞానము, దీనితో భక్తిని పొంద వచ్చును.

సాయిబాబా తరువాత నీటితో గుడ్డను తడిపెను. చిలుము గొట్టమునకు క్రింద భాగమునకు కట్టెను. ఇది మండుచున్న పొగాకు నుండి మనకు యే హాని కలుగనీయదు. ఈ రీతిగా, మనము భక్తితో మణిగిన యెడల, మండుచున్న కర్మలు వేడి నుండి రక్షింపబడి, ఆనంద స్థితిలో ఉండెదము.

బహుశా ఈ వృత్తాంతము యొక్క అంతరార్ధముగా గ్రహింపవచ్చును.

4వ అధ్యాయము

బాబా బాంద్రాకు (ముంబయి) ఏతెంచుట

"బాంద్రా (ముంబయి)లో వున్న దాబోల్కరు గృహము పేరు "సాయి నివాస్ (చి.ప. 4.0 మరియు 4.0ఎ) బాబా యిప్పటికి ఆ గృహమున నివసించుచున్నారు. సాయి భక్తులకు అది యొక చిహ్నము మరియు యాత్ర స్థలము. అచ్చట వుండు ఉబ్బెత్తు చిత్రమును దర్శించుటకు, భక్తులు గుమిగూడెదరు. ఆ బాబా చిత్ర పటము హోళి విందు గైకొనుటకు (ఆరగించుటకు) దాబోల్కరు యింటికి వచ్చెను. హోళి యనునది మార్చి నెలలో వచ్చు రంగుల పండుగ. అనగా ఉత్తర హిందూ స్థానములో ప్రసిద్ధమైనది. ఒకరిపై ఒకరు రంగులు పొడులను చల్లుకొనెదరు. ఈ చిత్రపటము యొక్క వృత్తాంతము శ్రీసాయి సచ్చరిత్రలో 40వ అధ్యాయమున వర్ణింపబడి యున్నది. దాబోల్కరు గృహములో చక్కగ భద్రపరచబడియున్నది. అది యొక పురాతన వస్తుశాల వలెనున్నది.

బాబాచే యివ్వబడిన చాలా ఛాయా చిత్రములు మరియు యితర భక్తులచే యివ్వబడినవి గృహములోని గోడలపై కానవగును. మెట్లు ఎక్కి దాబోల్కరు గదికి వెళ్లునప్పుడు మనలను గత శతాబ్దములోనికి గొనిపోవును (చి.ప. 4.2)

ప్రధాన గదిని ప్రవేశించునప్పుడు ఎడమచేతి వైపున, శ్యామ్ రావు జయకరుచే, చిత్రీకరింపబడిన, సుందరమైన బాబా చిత్రపటమును చూడవచ్చును. కాని కాల పరిణామములో, ఈ చిత్ర పటములో చాలా మార్పులు వచ్చెను. బాబా ఛాతీ పై "ఓం " అని ఎవరి చేతనో గంధముచే పూయబడినట్లు, ఆ చిత్ర పటమున వున్నది.

కాకామహజని, బాబాకు యిచ్చిన అందమైన చిత్ర వర్ణపటము వున్నది. (చి.ప.4.4) మరియొక, నలుపు తెలుపులతో కూడిన ఛాయాచిత్రము ఎడమ వైపున, గోడకు వ్రేలాడదీయబడి వున్నది. దీనిని బాబా దాబోల్కరుకు యిచ్చెను. (చి.ప. 4.5)

మత గ్రంథము (పోతి)

పోతి (చి.ప. 4.6) అనగా పవిత్రమైన మత గ్రంథము శ్రీ సాయి జీవిత చరిత్ర ఒక సద్గ్రంథము. ప్రసిద్ధమైన ఏకనాథ భాగవతము వలె "ఓవి " శైలిలో వ్రాయబడినది. దాబోల్కరు 1910వ సం.న మొదటిసారి శిరిడికి వచ్చెను. బాబాను ఆయన జీవిత చరిత్రమును వ్రాయుటకు సమ్మతించమని విన్నవించుకొనెను. బాబా అనుమతి నొసంగెను. శ్రీ సాయి

సచ్చరిత్రలో 53 అధ్యాయములు మరియు 9,308 పద్యములు గలవు. శ్రీ సాయి సచ్చరిత్రము మొదట "సాయిలీల " పత్రికలో ప్రచురింపబడి, తరువాత "గ్రంథముగ " ప్రచురింపబడెను.

దాబోల్కరు 1922 సం.న చైత్ర మాసము (మార్చి ఏప్రియలు) శ్రీసాయి సచ్చరిత్రను వ్రాయుటకు ప్రారంభించెను. తాను 1929 సం.న జ్యేష్ఠ మాసమున (మే జూన్) 52 అధ్యాయములను పూర్తి చేసెను. కాని దాబోల్కరు కాగితములలో "అవతరణిక " లేక పీఠిక దొరకలేదు. గ్రంథము పీఠిక లేక పూర్తి కాదు. తరువాత బి.వి. దేవును సమకూర్చమనిరి.

శ్రీ సాయి సచ్చరిత్ర గ్రంథము ప్రతి సాయి భక్తుని గృహము నందు ఉండవలెను. భక్తి శ్రద్ధలతో పఠించవలెను. బాబా సంతసించి, దారిద్ర్యమును అజ్ఞానమును తొలగించును. ఆయన జ్ఞానమును సంపదను, శ్రేయస్సును, ప్రసాదించును ఏకాగ్రత చిత్తముతో ప్రతిరోజు ఒక అధ్యాయమును పఠించినను, అపరిమిత సంతోషమును కలుగుజేయును ఈ గ్రంథమును గురు పూర్ణిమ నాడు పఠించవలెను. ఆ రోజు ఆచార విధి ప్రకారము గురువును పూజించెదరు, గురు పూర్ణిమ సాధారణముగ జూలై నెలలో వచ్చును. ఈ గ్రంథమును

పఠించిన వారి కోరికలన్నియు నెరవేరును మరియు బాబా, భవసాగరమును దాటించెదరు. అనారోగ్యులు, ఆరోగ్యవంతులగుదురు, పేదవారికి ఐశ్వర్యము కలుగును. మనస్సు నిలకడగ వుండును.

మేజా (రాత బల్ల)

దాబోల్కరు సచ్చరిత్రమును వ్రాయుటకు ఉపయోగించిన మేజా, ప్రార్థన గదిలో ఒక మూల వుంచబడినది. బాబా యొక్క అసలు (మొదటి) ఛాయా చిత్రములు గాజుతో చేయబడిన చట్రము లోపల వుంచబడినవి. ఆ చట్రము క్రింద ఈ మేజాను వుంచిరి. ఈ ఛాయచిత్రములు, శ్రీ సాయి సచ్చరిత్ర మొదటి ప్రచురణలో, ముద్రించబడినవి. మేజా ఒక అడుగు ఎత్తు, మూడు అడుగుల పొడవు కలిగియున్నది. వాలుగ వున్నది. తెరచుటకు కీళ్లు గలవు. దాబోల్కరు తాను వ్రాసిన కాగితములు మరియు వ్రాయుటకు కావలసిన సామగ్రి అంతయు అందులో వుంచుకొనెదరు. ఈ మేజా వద్దనే, దాబోల్కరు చాలా సమయము వెలిబుచ్చెను మరియు సద్గురు సాయి లీలను వ్రాసెను. దాబోల్కరు నేలపై సుఖాసీనుడై సాయి సచ్చరిత్రను వ్రాసెను. పురాతన నగల దుకాణంలో సాధారణముగ కనబడు మేజ బల్ల వంటిది ఈ మేజబల్ల.

బాబా ఉబ్బెత్తు చిత్ర పటము (చి.ప. 4.7)

ఫాల్గుణ మాసము (ఫిబ్రవరి మార్చి) 1917 సం.న దాబోల్కరునకు ఒక స్వప్నము కలిగెను. అందులో బాబా "ఈరోజు మీ యింటికి భోజనమునకు వచ్చెదను" యని పలికెను అది హోళీ పండుగ రోజు బాబా వచ్చుట వలన దాబోల్కరు తన భార్యను కొంచెము ఎక్కువ బియ్యము పోసి వండమని చెప్పెను. ముగ్గులు పెట్టి అలంకరించబడిన పీటను మధ్యలో వేసి, బాబా కొరకు ఒక భోజన పళ్లెమును వుంచిరి. మధ్యాహ్నము 12 గం.లకు, కుటుంబ సభ్యులందరు చేరి, హోళికా దేవతకు పూజలు సలిపిరి. అందరు విందు భోజనమునకు కూర్చొనిరి అతిథి కాని బాబా కాని జాడ కనబడలేదు. వండిన పదార్థములను వడ్డించిరి. అందరు భోజనము ప్రారంభింప పోవుచుండగ, మేడ మెట్లపై చప్పుడు వినిపించెను. దాబోల్కరును పిలిచిరి.

దాబోల్కరు వెళ్లి తలుపు తీయగా, అచట, అలీ మహమ్మద్ మరియు ఇస్మూముజావర్ అను ఇద్దరు వ్యక్తులు వుండిరి. అందరు భోజనము చేయుటకు సిద్ధముగా వుండుటను జూచి దాబోల్కరును క్షమించమని కోరిరి. అలీ తన చంకలో నుంచి ఒక వార్తా పత్రికలో కట్టిన పటమును మేజ పై వుంచిరి. వార్తా

పత్రికను విప్పి అందులో బాబా యొక్క ఉబ్బెత్తు చిత్ర పటమును చూచి, దాబోల్కరు ఆశ్చర్యము, గగుర్పాటు చెందెను. బాబా, గృహమునకు చిత్ర పట రూపమున వచ్చెను. 1917 సం. నుండి హోళీ పండుగ నాడు బాబాకు భోజనము వడ్డించి తాము భుజించెదరు. ఎవరు దాబోల్కరు గృహమునకు వెళ్లినను, భోజనము వడ్డించెదరు ఎవ్వరు ఆకలితో తిరిగిరారు.

దాబోల్కరు వంశీయులు యింకను, ఈ చిత్ర పటమును వుంచుకొని యున్నారు. పూజలు చేసెదరు. ప్రార్థన గది, గృహమునకు చివరయున్నది. గది మధ్యలో ఈ బాబా చిత్ర పటమును వ్రేలాడదీసి యున్నారు. పటము క్రింద, కొయ్యతో చేయబడిన చిన్న కలము వుంచబడి యున్నది. శ్రీ సాయి సచ్చరిత్ర ఎఱ్ఱని వస్త్రముతో కప్పబడి కఱ్ఱబల్లపై వుంచియున్నది. దాబోల్కరు, కళ్లజోడు, తలపాగా (చి.ప. .8ఎ)ను భద్రపరచియున్నారు. ఒక గాజు మూత గల పెట్టెలో బాబా దాబోల్కరుకు యిచ్చిన నాణెములు వుంచబడినవి. ఈ గదిలో పూజలు, అన్ని ఆరతులు జరుపబడుచున్నవి.

ఈ గృహము బాబా ఆశీస్సులతో నిండియున్నది. ఇది యొక పవిత్ర స్థలము. ఈ గృహమునకు చాలా భక్తులు వచ్చెదరు. ఇది సాయి భక్తులు చూడవలసిన గృహము. భక్తుల జాబితాలో ప్రాధాన్యము పొందవలెను.

అధ్యాయము - 5

హార్దాకు బాబా వెళ్లుట

గౌరవ మేజిస్ట్రేటు శ్రీ కృష్ణారావు నారాయణ పరూల్కరు అనబడు చోటు భయ్యా (చి.ప.5.0) హార్డా (మధ్యప్రదేశ్) నివాసి.

1915 సం.న బాబా చోటు భయ్యాకు స్వప్నమున కనిపించి "నేను సాధు భయ్యా యింటికి వచ్చాను. " యని చెప్పారు. వచ్చి నా దర్శనము చేసికొనుము. సాదు భయ్యా గృహమునకు బాబా ఛాయా చిత్ర పట రూపమున వచ్చెను. సదాశివ్ దుండిరాజ్ నాయక్ అను సాదు భయ్యా (చి.ప.5.1) హార్డా నివాసియే. బాబా చిత్ర పటము అందగానే, అతను శ్రీ సాయి బాబా సంస్థానమును ఏర్పరచెను.

సాదు భయ్యాకు, దీక్షిత్ వద్దనుండి ఫిబ్రవరి 5, 1915 సం.న ఒక ఉత్తరము వచ్చెను. వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

"8వ తారీకు, సోమవారము ఫిబ్రవరి 1915 సం.న శ్రీయుతులు బాలరామ్ మరియు ముక్తారామ్, హార్డాకు

వచ్చుచున్నారు. ముక్తారాంజీ గృహము రామ్‌వీర్ గాంకు సుమారు 1.5 మైళ్ల దూరమున ఉన్నది. వారి గృహమున సమర్ధ సాయి బాబా యొక్క పెద్ద ఛాయ చిత్రపటము వున్నది. ఆ చిత్రపటమును నీకు యిచ్చుటకు అతనికి ప్రేరణ కలిగెను. సోమవారము, సాయంత్రము జాగరూకతో కూడిన ఒక వ్యక్తిని, రైలు స్టేషనుకు పంపుము. రైలుబండి వచ్చు సమయమున అతడు చిత్ర పటమును అందుకొనవచ్చును. అందులకే అనగా ఈ సంగతిని తెలియబరచుటకే నీకు, ఈ ఉత్తరము వ్రాయు చున్నాను. "

కాకా వద్ద నుండి ఉత్తరము అందగానే, సాదు, బాబాను ఆహ్వానించుటకు అన్ని విధములైన ఏర్పాట్లను చేసెను. బాబా వచ్చు రోజున సాదు, తానే స్వయముగ, యితర భక్తులతో రైలు స్టేషనుకు వెళ్లెను. రైలు రాక కొరకు, వారు ఆతురతతో ఎదురుచూచు చుండిరి. రైలు వచ్చినప్పుడు వారు సుందరమైన బాబా ఛాయా చిత్రపటము ముక్తారాం మరియు బాలరాం మధ్య వుండుటను గమనించిరి సాదు రైలు పెట్టెలోనికి దూకి, మిక్కిలి భక్తితో తన శిరస్సును బాబా పాదముల వద్ద వుంచెను. తరువాత బాబా ఛాయ చిత్ర పటమును హత్తుకొని రైలు పెట్టె నుండి దిగెను.

సాదు భయ్యా గృహమునకు బాబా అరుదెంచిన రోజు

శ్రీరామనవమి చాలా భక్తులు బాబాను, ఆహ్వానించుటకు, అతని యింటిలో గుమిగూడిరి సాయంత్రము ఆరతి యిచ్చిరి రుద్రాభిషేకము బాబాకు, సాదుభయ్యా చేసెను. మతపరమైన ఆరాధన గావించిరి. ముక్తారాం మరియు బాలరాం సలహానుసరించి బాబా ఛాయ చిత్ర పటమును, సాదు ఒక సింహాసనము పై వుంచెను.

బాబాకు, పూజలన్నియు ఆడంబరముగ జరిగెను. భిక్షకులకు దక్షిణగా వెండి నాణెములు మరియు పేడా యివ్వబడెను.

తరువాత, ముక్తారాం యింటి పై కప్పు పైకి, గుర్తుగా బాబా జెండాలను ఎగురవేయుటకు, యెక్కెను. ఆ స్థలము సురక్షితముగా లేనందు వలన అందరు ఆతురతతో వుండిరి. అతను ధైర్యముగాను, దృఢ సంకల్పము తోను వుండెను. బాధ కలిగినందు వలన, సగము దారిలోనే జెండాలు ఎగురవేయబడెను. జెండాలు ఎగురవేయు కార్యము సఫలముగ పూర్తి అయినందు వలన అందరు హాయిగ శ్వాస పీల్చుకొనిరి.

ముక్తారాం యింటి పైకప్పు మీద వుండిన సమయము శిరిడీలో బాబాకు అపరిమితముగ, భుజములో బాధ కలిగెను. బాబా ఫకీరు బాబాను, మర్దనము చేయమనెను. బాబా యిలా

పలికెను. "అల్లా మాలిక్ పేదలను రక్షించును. అల్లా మాలిక్ కన్న శ్రేష్ఠులెవరు లేరు. బాబా, బాధను తాను స్వీకరించి, ముక్తారాంను మరణము నుండి తప్పించెను. ఈ విధముగ బాబా ఛాయా చిత్ర పట రూపములో హార్డాకు వెళ్లెను.

జలగాం నివాసి నారాయణ్ దాదా, మరియు సాదు భార్య స్వప్న దృశ్యము:

సాదు గృహమున బాబా ఛాయ చిత్ర పటమును ఆవిష్కరించునప్పుడు ఆ రోజు సాదు బంధువు నారాయణ్, జలగాం నివాసి మరియు సాధు భార్యకు సవిస్తరముగ స్వప్న దృశ్యము కనపడెను.

నారాయణ్ స్వప్న దృశ్యము ఈక్రింది విధముగ నుండెను. నారాయణ్ శిరిడికి వెళ్లి, బాబా ముందర నిలుచునియుండెను. బాబా "నేను హార్డాకు వెళ్లుచున్నాను. నీవు కూడ నా వెంట రావలెను" మరు క్షణములో నారాయణ్ మరియు బాబా గోదావరి నది ఒడ్డున శిరిడీ తీరమున నిలుచుని వుండిరి. గోదావరి నీటి మట్టము హెచ్చుగా నుండెను. జలము మితిమీరి ప్రవహించుచుండెను. గోదావరి నది తీరము యిరు వైపుల రెండు గోధుమ గోనె సంచులు తెరిచి వుండెను. తరువాత బాబా "ఇప్పుడు మనము ఎలా వెళ్ళనగును" యని పలికిరి.

అంతలో పది నంది (శివ వాహనము) ఎద్దులు వాటి వీపు పై బరువులు మోయుచు కనిపించెను. (నంది ఎద్దులు శివునికి కానుకగా యివ్వబడినందు వలన, అవి పొలము దున్ననక్కరలేదు. వాటి యిష్టానుసారము మేయుటకు, విడువబడినవి). ఏమి ఆశ్చర్యము గోదావరి నది రెండుగ చీలెను. కంకర, సిమెంటు మిశ్రితమైన ఒక బాట కనబడెను. మరుక్షణము వారు హార్డాలో వుండిరి. నారాయణ రావు గృహమునకు గుర్తుగా నాటబడిన స్థంభము నుండి సాదు గృహమునకు గుర్తుగా నాటబడిన స్థంభం వరకు బాబా జెండాలు గాలిలో తేలియాడుచుండెను. అంతలో బాబా నంది ఎద్దులతో కనబడెను. తరువాత వారిరువురు ముందుకు సాగిరి. బాబా అంతార్ధనమొందెను.

ఈ స్వప్న దృశ్యము యొక్క అర్ధము

ఈ స్వప్న దృశ్యమును, గురువు యొక్క ఆవశ్యకతను తెలుపు ఉపమానము లేక దృష్టాంతముగ పరిగణింపవచ్చును మరియు సంసార సాగరమున, సుడి గుండముల నుండి జీవితమును తీరము చేర్చి, ఆత్మజ్ఞానము పొందుటకు గురువు యొక్క ముఖ్యత్వమును తెలుపును.

ఈ స్వప్నమున, ఉప్పొంగు నది మరియు

తెరిచియుంచబడిన రెండు గోధుమ గోనె సంచులు, మాయచే సృష్టించబడిన అనిత్య సంచిత జీవిత మార్గములు మరియు వరుసగా, సంచి, ఆగామి కర్మలను సూచించును. (దీని భావము క్రింద యివ్వబడినది), హార్డా చేరుట, ఆత్మ జ్ఞానము పొందుటను తెలుపును. వ్యక్తిగత జీవితమున, గురువు సమక్షము ప్రారబ్ధకర్మ బరువును తీసివేయుటకు సహాయమొనరించును. ఇచ్చట నందిఎద్దులు మోయు మూటల బరువు దీనిని వెల్లడించును. కర్మ యొక్క అర్థమును తెలిసికొనెదము. సంచితకర్మ అనునది ప్రస్తుతము మరియు గత జన్మల మంచి, చెడు కార్యముల మిశ్రమము యొక్క విలువ. ఆగామి అనునది ఈ జన్మలో చేయు మంచి, చెడు కార్యముల వలన కలుగు ఫలితములను బట్టి మరుసటి జన్మలో అనుభవించు సుఖ దుఃఖములు. ప్రారంభము యనునది, కర్మల నిలువ నుంచి ప్రస్తుత జన్మలో చేయు కార్యములు. దీనిని మనము విధి వ్రాత యనెదము. నది దారి వదలుట, కంకర సిమెంటు కలయికతో కూడిన బాట కనిపించుట యివి గురువు శిష్యునకు మంచి బాట చూపి, జనన మరణ చక్రములో పయనించు ప్రయాసను సులభము లేక సులువు చేయుటకు సంకేతము.

బాబా మరియు నారాయణ్ దాదా, హార్డా చేరుట,

గురువు శిష్యునకు ఆత్మ జ్ఞానము పొందుటకు చేయు సహాయమును తెలుపును. శిష్యుడు గమ్యమును చేరగానే, పరబ్రహ్మయగు గురువు సర్వ వ్యాపకత్వమును శ్లాఘించును. దీనిని నారాయణ్ దాదా యింటి నుంచి, సాదు యింటి వరకు, గల స్తంభముల పై గుర్తులుగా ఎగురుచున్న బాబా జెండాలు తెలియజేయును.

సాదు భార్యకు వచ్చిన కలలో, శ్యామా, వారింటికి ఒక కొబ్బరికాయ రవిక బట్ట, కుంకుమ పొట్లము, ఒక తాంబాళములో వుంచి తీసుకొని వచ్చెను. ఆమెకు వీటిని యిచ్చుచు, యిలా పలికెను "నీ చీర కొంగులో ముడి వేసి వుంచుకొనుటకు బాబా వీటిని పంపారు." ఈ ఆశీర్వాదమును ఒక సుమంగళికి, భర్త దీర్ఘాయుస్సు కొరకు, సంతోషము, సుభిక్షము వర్ధిల్లుటకు, ఒసగెదరు.

బాబాకృప సాదుభయ్యాపై అన్ని సమయములందును వుండెను. ఒకసారి హార్దాలో అంటువ్యాధి వ్యాపించెను. ప్రతి యొక్కరు గ్రామమును వదలిపెట్టిరి. ఆ సమయమున సాదుభయ్యా, ఏడు మైళ్ల దూరములో వున్న తన పూర్వీకుల గ్రామమగు బ్రమిన్ గామ్ కు వెళ్లియుండెను. అతని తండ్రి బాబా ఛాయా చిత్రముతో హార్దాలో వుండెను. సాదు భయ్యా,

తండ్రి పట్ల మరియు ప్లేగు వ్యాధి, గురించి ఏమి చర్యలు తీసుకొనవలెనని, బాబాకు ఉత్తరము వ్రాసెను. బాబా, సాదుభయ్యాను, హార్దాకు వెళ్లి ఛాయా చిత్రమును ఆరాధించమని చెప్పెను మరియు తండ్రిని, శిరిడీకి పంపమని చెప్పెను.

కొన్ని రోజుల తరువాత సాదుభయ్యా యింటిలో రెండు చచ్చిన ఎలుకలు (చి.ప. 5.2) ఛాయచిత్రము వద్ద కనబడెను. సాధు భయ్యా వెంటనే బాబాకు ఉత్తరం వ్రాసి సంప్రదించెను. తనదైన ధోరణిలో బాబా "అల్లా మాలిక్" వున్నారు. ఏమి భయపడవలదు అని పలికారు. సాదు భయ్యా బాబాయందు గాఢమైన భక్తితో, ఆ యింటిలోనే, సురక్షితముగ వుండెను.

1937 సం.న సాధు భయ్యా మరణించెను. అతనికి ముగ్గిరు కుమారులు జిన్మించిరి. పెద్దవాని పేరు ఆనందరావు, రెండవవాడు లక్ష్మణ రావు (చి.ప.54) మరియ కడపట కుమారుని పేరు శంకరరావు. బాబా పంపిన ఛాయాచిత్రము బ్రమిన్ గామ్ లో పరామర్శింపబడక వుండెను. ఒకరోజు లక్ష్మణరావునకు విశదముగ ఒక కల వచ్చెను.

అందులో బాబా యిలా పలికెను. "నేను మీ యింటికి, ఈ ఛాయా చిత్రము రూపమున వచ్చితిని. కాని మీరు నన్ను విసర్జించారు. నీవు రెండు రోజులలో వచ్చి నన్ను విడిపించని

యెడల, నా కాళ్లు నరుకబడును" ఈ స్వప్నము వలన లక్ష్మణ రావు చాలా చీకాకు చెందెను. అతనికి అర్థము కాలేదు. (గ్రహింప జాలక పోయెను) అయినను, అతను ఎప్పటివలె న్యాయస్థాన ఉద్యోగమునకు వెళ్లెను. కాని, అధిక అశాంతితో వుండెను. పనిచేయలేకపోయెను.

ఆ రోజు రాత్రి మరల అదే స్వప్నము కలిగెను. బాబా ఆ కలలో "నీవు నా హెచ్చరికను లక్ష్య పెట్టలేదు. నీవు వచ్చి నన్ను అక్కడ నుంచి తరలించక పోయిన యెడల చెదలు నా కాళ్లను తిని వేయును. ఈ కల లక్ష్మణ రావును భయ కంపితుని గావించెను. అందువలన, మరుసటి రోజు న్యాయ స్థానమునకు వెళ్లి సెలవు పెట్టెను. త్వరగా భమిన్ గాంవ్ లో వున్న యింటికి వెళ్లెను. తలుపు తీయగానే బాబా ఛాయ చిత్రము చట్టమును చెదలు తిని వేయుటను, చూచి విభ్రాంతి చెందెను. అప్పుడే చెదలు బాబా బొటన వేలును (ఛాయ చిత్ర పటములో) ఆక్రమించుటను గమనించెను.

వెంటనే బాబా ఛాయ చిత్ర పటమును ఆ ప్రదేశము నుండి తీసి, శుభ్ర పరచెను. ఇండోరులో వున్న తన యింటికి బాబా ఛాయ చిత్ర పటమును తీసుకొని వెళ్లెను. ఆ వృత్తిలోని వారికి యిచ్చి, శుభ్రము చేయించి, చట్రము కట్టించి, తన

యింటిలో వుంచుకొనెను. ప్రతి రోజు పూజా కార్యక్రమములు జరుపబడెను. ఇప్పుడు ఆ ఛాయచిత్ర పటమును, అతని కుమార్తె వనిత మిక్కిలి ప్రేమ పూర్వకముగ, సంరక్షించుచున్నది.

సాదు భయ్యా తరువాత వంశీయులు బాబాకు భక్తులు మరియు సఫలీకృతమైన జీవితములు గడుపుచున్నారు.

చోటు భయ్యా మరియు షిండే

చోటు భయ్యా, దయతో కూడిన, జాలిపడు శ్రద్ధ కలిగిన వ్యక్తి ఇతను మరియు నారాయణ గోవింద్ షిండే, బాల్య స్నేహితులు 1903వ సం.న వీరు గాణ్గాపురమునకు తీర్ధ యాత్ర వెళ్లిరి. ఎందులకనగ చోటు భయ్యా దత్తాత్రేయ భక్తుడు, నదుల సంగమములో స్నానము చేసిరి. తరువాత పాదుకలను దర్శించుటకు వెళ్లిరి.

సంగమము నందు చోటుభయ్యా యిలా చెప్పెను "నీవు దత్తాత్రేయ పాదుకల వద్ద, ఒక సంవత్సరములోపల పుత్ర సంతానము కలిగిన యెడల, శిశువును, గాణ్గాపురమునకు తీసికొని వచ్చి చరణముల వద్ద నుంచెదనని వేడుకొనుము (ప్రతిన చేయుము) చోటు భయ్యాకు తన స్నేహితునికి ఏడుగురు పుత్రికలు గలరు, కాని మగ సంతానము లేదను బెంగ వుండెను. షిండే స్నేహితుని సలహాను ఆమోదించెను.

వెంటనే, ఆ స్థలమున మ్రొక్కుకొనెను. అయినప్పటికి, చోటుభయ్యా, షిండేను, పాదుకల వద్దకు పిలిచికొని పోయి మ్రొక్కుకొనమనెను, ఒక సంవత్సరము తరువాత నెరవేర్చమనెను.

ఈ సంగతి అలా ముగిసెను. ఆ సంవత్సరమే షిండేకు పుత్ర సంతానము కలిగెను. అయినను, షిండే, శిశువును గొనిపోయి, ప్రతినను నెరవేర్చుటను ఆలస్యము చేయుచుండెను. ఎప్పుడు ఈ సంగతిని ప్రస్తావించినను షిండే తరువాత వెళ్లెదను అని పలుకుచుండెను. ఒకరోజు చోటు భయ్యా, షిండే చేతిని గట్టిగా నొక్కి "అరే షిండే నీ మొక్కుబడిని ఎలా ఎప్పుడు గ్రహించాలో ఆ భగవంతునికి తెలుసు. అంతకు ముందర మొక్కుబడిని చెల్లించుటయే తెలివైన కార్యము. అందువలన నీ కుమారుని పిలుచుకొని వెంటనే వెళ్లుము.

సంవత్సరములు దొర్లిపోయినవి. చోటుభయ్యా అదృష్టవశముగ దీక్షితును కలిసికొనెను. దీక్షిత్ నతనికి బాబా దివ్యత్వమును చెప్పి, తాను చూచిన లీలను వివరించెను. చోటుభయ్యా, బాబా యందు ప్రేమ, భక్తి అధికమయ్యెను. 1911వ సం.న చోటుభయ్యా శిరిడి పోవుటకు నిశ్చయించెను. చోటు భయ్యా తన స్నేహితుడగు షిండేతో, శిరిడి పోవుటను తెలిపెను. కాని షిండే అతనితో వెళ్లుటకు యిష్టపడలేదు.

చోటు భయ్యా, అతని కుటుంబము, రైలు స్టేషనుకు సమయానికి చేరుకొన్నారు. రైలు బయలుదేరుటకు సిద్ధముగా వున్నది. షిండే హడావిడిగా పరిగెత్తుకుంటూ వారి డిబ్బెకు వచ్చెను. తనను కూడ శిరిడికి తీసుకొని వెళ్లెమనెను. చోటు భయ్యా ఆశ్చర్యముతో యిలా పలికెను. "నీకు రావటానికి ఆలోచన లేదు, నీ మనస్సు మారుటకు కారణమేమి" షిండే తాను అశాంతితో వున్నానని, మనసు పదే పదే శిరిడి వెళ్ళమని ప్రేరేపించుచున్నదని జవాబిచ్చెను.

ఇద్దరు మిత్రులు మరుసటి రోజు సాయంత్రము శిరిడి చేరుకున్నారు. బాబాను దర్శించారు. తరువాతి రోజు మధ్యాహ్న ఆరతికి వెళ్లారు. బాబా నేరుగా తీవ్రమగు కళ్ళతో, కోపముతో షిండేను చూచి "అరే నీవే తెలివైన వాడు, అనుకుంటున్నావా, నేను నా కడుపును చించి నీకు కుమారుని కలిగించాను. నీవు యిలా ప్రవర్తించుతూ వుంటే నేను నీకు పుత్రుని యిచ్చిన విధముగానే మరల నేను తీసుకొనగలను. ఆ క్షణమున, షిండే పశ్చాత్తాపము చెందెను. క్షమించమని మనస్సులోనే బాబాను వేడుకొనెను. ఊగిసలాడు మనస్సు గల భక్తుని యందు బాబా యొక్క గాఢమైన ప్రేమను, ఈ సంఘటన యెత్తి చూపును.

తరువాత, చిరు నగవుతో బాబా చోటు భయ్యాతో "అన్నియు నీకు సక్రమముగా జరుగుతున్నదా" అని పలికెను.

ఇది బాబా చోటు భయ్యాకు అతనికి వ్యక్తిగతముగా వేసిన ప్రశ్నకాదు. చోటు భయ్యాకు తన స్నేహితుడు షిండే గురించిన చింతకు (వ్యాకులతకు) సంకేతము. ఎందులకనగ, తాను షిండేను గాణ్గాపురములో పాదుకల వద్ద ప్రతిన చేయించెను. షిండేను శిరిడీకి పిలుచుకొని వచ్చుటకు చోటుభయ్యా కారణము.

తరువాత షిండే, తన కుటుంబమును గాణ్గాపురమునకు పిలుచుకొని వెళ్లి తన కుమారుని పాదుకుల వద్ద వుంచెను. తిరుగు ప్రయాణములో శిరిడికి వచ్చి కుమారుని బాబా పాదముల వద్ద వుంచి ఆశీర్వాదము పొందెను.

చోటు భయ్యా తన స్నేహితుడగు సాదు భయ్యాతో అదృష్టములో తీసిపోలేదు. బాబా వారి గృహమున నివసించుటకు, ముందుగానే వచ్చియున్నారు. 1914 సం.న ఎమ్. రామకృష్ణా రావు అను ప్రసిద్ధికెక్కిన చిత్రకారుడు ముంబాయి నుండి శిరిడికి వచ్చెను. అతను సుందరమైన బాబా చిత్రమును గీచెను. బాబా యొక్క ప్రకాశవంతమగు దివ్య రూపమును చూచి పరవశమొందెను. (చి.ప. 5.5) అతను 7.6.1914 నందు చిత్రమును పూర్తిచేసి, భక్తులకు చూపించెను. దీక్షిత్, మహాజని మరియు ప్రతియొక్క భక్తుడు ఆ చిత్రమును చూసి మెచ్చుకొనిరి.

అయినప్పటికిని, బాబా చిత్ర పటమును చూచినచో, కోపముతో ఊగిపోవునని భక్తులకు తెలియును. భయముతో ఆ చిత్రమును ద్వారకామాయిలో, ఒక మూలలో వుంచిరి. ఒక వస్త్రముతో కప్పియుంచిరి. వారు బాబా మంచి మానసిక స్థితిలో వుండును. ఆ చిత్రమును చూపించవచ్చునని, ఉత్సుకతతో వుండిరి. అదృష్టవశాత్తు, మధ్యాహ్న ఆరతి చక్కగా పూర్తి అయినది. బాబాకు కోపము రాలేదు. ఆరతికి పిదప బాబా ప్రసన్నముగ వుండెను. శ్యామా "దేవా, ఈ చిత్రకారుడు నీ చిత్రమును గీచియున్నాడు. మేము, నీవు చూడవలెనని, కోరుచున్నాము.

శ్యామా వాక్యమును ముగించుటకు ముందే, బాబా గర్జించెను. "చిత్రము ఎక్కడ వెంటనే తీసుకొని రమ్ము, ఎందులకు వారు నా రూప చిత్రమును గీయుచున్నారు. వెంటనే నాకు చూపుము" యని పలికెను. శ్యామా చిత్రమును తెచ్చి బాబా ముందర వుంచెను. బాబా తన కళ్లను త్రిప్పుచు సటకాతో చిత్రముపై దూకబోయెను. కాని మరు క్షణము శాంతించెను. ఏమి జరగనట్లు వూరకుండెను. ఈ సందర్భమును ఉపయోగించుకొని, శ్యామా బాబాతో "ఈ రూపచిత్రముతో ఏమి చేయవలెను" యని అడిగెను.

భక్తులు మూగవోయి, బాబా తీర్పునకై ఎదురుచూచు

చుండిరి. బాబా ప్రతి యొక్క భక్తుని వైపు చూచెను. చోటు భయ్యా బాబాకు ప్రక్కన నిలుచుండెను. బాబా అతని వైపు చూచి మృదువుగా యట్లనిరి " ఈ రూప చిత్రమును నీతో యింటికి తీసికొని వెళ్ళుము. నీవన్నియు బంగారుమయమగును" ఈ ఆశీర్వాదము నొసగి, బాబా చోటు భయ్యా గృహము నందు నివసించుటకు వచ్చెను. ఈ రూప చిత్రము 2.5 అడుగుల వెడల్పు మరియు 3.5 అడుగుల పొడవు గలది. చోటు భయ్యా బాబా రూప చిత్రమును గృహమునకు తీసికొని వెళ్లి భక్తి శ్రద్ధలతో పూజింపసాగెను.

మరియొక సందర్భమున పునా నుండి ఒక భక్తుడు, బాబాకు పాదుకలను యిచ్చెను (ఒసగెను) ఆ రోజు బాబా పాదుకలను తొడిగి, లెండి తోటకు వెళ్లెను. మరల తిరిగి వచ్చిన తరువాత పాదుకలను విప్పి వైచి, కాళ్లను కడుగుకొనెను. తరువాత పాదుకలను చోటుభయ్యాకు ఒసగి (చి.ప. 5.6) పూజించుకొనుమనెను.

చోటు భయ్యా కులీనులు, పాదుకలను, బాబా రూప చిత్రమును చక్కగ పదిలపరచి యున్నారు. ప్రతిరోజు వాటికి పూజలు, ఆరాధనలు జరుపబడుచున్నవి.

౬వ అధ్యాయము

బాబా భివ్ పురి ప్రయాణము

భివ్ పూరి ఒక కుగ్రామము. కులాబా జిల్లాలో ఉన్నది. మధ్య రైల్వేకు చెందినది. కేశవరావ్ ప్రధాన్ ఈ గ్రామమునకు చెందిన వాడు (చి.ప. 6.0) అతను ధనికుడు కాకున్నను ఒక యిల్లు, వ్యవసాయ భూమి, వుండెను. సంసారిక ఖర్చులకు సరిపోవుటకు, అతను ఒక ప్రత్యేక ఆర్థిక సంస్థలో డబ్బులు వసూలు చేయు ఉద్యోగిగా పనిచేసెను.

అతని గృహము, తన పొలమునకు ప్రక్కన నిర్జన ప్రదేశములో వుండెను. అదియొక శాంతి సుఖమయిన ప్రదేశముగ, సుందరమైన పూల తోటతో కూడి యుండెను. దాని చుట్టు చాలా పచ్చని చెట్లు యుండెను. తన గృహము ప్రహరీ గోడుకు ప్రక్కన తరువాతి కాలములో నిర్మించబడిన సాయి బాబా మందిరము వుండెను. తులసి బృందావనము, ఒక బావి, వయసు మళ్ళిన, పెద్ద్ద వృక్షములు, పురాణ, పురాతనమైన, మఱ్ఱిచెట్టు, రావి చెట్టు, రెండు వేప చెట్లు మరియు ఒక ఔదుంబర వృక్షము తోటకు చుట్టు ప్రక్కల వుండినవి. (అతని జీవితములో యివన్నియు ముఖ్యమైనదిగా వుండినవి కావున, ఈ వివరములు యివ్వబడినవి)

బాబాను కలియుటకు ముందు, ప్రధాన్, సాధువుల పట్ల అయిష్టము మరియు అమర్యాద కలిగియుండెను. అతని ప్రియ స్నేహితుడు బాబా భక్తుడు. తాము, కుటుంబముతో శిరిడి వెళ్ళునపుడు తమతో రావాలని, ప్రధాన్ ను పిలిచెను. కాని ప్రధాన్ సమ్మితించలేదు. చివరగ వారు ప్రధాన్ ను తమతో కూడా తోడుగ రమ్మని పిలిచాడు. అతను బాబాకు నమస్కరింపనక్కర లేదని హామి యిచ్చారు. బాబా పాద తీర్థము కూడా త్రాగుటకు ఎవరి ప్రోద్భలము వుండదని చెప్పిరి. కడపట ప్రధాన్ ఒప్పుకొనెను. తాను గదిలోనే వుండి, తక్కిన వారు బాబాను సేవించుటకు వెళ్ళుదురని తలపోసెను.

వారందరు శిరిడి చేరిరి. ప్రధాన్ స్నేహితుడు అతినిని తమతో కూడ రమ్మని పిలిచెను. అందరు ద్వారకామాయికి వెళ్లిరి. ద్వారకామాయి జనముతో నిండియుండెను. అందువలన ప్రధాన్ సంతోషముగ ద్వారకామాయి మూల స్థానము నుండి, దూరముగ, ఒక మూలలో కూర్చొనెను. క్రమ క్రమముగ ద్వారకామాయిలో జన సమూహము సన్నగిల్లి ఖాళీగా వుండెను. ప్రధాన్ స్నేహితుడు, ద్వారకామాయి మూల స్థానమున బాబాను సేవించుచుండెను. బాబా ప్రధాన్ వైపు వేలు చూపుతూ "బాధ్యరహితుడైన, అహంకారముతో వున్న, తుచ్ఛుని, తీసికొనిరమ్ము" అని ఆదేశించెను. ప్రధాన్ ను అతిని స్నేహితుడు

బాబా వద్దకు పిలుచుకొని వచ్చెను. బాబా యింకను కేకలు వేయుచునే యుండెను. బాబా అతని ప్రవర్తనము గురించి, సాధువుల పట్ల అమర్యాదను గురించి, పాఠము చెప్పుచు వుండెను. బాబా కేకలు వేయుచున్నప్పుడు, ప్రధాన్ బాబా యొక్క సర్వాంతర్యామిత్వమును క్షణికముగ కనుగొనెను. బాబా యొక్క పలుకులు ప్రధాన్ ఆత్మకు హత్తుకొని పోయెను. సాధువుల పట్ల అతని అమర్యాద మరిగిపోయెను. ఆ క్షణములోనే ప్రధాన్ బాబాకు కూర్చు భక్తుడయ్యెను.

ప్రధాన్, చాలా పైకము వసూలు చెసెను. డబ్బును జేబులలో వుంచుకొనెను. బాబా జేబులను ఖాళీ చేయమనెను. ఆ సమయమున ప్రధాన్ మైమరచిన స్థితిలో వుండెను. ఒక జేబులోని డబ్బును తీసి బాబా ముందర వుంచెను. తరువాత బాబా యింకొక జేబును కూడా ఖాళీ చేయమనెను. ప్రధాన్ రెండవ జేబును కూడ ఖాళీ చేసెను. తాను వసూలు చేసిన పైకమునంతటిని బాబా ముందర వుంచెను. తరువాత బాబా ప్రధాన్ ను శిరిడి వదలి వెంటనే వెళ్లిపొమ్మనెను.

ప్రధాన్ స్నేహితుడు అతురతతో "బాబా యజ్ఞ ప్రకారము నీవు యిప్పుడే శిరిడి వదలి వెళ్ళవలెను" అని చెప్పెను. ప్రధాన్ సందిగ్ధావస్థలో వుండెను. ఎందులకనగ అతని వద్ద తిరుగు ప్రయాణమునకు పైకము లేదు. తాను ఉద్యోగములో వున్న

సంస్థకు డబ్బు చెల్లించుటకు పైకము లేదు. దీని తరువాత బాబా లీల ప్రకటమయ్యెను. ఒక పరిచయములేని భక్తుడు ప్రధాన్ రైలు ఛార్జీలకు డబ్బు యిచ్చుటకు సమ్మతించెను. ప్రధాన్ అతనికి తాను యింటికి వెళ్లిన తరువాత పైకమును మనియార్డర్ ద్వారా పంపెదనని హామి యిచ్చెను.

ఇంటికి వెళ్లిన తరువాత ప్రధాన్, దయాళువైన ఆ భక్తునికి మనియార్డరు ద్వారా పైకము పంపెను. చిరునామాలో అలాంటి వ్యక్తి లేరని మనియార్డరు పైకము తిరిగి వచ్చినది. ఇక బాబా రెండవ లీలలను చూచెదము. ప్రధాన్ పని చేయు సంస్థ యజమాని, పెద్ద మొత్త పైకమును వసూలు చేసినందుకు ప్రధాన్‌కు అభినందనలు తెలుపుతూ, ఆ పైకము ప్రధాన సంస్థలో జమా చేయబడినదని తెలిపెను. ప్రధానునకు బాబా యందు అచంచల భక్తి ఏర్పడినదిని వేరె చెప్పనక్కరలేదు.

రోజులు గడచిన కొలది ప్రధాన్ ఆర్ధిక స్థితి మెరుగు పడసాగినది. మనశ్శాంతియు చేకూరినది. శిరిడీకి అనేకసార్లు ప్రయాణము చేయసాగెను. ప్రతి సందర్శనములోను, బాబాను భివ్‌పురికి రమ్మని ఆహ్వానించెను. అతని పట్టుదల ఫలించి, బాబా "నేను వచ్చెదను" యని చెప్పెను.

ప్రధాన్ గట్టి మొండి పట్టుదల గల వ్యక్తి. బాబా యొక్క

పలుకులను ఆసరాగా తీసికొని బాబాను సందర్శించు ప్రతి సమయమునందును, ఎప్పుడు భివ్‌పురికి వచ్చెదరని తొందర చేయుచుండెను. అధికమగు భక్తి తోను నమ్మకముతోను బాబాను తరచుగా అడుగుచుండెను. ప్రధాన్ ఒకసారి శిరిడికి వచ్చినపుడు, బాబా తన ఉబ్బెత్తు చిత్ర పటమును ప్రధాన్‌కు యిచ్చి యింటికి తీసుకొని వెళ్లమనెను. "నిజముగ నమ్మము ఇది నేనే, యిక నీవు శిరిడీకి రావలసిన అవసరము లేదు" యని బాబా పలికెను. (చి.ప. 6.1) ప్రధాన్ చిత్ర పటమును యింటికి తీసుకొని వెళ్లెను బాబా తమాషా చేయుచున్నాడని తలచెను.

అందువలన, మరల శిరిడి వెళ్లెను. ద్వారకామాయిలో, అడుగిడగానే బాబా "నేను నీ యింటిలో వున్నాను. శిరిడీకి యిక రావద్దు" అని పలికెను. భివ్ పురికి వెళ్లి, మందిరము (చి.ప. 6.2) నిర్మించి అందు నా చిత్ర పటమును వుంచుము. అన్ని ఉత్సవములను జరిపించుము. మరల రావలదు అదియే నీ శిరిడి. వెంటనే బయలుదేరుము. ఇంటికి వెళ్లుము. అలాగు ప్రధాన్ శిరిడీకి వెళ్లుటను ఆపుకొనెను. చివరకు ప్రధాన్ బాబా ఆదేశము ప్రకారము, తన యింటికి ప్రక్కన బాబా మందిరమును నిర్మించెను. ఒకరోజు నడిరాత్రి మందిర తలుపులు తెరుచుకొను శబ్దమును ప్రధాన్ వినెను. అతను, అతని కుటుంబీకులు

మందిరమునకు వెళ్లిచూడగా, అందరు ఆశ్చర్యచకితులైరి. బాబా మందిరములోనికి వెళ్లి, తలుపులు మూసికొనుటను చూచిరి తరువాత వేకువ జామున 3 గం.లకు తలుపులు తెరుచుకున్నవి. బాబా వెడలి పోయిరి. ప్రధాన్ బాబా యొక్క యీ అద్భుత లీలను, తన బంధుమిత్రులకు విశదీకరించెను. వారు కూడ ఈ అద్భుత ఘటనను వీక్షించిరి.

బాబా యందు ప్రధాన్ యొక్క విశేషమైన నమ్మకము

ప్రధాన్ బాబా యందు అపరిమితమైన నమ్మకమును కలిగియుండెను. తేలు లేక యితర విష కీటకములు యింటిలో లేక చుట్టు ప్రక్కల తోటల ఎక్కడ కనిపించినను నిర్భయుడుగ వాటిని తీసుకొని, బాబా విగ్రహము ముందు వుంచి యిలా చెప్పువాడు" అనవసరముగ నీవు నన్ను ఎందుకిలా బాధిస్తున్నావు నీవెందులకు ఈ విష కీటకములను నా వెనుక వుంచెదవు

ప్రధాన్, ఆచార విధి ప్రకారము మందిరమున బాబాను ఆరాధించువాడు ముఖ్యమైన పండుగలను జరిపెను. తన స్వంత డబ్బునే వీటికి ఖర్చు పెట్టెను. గ్రామస్థులందరిని ఆరతికి ఆహ్వానించెను. వారిని తన గృహము నందు దేవుని గురించి కీర్తనలు పాడమని, ఒత్తిడి చేయువాడు. వారందరికి, తేనీరు, ఫలహారములు మరియు నీరు భోజనము పెట్టెను. బాబాకు నివేదించిన ఫలహారములను పంచిపెట్టెను. ఇంటికి తీసుకొని వెళ్లమని చెప్పెను. వారు విముఖతతో వచ్చుటకు ప్రారంభించిరి.

ప్రధాన్, బాబా తప్పక తన కోరికలను నెరవేర్చునని నమ్మకముతో నుండెను. అందువలన అతని వాంఛలు కఠినముగను, మొండిగను వుండినవి. అందులో స్వాధికారము కనిపించెను. ప్రధాన్ ప్రొద్దుననే` లేచి, బాబాను ఆరాధించి, విగ్రహము ముందర నిలిచి, బాబును తొందరపెట్టును. ఒకరోజు బాబా విగ్రహము ముందు నిలబడి యిలా పలికెను. " బాబా నీవు యిచ్చట నివసించుటకు వచ్చినావు. అందమైన పూలతోట వుండాలని నీకు తోచుట లేదా అప్పుడే నేను నీకు పుష్పములు సమర్పించగలను కదా? ప్రతిరోజు నీకు కొద్ది పువ్వులతోనే పూజ చేసెదను నాకు నచ్చలేదు. అందువలన నీవెందులకు నాకు సువాసముతో కూడిన పుష్పములు గల ఒక తోటను ఏర్పరచవు?"

తరువాత ప్రధాన్ మల్లియల జాతికి చెందిన పువ్వుల మొక్కలను తెచ్చి, నాటెను. మిక్కిలి ప్రియముతో వాటిని పెంచెను. దీని ఫలితముగా నాలుగైదు సం.ల తరువాత చాలా అధికముగ పువ్వులు పుష్పించెను. గ్రామస్థులు వారికి కావలసినంత పుష్పములను తీసుకొని వెళ్లెడివారు.

ఒక రోజు ప్రధాన్ బాబా ముందర యిలా పలికెను "బాబా, నది ఇచ్చటకి చాలా దూరముగ వున్నదని నీకు తెలియును. నాకు, నీ పూజ చేయుటకు అప్పుడే తెచ్చిన తాజా

నీరు కావలెను. దాని కొరకు నేను అంత దూరము వెళ్ళి తెచ్చుట, నీకు యిష్టముగా వున్నదా, నీరు దగ్గరలోనే లభించవలనని నీకు తెలియదా ఇలా చెప్పి, ప్రధాన్ ఒక బావిని మందిరమునకు దగ్గర త్రవ్వించెను. ప్రతి ఒక్కరోజు పెద్ద పాత్ర నిండుగ నీరు దొరకుటను, బాబా, అనుగ్రహించెను.

ఒకసారి ప్రధాన్ జీవితమున తీవ్రమైన క్లిష్ట పరిస్థితి ఏర్పడెను. అది అంతము కాకుండునట్లు అగపడెను. అతనికి పరిష్కారము తెలియలేదు. ఈ సమయము నందు, బాబా అతనికి దివ్య సాక్షాత్కారము నొసగి వీపుపై తట్టి, యిలా పలికెను. "భయపడవలదు. నేను నిన్ను రక్షించెదను". తనకు బాబా సాక్షాత్కారమును ఒసగిన స్థలమును పవిత్రముగా ప్రధాన్ భావించెను. ఆ ప్రదేశమున ఎవ్వరు నడవకూడదని అచ్చట తులసి బృందావనమును ఏర్పరచెను (చి.ప. 1.3)

ప్రధాన్ గ్రామ సరిహద్దులలో నివసించెను. గ్రామస్థులు, అతని యింటి బయట దుష్టశక్తులు ఆవరించినున్నాయని, నమ్మిక కలిగియుండిరి. రాత్రుల యందు ఆ దారిలో ఎవరైనను నడచినచో వారు, మానసిక భ్రాంతి చెందెదరు. దీనివలన ఆ వ్యక్తి నడుచుచుండెను. ఇంటికి దారి కనుగొన జాలకుండును. ప్రధాన్ ఇంటిలో వున్నప్పుడు ప్రతి సాయం సంధ్య యందు,

బయట స్థంభమున దీపము వెలిగించి వుంచును. ఇది దుష్ట శక్తులను దూరముగ వుంచెను.

ప్రధాన్ ఆర్థిక పరిస్థితి చాలా తక్కువ స్థాయిలో వుందని బాబాకు తెలియును. అందువలన అతడు తరచుగ శిరిడి ప్రయాణములు చేసిన, అతనికి ఖర్చులు అధికమగును. అతను శిరిడికి ఒకరోజు వచ్చినను, యింటి నుండి మూడు రోజులు దూరముగ వుండవలెను. ఆ రోజులలో, బాటసారులకు, దీపము వెలిగించుటకు ఎవరు వుండరు. వారికి అనవసరమైన బాధ కలిగించును. ప్రధాన్ స్తంభమున వెలిగించి యుంచిన దీపము, సముద్ర మధ్య యందు దీపపు స్తంభముల వలె వెలుతురు నిచ్చుచు, దుష్ట శక్తులకు దూరముగ వుంచెను.

మరియొక కారణము తెలిసినదే బాబా, భివ్‌పురిలో ప్రధాన్ మందిరమున నెలకొనిన, దుష్ట శక్తులు సద్గతి పొందును. వేరే దుష్ట శక్తులు గ్రామము వద్దకు రాజాలదు. ఈ కారణముల వలన బాబా భివ్‌పురికి వెళ్లుటకు వెంటనే ఒప్పుకొనెను.

ప్రధాన్ 1939 సం.న మరణించెను. దానికి పూర్వమే మందిర నిర్వహణమును ప్రధాన్ తన కుమారులు మరియు అల్లుడు ఎ.వి.గుప్తా, వద్ద వుంచెను. అతను బాబా యందు

మిక్కిలి భక్తి కలిగియుండెను. అనతి కాలములోనే బాబా మందిరము చుట్టుప్రక్కల వున్న గ్రామములలో మరియు ముంబాయిలో యితర ప్రాంతములలో ప్రసిద్ధికెక్కెను. ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చుటవలను, మందిరమును విశాల పరచుటకు, ప్రణాళిక వేయబడెను. పైకము చాలనందువలన కొన్ని రోజులు ఆపవలసి వచ్చెను.

తరువాత నారాయణ్ పురోహిత్ అను భక్తుడు పరిష్కారమునకై శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణము ప్రారంభించెను. 4వరోజు, బాబా, అతనికి కలలో కనబడి "నా ధుని ఎక్కడ" యని అడిగెను. ఇచ్చట ధుని లేకుండిన శిరిడి యెట్లు అగును" బాబా ఆదేశము జారీ చేయునపుడు, పరిష్కార మార్గమును కూడ తెలుపును. హేమదిపంతు మనుమడు, ఎ.ఆర్.వాలవాకర్ (A.R. Wala Walker) (దేవ్ బాబా) ధుని వెలిగించెను. కుమారసేన్ సామంత్ (Kumar Sen Samanth) అను వ్యక్తి మొత్తము ఖర్చులను భరించెను.

బాబా భక్తులు వారి యాత్రలో, తప్పక చూడవలసిన స్థలము యిది. ముంబయి పూనా రైలు మార్గమున, కర్జత్ రైలు స్టేషన్ దగ్గరలో భివ్ పురి రోడ్డు రైలు స్టేషను వున్నది. అక్కడ దిగి, పొలముల వెంబడి నడిచి వెళ్లినచో ప్రధాన్ గృహమును

చేరవచ్చును. దురదృష్టవశాత్తు మందిరమున భక్తుల కొరకు నివాస స్థలము ఏర్పరచలేదు.

ఇటీవల, మందిరము ట్రస్టు, పురాతన కట్టడములను పడగొట్టి,క్రొత్తమందిరమునిర్మించుటకు,నిశ్చయించుకొనినది.

కపర్దే "శిరిడి డైరి"లో దుష్ట శక్తులను అదుపులో పెట్టిన బాబా లీల వివరించబడినది. కపర్దే యిలా వ్రాసెను. "టిప్నిస్ యను ఒక మర్యాదస్థుడైన వ్యక్తి, తన భార్యతో శిరిడి వచ్చెను. అతని భార్య అస్వస్థత పొందెను. డాక్టర్ హాటే ఆమెకు వైద్యము చేయిచుండెను. ఒకరోజు సాయంత్రము ఆమెకు మూర్ఛ కలిగెను. దుష్ట శక్తులచే పీడింపబడియున్నదని తెలియవచ్చెను. ఆమె యింటి పూర్వ యజమాని యొక్క రూపము మరియు యిద్దరు తక్కువజాతి వ్యక్తుల చేత ఆవహించబడి యున్నది. ఆ యజమాని ఆ స్త్రీని చంపవలెనని చెప్పుచున్నాడు కాని సాయి బాబా అలా చేయరాదని ఆదేశించెను. మహర్లు కూడ సాయిబాబాచే దూరముగ వుంచబడియున్నారు. టిప్నిస్ తన భార్యను వాడాకు తీసికొని వెళ్లెదని, భయపెట్టినపుడు, దయ్యములు మనఃపూర్వకముగ ప్రార్థించెను. వాడాకు తీసికొని వెళ్లవలదని చెప్పెను. "ఏలన బాబా వాటిని దెబ్బలు తీయుదురని చెప్పెను" బాబాకు తన భక్తులపై ఎంతటి కరుణయో గదా. తాను దెయ్యములను కొట్టి తరుముటకు, సిద్ధమయ్యెను.

శిరిడిలో వున్న రోజులలో ఆమె ఆరోగ్య వంతురాలయ్యెను.

దేవ్ బాబా భివ్‌పురిలో శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ చేయుట. (చి.ప. 6.4)

బాబాకు మరియు దేవ్ బాబాకు గల సంబంధము మిగులు లోతైనది. లోతును కొలువ వీలుగాదు. దేవ్ బాబా భివ్ పురిలో వున్న సాయి మందిరమునకు వెళ్లి శ్రీ సాయి సచ్చరిత్రకు అవిచ్ఛినముగ పారాయణ చేసెను. ఒకసారి పారాయణమును పగలు 11.00 గం.లు పూర్తి చేసెను. ఆ రోజు పారాయణము చేయు ఆఖరి రోజు యని గ్రామస్థులకు తెలియును. కావున వారు బాబా మందిరము నందు ప్రసాదమునకై గుమిగూడిరి. శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణము పూర్తి గావించినపుడు, చక్కని విందు భోజనము ఏర్పాటు చేయబడును.

మధ్యాహ్నము 12 గం.లు కావచ్చినది. ఆరతి జరుపబడెను. గ్రామస్థులు ఆరతి యందు పాల్గొనిరి. ఆరతిలో పూర్తిగ పరవశుడై వున్నప్పటికిని. దేవ్‌బాబా ఒక శక్తివంతమైన పరమపురుషుని వునికిని తన ప్రక్కన వున్నట్లు గ్రహించెను. కళ్లు తెరిచి, చుట్టు ప్రక్కల చూచెను. గొల్లల కాపరి వలె దుస్తులు వేసికొనిన, ఒక పొడుగాటి వ్యక్తి తన ప్రక్కన నిలుచుని వుండెను.

అతను తక్కిన గ్రామస్థుల నుండి వేరుగా కనిపించెను. ఆ సమయమున మంత్ర పుష్పాంజలి పూర్తి అయినది. అందరు బాబా విగ్రహమునకు పుష్పములు వేయుటకు, ముందుకు వెళ్ళిరి. గొట్టెల కాపిరి తాను నిలుచుని వున్న స్థలములోనే కదలక వుండెను. పుష్పములంతయు తన పాదముల పై పడున్నట్లు గావించెను.

దేవ్ బాబా దీనిని చూసి, పారాయణము పూర్తిగావించిన ఆ రోజు ఆరతిలో పాల్గొని బాబాయే ఆ రూపములో తనను ఆశీర్వదించెనని తెలుసుకొనెను. భక్తి పూర్వకముగ, అతనికి సాష్టాంగ నమస్కారము చేసెను.

7వ అధ్యాయము
శిరిడీలో బాబా భక్తుల గృహములు

శిరిడిలో బాబా భక్తులు గృహములు బాగానే ఆశీర్వదింపడినవి. పగటి పూటలో బాబా చాలా మారులు (పలు సారులు) ఆ గృహముల మీద నుండి వెళ్ళి వచ్చు చుండెను. ఆ గృహముల వివరములు ఇవిగో:

లక్ష్మీబాయి తుకారాం షిండే గృహము (చి.ప. 7.0)

గృహము, ద్వారకామాయి నుండి తాజీమ్ ఖాన్ దర్గాకు వెళ్లు ఎడమవైపు సందులో ఉన్నది. లక్ష్మీబాయి ఇయోలా (యవలా) అను గ్రామము దగ్గరు నుండి చిన్న వయస్సు 13 సం.లు వున్నప్పుడు తుకారాం పాటిల్ షిండేను వివాహము చేసికొని, శిరిడి వచ్చెను. తనకు ఇద్దరు కుమారులు, తాత్యా మరియు నానా. ఆమె భర్త ఆదాయపు శాఖ అధికారి. బ్రిటిష్ ప్రభుత్వము "ముల్కి పాటిల్ యను బిరుదును ఒసగెను..

చిన్న వయస్సులోనే వైధవ్యము కలిగెను. అందులన ఆమె సంసార భాధ్యతలను వహించవలసి వచ్చెను. లక్ష్మీబాయి, తన కుమారుల పెంపకమును, వ్యవసాయమును చూడవలసి వచ్చెను. "ముల్కిపతి " గా ఉద్యోగము చేసెను. శ్రద్ధతో, అన్ని పన్నులు వసూలు చేసి "రగోబా దాదా వాడా" (కట్టడము పేరు) లో వున్న కార్యాలయములో జమా చేసెను. కార్యములో ఆమె అంకిత భావమును గమనించి, బ్రిటిష్ ప్రభుత్వము ఆమెకు జీతము నిచ్చెను. లక్ష్మీ చక్కని ఆర్థిక పరిస్థితిలో వుండెను. స్వంత గృహము కలదు. (చూ.అరుణ్ గేక్వాడ్ "సాయి బాబా విశేష అంక్" సర్వమత్)

శ్రీ సాయి సచ్చరిత్రలో 42వ అధ్యాయములో బాబా సమాధి చెందుటను సూచించునపుడు, లక్ష్మీబాయి షిండేకు

బాబా దానము చేయు లీల చెప్పబడినది.

బాబా తన కొరకు లక్ష్మీ బాయి చేసిన రొట్టెను, ఆకలితో వున్న కుక్కకు పెట్టెను. బాబా ఆమెను ఒదార్చుచు యిలా పలికెను. "ఎవరయితే యాకలితో నున్నవారికి భోజనము పెట్టెదరో వారు నాకు అన్నము పెట్టినట్లే. ఈ సత్యము ఆమె మెత్తని హృదయమును హత్తుకొనెను. ఆనాటి నుండి లక్ష్మీబాయి రొట్టె, పాలు బాబాకు పెట్టుచుండెను. బాబా మెచ్చుకొని యెంతో ప్రేమతో తినుచుండెడివారు.

లక్ష్మీబాయి విగ్రహము

గృహము లోపల, చిన్న మందిరము, లక్ష్మీబాయి విగ్రహముతో వున్నది (చి.ప. 72) దీని ముందర తొమ్మిది నాణెములు ఒక గాజు మూత గల చట్రములో వుంచబడినది. బాబా తన నిర్యాణమునకు ముందు అనగా దసరా 10వ రోజున, 1918 సం.న విజయదశమి రోజున, తన జేబులో నుంచి తొమ్మిది నాణెములను తీసి, ఒకసారి 5 రూపాయలు, రెండవ సారి 4 రూపాయలు యిచ్చిరి. ఈ తొమ్మిది నాణెములు నవవిధ భక్తిని తెలుపును.

ఈ తొమ్మిది నాణెములను గూర్చిన యింకొక వివరణః సంఖ్య 5, పంచేంద్రియములు. అవి కర్మేంద్రియములు. మరియు ఐదు జ్ఞానేంద్రియములు గలవు. ఈ యింద్రియములు సుఖ దుఃఖములకు కారణములు.

నాలుగు రూపాయలు, మనస్సు, బుద్ధి, అహము మరియు చిత్తమునకు సంకేతములు వీటిని బాబా చేతిలో లేక పాదముల వద్ద వుంచిన అదియే పరిపూర్ణ శరణాగతియగును. సర్వస్య శరణాగతియను పాఠమును, లక్ష్మీబాయికి మాత్రము కాక మనకందరికి బోధించబడినది.

ఆమె సమాధి (చి.ప. 7.3) ఆమె గృహమునకు ముందు వున్నది. చిన్న మందిరములో వుంచబడినది. (చి.ప. 73ఎ) 2వ తారీకు, జూన్ నెల 1963 సం.న శేజ్ ఆరతి అయిన తర్వాత, శాంతియుతముగ విరమించెను. తన మరణమునకు ముందర లక్ష్మీబాయి, శ్రీ సాయి సచ్చరిత్ర నుండి, 42వ అధ్యాయమును, బిగ్గరగ చదవుమనెను.

2009 సం.న ఆమె వంశీయులు, పాత మందిరమును, సమాధిని చక్కగ పునరుద్ధారణ చేయనున్నారు. గృహమున వారి వంశీయులు నివసించుచున్నారు.

8వ అధ్యాయము

బాలాజి పిలాజి గురవ్ గృహము

గురుస్థాన్ నుండి సేవాధాముకు పోవు దారిలో (చి.ప. 8.0) ఎడమవైపు ఈ గృహము వున్నది. ఇది ఒక మూలలో వున్నది. ఇంటికి ముందర తులసి బృందావనము (చి.ప. 8.1) అందులో బాబా పాదుకలు గలవు. బాబా లెండి వనమునకు వెళ్లునపుడు, బాబా, యీ యింటి ముందు నిల్చుని, ఆనుకొను వారు, పాదుకలు బాబా నిలుచున్న స్థలమునకు గుర్తుగా ప్రతిష్ఠింపబడినవి. బాలాజి పై బాబాకు గల అపరిమిత అనురాగమునకు సంకేతముగా, బాబా వారి యింటి పై ఆనుకొని దానిని పవిత్ర మొనరించారు. లెండి వనమునకు ఊరేగింపుగ వెళ్లు సమయమున, బాబా బాలాజి యింటిపై ఆనుకొని యుండుటను ఛాయా చిత్రములో గమనింపవచ్చును.

తరువాతి కాలమున బాలాజి వంశీయులు, మరమ్మత్తులు గావించి ఇంటి ముందర వున్న స్థలమును దుకాణములుగ మార్పుచేసిరి. పై అంతస్థు వసతి గృహముగ చేయబడెను. తులసి బృందావనము చేయబడెను. పాదుకలు చిన్న పాలరాతి మందిరములో దుకాణములో వుంచబడెను. 2009 సం.న కట్టడమును పూర్తిగ పగుల కొట్టి, ఆ స్థలమున పెద్దదియగు

కట్టడమును నిర్మించుటకు వంశీయులు తీర్మానించిరి. ఇది దురదృష్టవశమైనది. ఎందులకనగ ఈ కట్టడమే పూర్తిగ బంకమన్ను మరియు అడుసుతో కట్టబడెను.

పిలాజి 13 సం.ల ప్రాయమున తన తల్లిదండ్రులతో శిరిడి యాత్ర చేసెను. అతని తల్లిదండ్రులు ఇద్దరు స్వప్నమున బాబాను దర్శించిరి. కలలో బాబా, పిలాజి తండ్రిని శిరిడికి హాజరు గావించి, అతనికి శిరిడిలో అన్న ఆహరములకు లోటు వుండదని చెప్పెను. అతని తల్లి స్వప్నమున, ఆమెకు బాబా అర్ధ రూపాయ బిళ్లను యిచ్చి, యింటిలో పూజ మందిరమున వుంచమనెను. తరువాత బాబా ఆమెను ఒక చిరిగిన వస్త్రమును, ధరించుటకు యివ్వమనెను.

కుటుంబము కొరాలే నుండి రహతా బజారునకు వచ్చెను. అచ్చట వారు తాత్యా పాటీలు వద్ద లెక్కలు వ్రాయు ఉద్యోగిని కలిశారు. అతను వీరిని శిరిడీకి పిలుచుకొని వచ్చెను. వారు శిరిడిలో స్థిర నివాసమేర్పరుచుకొనిరి. ఈ గృహములోనే వారు నివసించిరి.

పిలాజి సంగీతములో నైపుణ్యము గలవాడు. తూర్యము లేక బూరవూదువాడు, దీక్షిత్ వాడలో ఆరతి జరుగునపుడు ప్రతిరోజు బూర వూదువాడు అయినప్పటికి, తాత్యా అతనిని

బాబా ఆరతిలో వాయించమనెను. బాబా యందు పిలాజికి భయము వుండెను. బాబా చిన్నరాళ్లను పిలాజిపై రువ్వువారు. కాని అవి అతనిని గాయపరుచలేదు. బాబా యిలా చేయునపుడు, పిలాజి భయపడి పరుగెత్తివెళ్ళును. బాబా అతనిని "నిలువుమని " కేకలు వేయుచు వెంబడించును. బాబా పిలాజిని పట్టుకొని, ద్వారకామాయిలో పూడ్చెదని చెప్పును.

ఒక రోజు పిలాజి బాబా తమాషాకు భయపడి, దీక్షిత్ వద్దకు వెళ్లి, మొరాయించుకొనెను. దీక్షిత్ అతనిని హామి యిచ్చుచు "బాబా ఎప్పుడు నిన్ను బాధించరు. ఇంకొక విధముగ యిది నీకు ఆశీర్వాదము" యని చెప్పెను. దీక్షిత్, పిలాజిని, బాబా శిరిడిలోనే వుండెవలనని చెప్పుచున్నారు యనెను. మరుసటి రోజు, పిలాజి, బాబా ఆరతికి నవ్వు ముఖముతో వెళ్లెను. బాబా పిలాజిని నవ్వుచు చూచెను. తరువాత పిలాజి బాబా ఆరతికి వాయిద్యకారుడుగా అయ్యెను. పిలాజి కుమారునికి శిరిడి సాయిబాబా సంస్థానములో ఉద్యోగము దొరికెను. శిరిడిలో వారు సుఖముగ స్థిరపడిరి.

పిలాజి దయాళువు. ప్రతిరోజు మహల్సాపతిని, తన వీపుపై ఎక్కించుకొని ద్వారకామాయికి మోసుకెళ్ళువాడు. మహల్సాపతి అంధుడైనందు వలన పిలాజి అతనిని మోసుకెళ్లెను. బాబా మహా సమాధి చెందినపుడు ఆయనకు

స్నానము గావించబడెను. (అంత్యక్రియ). బాబా లంగోటి, ద్వారకామాయిలో వుండెను. దానిని పిలాజి కుటుంబీకులు తీసుకొని వెళ్లి, భద్రపరచిరి.

పిలాజి వంశీయలు యీ నాటికి, శిరిడిలో నివసించు చున్నారు మరియు సుఖమయ జీవితమును గడుపుచున్నారు.

అధ్యాయము - 9

తుకారామ్ సుతార్ గృహము

విఠలు మందిరమునకు ముందర ఈ గృహము వున్నది. పిలాజి గురవ్ యింటి నుంచి సేవాధాముకు వెళ్లు యిరుకు సందులో, కుడి చేతి వైపు వున్నది. ప్రవేశ ద్వారములో ఈ గృహము పై "ఓం" చిహ్నము గలదు. అతని ఇంటి పేరు భలెరావ్. అతనిది "సుతార్ " లేక వడ్రంగి వృత్తి. అందువలన బాబా అతనిని సుతార్ యని పిలిచెను. కావున భక్తులందరు అతనిని సుతార్ యని పిలువనారంభించిరి. ఇంటిపేరు అలా కొనసాగెను.

తుకారామునకు, కొండాజి మరియు గబాజి యను యిరువురు సహోదరులు వుండిరి. బాబా, ముగ్గురిని చాలా ప్రేమించెను. కాని తుకారాం బాబాకు మిక్కలి సన్నిహితుడు. ఈనాడు మనకు అగుపడు ద్వారకామాయిని తీర్చిదిద్దినది ఈ ముగ్గురు సహోదరులే కారకులు. వారు అత్యంత శ్రేష్ఠమైన సహాయము చేసిరి. తాపీ పనులన్నియు వారు చేశారు. పునరుద్ధారణ పన్నులన్నియు పూర్తి అయిన తరువాత కూడ, సంస్థానము వారు చాలా రోజులు వీరిని పనిలో వుంచుకున్నారు. బాబా మహా సమాధి వరకు తుకారాం మశీదును చిమ్మి శుభ్రపరచెను. అతను బాబా యొక్క నిత్యవసరములను అనగా, నీటిని వేడి చేయుట, బాబా ముఖ ప్రక్షాళనమునకు అందించుట మొదలగు వాటిని గమనించుచుండెను. అతని యందు ఎక్కువ ప్రీతి చేత, బాబా యింకెవ్వరు ఈ పనులు చేయుటకు సమ్మతించలేదు.

కొండాజికి సంతానము కలుగలేదు. అతని సహోదరుడు గబాజికి యిద్దరు భార్యలు, పార్వతీబాయి మరియు సాయ్ బాయి. రెండవ భార్య వలన గంగాధర్ యను కుమారుడు కలిగెను. తుకారామునకు కూడ యిద్దరు భార్యలు, సుంద్రాబాయి మరియు గీతా బాయి. అతనికి నలుగురు కుమారులు. తుకారాం వంశీయులు 2009 సం.ము వరకు ఈ గృహము

నందు నివసించిరి. ఇప్పుడు సాయినగరు వెనుక వైపున, వేరొక గృహమును నిర్మించుకొని వెళ్ళిపోయారు. ఇంకొక చెప్పుకోదగ్గ పనిని చేశారు. సుమారు 30 అడుగులు పొడవు గల ఒక కఱ్ఱను వెదురుతో తయారు చేశారు. మధియను స్థలము నుండి దీనిని తీసుకొని వచ్చెదరు. శ్రీరామనవమికి ఒక నెల ముందు యింటికి కొనివచ్చి, ఈ వెదురు కఱ్ఱకు దట్టముగ వార్నిషు వేసెదరు. దీనిని మరాఠీలో "కతి " యని చెప్పెదరు. దీనికి పూజలు చేసెదరు. శ్రీరామనవమి ఉత్సవము నందు, జెండాలు మార్చునపుడు ఈ కఱ్ఱను ఉపయోగించెదరు. ప్రతి యేట శ్రీ రామనవమినాడు అహమ్మదునగరులోని దాము అన్నా గృహము నుండి జెండాలు వచ్చును. ఇంకొక జెండా పూణెలో నిమోంకర్ యింటి నుండి వచ్చును. ఈ జెండాలు శిరిడి చేరగానే సమాధి మందిరములోని, బాబా సమాధిని వీటితో కప్పుతారు. తరువాత మధ్యాహ్న ఆరతి జరుగుతుంది. సాయంత్రం 3.30 గం.లకు సమాధి మందిరము నుండి ఈ జెండాలను ఒక వెండి తాంభాళములో వుంచి తీసుకొని వెళ్తారు. సుతార్ గృహములో పూజ చేసి ఆరతి యిచ్చెదరు. తరువాత ఈ జెండాలను, కఱ్ఱకు బిగించి, తుకారాం సుతార్ వంశీయులు, (చి.ప.9.0) ఎగురవేసెదరు. సంస్థానము వారు ఈ గౌరవమును తుకారాం కుటుంబమునకు యిచ్చెదరు.

తరువాత కఱ్ఱతో ఎగురవేసిన జెండాలను,

గ్రామమునందు అంతటను ఊరేగించెదరు. (..ప. 9.1) ఇది యొక సంతోషకరమగు సమయము. స్థానిక వాయిద్య బృందము, సంగీతమును సమకూర్చును. ఊరేగింపు దారిలో చాలామంది భక్తులు, నాట్యమాడెదరు. సుతార్ యింటి నుండి వెడలిన తరువాత గురవ్ యింటి ముందు ప్రాంగణమునకు తీసుకొని వెళ్తారు. అచ్చట సంస్థానము వారిచే యివ్వబడిన కాషాయ రంగు (9.2) గల జెండా వీటితో కలియును. ద్వారకామాయిలో వున్న ఇనుపతడిక (grill) పై వున్న, కట్టకు (దండము, కంబము) జెండాను చివరగ అనుబంధించెదరు (fix). తరువాత ఊరేగింపు ప్రవేశ ద్వారము నెంబరు 4 (Gate 4) ద్వారకా వెళ్ళి, గురుస్థాన్‌ను చేరుకుంటుంది. తర్వాత మారుతి మందిరమునుకు ముందర వున్న స్థలమును చేరుతుంది. అటు పిమ్మట అచ్చటికి వచ్చి యున్న రథమును కలియును. అక్కడి నుంచి, జెండాలు దారి చూపగ ఊరేగింపు, ఫాల్కీ మార్గము మరియు గ్రామమునంతయు, తిరిగి వచ్చును. చివరకు ప్రతియొక్క జెండా చిన్న కట్టకు అనుబంధించబడి ద్వారకామాయి పైన ఎగురవేయబడును.

తుకారామ్, వంశీయులు, శిరిడీలో నివసించెదరు. వారు కుల వృత్తిని మిక్కిలి శ్రద్ధతో చేయుచున్నారు. తుకారామ్ కోడలు, మూడవ కుమారుని భార్య పార్వతీబాయి ఊదిని జల్లించు గొప్పదైన సేవను చేయుచున్నది. నిజముగ అది శ్రమతో కూడుకున్న కార్యము. ఎందులకనగ, జల్లించునపుడు

ఊది కళ్ళలోనికి, నాసికలోనికి, పోవును శ్వాసించునపుడు పీల్చబడును. బాబా యొక్క అనుగ్రహము, ఆ స్త్రీకి నేత్ర / శ్వాస సంబంధమైన రోగములు కలుగనీయక నివారించెను. ఆ స్త్రీ గాలిఫంకాను ఉపయోగించుకొనజాలదు. ఏలయనగా, ఫంకా గాలి వలన ఊది, స్థలమంతయు యోగబొయును.

శిరిడీకి వచ్చు భక్తుల సంఖ్య చాలా హెచ్చుగ పెరిగి పోయినందు వలన, ప్రతిరోజు, అసంఖ్యాక గోనె సంచులతో నిండియున్న ఊదిని జల్లించెదరు. పార్వతిబాయి చిరుప్రాయము నుంచే ఊదిని జల్లించడము ప్రారంభించినది. ఆ సమయము నందు సంస్థాన్ చిన్న మొత్తమును పైకముగ నిచ్చినది. ఇప్పుడు ఆమెకు 70 సం.లు. పని విరమించుకొనినది. ఆమె కోడలు రుక్మిణి ఈ కార్యమును చేయుచున్నది. రుక్మిణికి ఒక బస్తా ఊదిని జల్లించుటకు 70 రూ.లు యివ్వబడుచున్నది.

ఈ స్త్రీలు శ్రమతో కూడుకున్న యిటువంటి సేవను స్వీకరించనందులకు వారికి కరతాళ ధ్వనులు చేయుచున్నారు. (చేసెదను). వారికి చాలా కృతజ్ఞుడను. శ్రద్ధతో కూడిన వారి కార్యము వలన మనకు మృదువగు ఊది లభించుచున్నది.

బాబాకు నైవేద్యము పెట్టిన తరువాత, సంస్థానము వారు ఒక పళ్లెము నందు భోజనము, సుతార్, మహత్సాపతి, తాత్యా మరియు శ్యామా గృహములకు విడివిడిగా పంపెదరు. ఒక

పళ్లెములో భోజనము గోవులకు ఆహారముగ యిచ్చెదరు. కాల మార్పిడిలో, ఈ ఆచరణను విరమించుకున్నారు. అయినను సుతార్ వంశీయులు, దీనిని ఒక మర్యాదగ భావించి, వారే వెళ్లి భోజనములను తెచ్చుకొనెదరు. బాబా యొక్క భోజనశాల (ప్రసాదాలయము) నుంచి బాబకు నివేదించబడిన మధ్యాహ్న భోజనమును స్వీకరించుటలో వారందరు మిక్కిలి అదృష్టవంతులు.

ఈ విధముగ తుకారామ్ కులీనులు బాబాకు భక్తి శ్రద్ధలతో సేవను కొనసాగించుచున్నారు.

అధ్యాయము - 10
భాగోజి షిండే గృహము

ఈ గృహము (చి.ప. 10.0) ఫాల్కీ మార్గమునకు కుడి చేతి వైపు వున్నది. తాజీమ్ ఖాన్ దర్గా వైపు పోవు దారిలో, పల్లకి తిరుగు మూలకు చేరువగ వున్నది. అతని గృహము పేరు "షిండే వాడా" భాగోజి బాబాకు అత్యంత సన్నిహిత సేవకుడు భాగోజి కుష్ఠురోగముచే బాధపడుచుండెను. వాని శరీరమంతయు చీముకారుచు దుర్వాసన కొట్టుచుండెను.

బాహ్యమునకు దురదృష్టవంతుని వలె గాన్పించెను. అతడు మిక్కిలి అదృష్టశాలి బాబా సేవ సహవాసమును పూర్తిగ అనుభవించెను.

ఒకసారి అతనికి తీవ్రమైన జ్వరము వచ్చి, మరణావస్థలో వుండెను. ఆ సమయమున బాబా అతని ప్రాణములను కాపాడెను. భాగోజి శరీరము చీము నెత్తురు కారుచుండెను. రోగము వలన వ్రేళ్లు ఈడ్చుకొని పోయి యుండెను. బాబా వొక సమయము భాగోజిని కుష్టు రోగము నయము చేయవలెనాయని యడిగెను. భాగోజి తన యొక్క బాహ్య రూపము గురించి పట్టించుకొనలేదు. భాగోజి సంకోచము లేకుండ, బాబాను, తాను ఎల్లప్పుడు బాబాతోనే వుండవలెనని వరమడిగెను. బాబా అతని వాంఛను నెరవేర్చెను. అతని ప్రేమ మరియు భక్తిని చూచి, బాబా, కుష్ఠురోగమును యింకను పైపైన వ్యాపింపకుండ అరికట్టెను.

భాగోజి, బాబా లెండి తోటకు పోవుచు, వచ్చునపుడు, బాబాకు గొడుగు పట్టువాడు. ద్వారకామాయిలోనికి, ఉదయమున, ప్రవేశించు మొదటి భక్తుడు భాగోజియే. ప్రతిరోజు, బాబా కాలిన చేతిని నేతితో తోమి, కట్లను కట్టుచుండెడివాడు.

తరువాత బాబాకు, చిలుమును వెలిగించువాడు ఇద్దరు దానిని పీల్చువారు. బాబా పీల్చిన తరువాత, భాగోజి చిలుమును పీల్చుటచే అతను యెంతయో అదృష్టవంతుడు. బాబా మహా సమాధి వరకు, ఈ కార్యక్రమము జరుగుచునే యుండెను.

శ్రీసాయి సచ్చరిత్రలో, ఏడవ అధ్యాయమునందు ఈ వృత్తాంతము చెప్పబడియున్నది. అతని వంశీయులు శిరిడిలో, వాడాలో నివసించుచున్నారు.

అధ్యాయము 11

మాధవరావ్ దేశ్ పాండే (శ్యామా) గృహము

ద్వారకామాయి నుంచి, తాజీమ్ ఖాన్ దర్గాకు, నడిచి వెళ్లి కుడివైపు తిరిగి, ఆ సందు చివరకు వెళ్లిన, 2వ కట్టడము శ్యామా గృహము (చి.ప. 11.0)

శ్యామా మరియు బాబా, బాంధవ్యము చాలా లోతైనది మరియు కొలుచుటకు వీలుకానిది వారిది 72 జన్మల బాంధవ్యము. వీరి బాంధవ్యమును కృష్ణార్జునలతో సరిపోల్చవచ్చును. శ్యామా (చి.ప.11.1) బాబాను, దేవా

మరియు భగవంతుడు యని సంబోధించినప్పటికిని వారిది ప్రియ స్నేహితుల సాన్నిహిత్యము వలె వుండెను. శ్యామా యొక్క జీవితమును విస్తారముగ మరియు బాబాతో అతని అనుభవములు "బాబా యొక్క ఋణానుబంధము" అను పుస్తకము నందు విశదీకరించబడి యున్నవి.

శ్యామా నిమోన్ గ్రామములో జనియించెను. తన తల్లితండ్రులతో 2 సం.ల ప్రాయమున శిరిడి వచ్చెను. ఈ గృహము నందు, శ్యామా, 80వ వయస్సునందు మరణించునంతవరకు నివసించెను. బాబా, దాబోల్కరును, శ్యామా గృహమునకు వెళ్ళి, 15 రూ.లు దక్షిణ తీసుకొని, కొంతసేపు అతనితో మాట్లాడిన తరువాత రావలసినదని చెప్పెను. ఈ వివరములు, 18-19 అధ్యాయము నందు, శ్రీ సాయి సచ్చరిత్రలో చూడగలరు. ఈ సందర్భమున శ్యామా గృహమును గూర్చి పేర్కొనబడినది. శ్యామా యింటి లోపల గది నుండి బయటకు వచ్చి, దాబోల్కరును తాను పూజ ముగించుకొని వచ్చు వరకు, కొంతసేపు కూర్చొని విశ్రాంతి చెందుడనెను. దాబోల్కరు వసారాలో కూర్చొనెను తరువాత శ్యామా రాధాభాయ్ దేశ్‌ముఖ్ కథను దాబోల్కరుకు చెప్పెను.

బాబా, శ్యామాకు చాలా పుస్తకములను చదువుటకు మరియు భద్రపరచుటకు, యిచ్చుటవలన శ్యామా గృహము

మిక్కిలి పవిత్రమైనది. ప్రధాన గదిలో కుడిచేతి వైపు మూలలో ఒక గణపతి విగ్రహమున్నది. ఈ విగ్రహమును (చి.ప. 11.2) బాబా శ్యామాకు యిచ్చెనని చెప్పెదరు.

బాబా యొక్క అసలు ఛాయాచిత్రములు కొన్ని వున్నవి. ఎడమ చేతి వైపు వున్న మొదటి ఛాయా చిత్రము బాబా ఊరేగింపుగ లెండి తోటకు పోవు అసలైన ఛాయా చిత్రము. ఇంకొక ఛాయా చిత్రము నందు బాబా కాలు జాపుకుని కూర్చొని యున్నారు. శ్యామా ఎడమ వైపు మహల్సాపతి కుడివైపున గలరు.

బాబాకు, శ్యామాకు విశేషమైన అనుబంధము వుండెను. బాబా, దర్శించుటకు వచ్చు భక్తులను శ్యామా గృహమునకు పంపుచుండిరి. 1917 సం.న లోకమాన్య తిలక్ సంగమనేరుకు వచ్చెను. రంగాక్ గల్లిలో వుండెను. అచటి నుంచి దాదాసాహెబ్ కపర్దేతో, బాబాను సేవించుటకు శిరిడి వచ్చెను. బాబా ఆశీర్వచనములతో, తిలకునకు, చక్కని రాజకీయ భవిష్యత్తు, కలుగవలెనని, దాదాసాహెబు, ఆతురతతో వుండెను. వారు, మే నెల 19వ తారీఖున 1917 సం.న శిరిడి వచ్చిరి. వారు శిరిడిలో సగము రోజు మాత్రమే వుండిరి. బాబా తిలకును శ్యామా యింటికి పంపెను. శ్యామా, తిలకునకు మరియు కపర్దేకు, మంచి భోజనము పెట్టెను.

శ్యామా మరణమునకు తరువాత, అతని కుమారుడు ఉద్ధవ రావు, శ్యామా యింటిని కనిపెట్టుకొని యుండెను. ఒకసారి శ్యామా తన కుమారుని భవిష్యత్తును గురించి, బాబాను అడిగెను బాబా "అరె, శ్యామా, అతను ఈ మసీదు నందు పెరుగును. అన్న వస్త్రములకు లోటు కలగదు. అతనికి జీవించుటకు చాలినంత ధనము వుండును." ఆ చర్చ అలా ఆగిపోయినది.

ఉద్ధవునకు సంతానము కలగనందువలన అతని మరణమునకు పిదప, అతని భార్య, ఆ గృహము నందు జీవించుచున్నది.

అధ్యాయము - 12

మహల్సాపతి గృహము

మహల్సాపతి గృహము (చి.ప. 12.0) చావడి నుండి తాజిమ్ ఖాన్ దర్గాకు వెళ్ళు యిరుకైన సందులో వున్నది. దర్గా నుంచి, ఎడమ వైపు తిరిగి కొన్ని అడుగులు నడచినయెడల, యిల్లు, ఇరుకు సందులో కుడి వైపు వున్నది.

ఈ క్రింద సూచించిన పవిత్రమైన వస్తువులు మహాల్సాపతికి బాబాచే యివ్వబడినవి.

1) బాబా కఫ్ని (చిపి. 12.1)

2) బాబా సట్కా

3) బాబా ఊది

4) వెండి నాణెములు (చి.ప. 12.2)

5) ఒక జత బాబా పాదుకలు (చి.ప. 12.3)

బాబాచే యివ్వబడిన అన్ని వస్తువులు, భద్రపరుచబడినది. కావున యిది పవిత్రమైన గృహము. మహల్సాపతి సమాధి గృహము లోపలే వుండుట (చి.ప.12-4) యింకొక ముఖ్య అంశము.

సమాధి యను పదమునకు చాలా అర్థములు గలవు. సమాధి మందిరమున వున్నట్లు, సమాధి ప్రతిపదమైన గోరీని సూచించును. ఒక సాధువు తన శరీరమును విడిచి పెట్టినప్పుడు సాధువు సమాధి లేక మహా సమాధి చెందెనని చెప్పెదరు. సమాధియనునది యోగ ప్రక్రియలో ఒక అవస్థ లేదా 8వ దశయని చెప్పవచ్చును. ఒక వ్యక్తి తన భౌతిక దేహమును మఱచినపుడు పరమానంద స్థితిలో వుండును. బాబా యెల్లప్పుడు సహజ సమాధి స్థితిలో వుండువారు. అయినను, భక్తులతో కలిసి మెలిసి వుండెడివారు. సహజ సమాధి అప్రయత్న పూర్వకమైన, యెడతెగని, పరమానంద స్థితి.

దీక్షిత్ మరియు యితర భక్తులు, మహల్సాపతి సమాధిని నిర్మించిరి. ఏప్రిల్ 1947 సం.న వెలువడిన "సాయి సుధా" పత్రికలో విరాళములు కోరి, పూజ్యశ్రీ బి.వి నరసింహస్వామి గారు మనవి చేసికొనిరి. ఆ సూచిక యిలా వున్నది. "ప్రస్తుతము వున్న శ్రీ మహల్సాపతి సమాధిని ఆయన పై గల గౌరవమును మర్యాదను సూచించు విధముగ, దీక్షిత్ మరియు తదితర భక్తులచే నిర్మించబడెను. గృహము పై వున్న కప్పు శిధిలావస్థలో వున్నది మరియు వర్షా కాలమున నీరు కారుచున్నది. అందువలన కట్టడమును పునిర్నిర్మాణము చేయుటకు తీర్మానము చేయ బడినది. ఇది, సమాధిలో ప్రతిష్ఠ చేయబడిన శ్రేష్ఠమగు ఆత్మకు చేయు పుణ్య కార్యము". ఇప్పుడు, మహల్సాపతి సమాధి చక్కగ నిర్మింపబడిన, కట్టడములో వున్నది మరియు బాగ్గు పరామర్శింపబడుచున్నది.

కఫనీని, పదిలపరచుటకు దానిని గోధుమ రంగు గల ప్లాస్టిక్ తో కప్పియున్నారు. చివరలో యున్న ఛాయ చిత్ర పటములో చూడనగును. కఫ్నీకి ముందర సటకా వుంచబడి యున్నది. మందిర గోపురము ఆకారముతో కూడిన, గాజు మూత బిగించిన (గాజు తలుపు బిగించిన) చిన్నదైన షెల్ఫ్ (బీరువ)లో నాణెములు వుంచబడియున్నవి. పాదుకలు క్రిందుగ వుంచబడి, ప్రతిరోజు పూజచేయ బడుచున్నది.

ఈ శ్రేష్ఠుడైన సాధువు మహల్సాపతిని గూర్చి వ్రాయుట అసాధ్యమగు కార్యము. అయినప్పటికిని, నేను, సంగ్రహముగ రమారమి వాస్తవికతను (ప్రధానాంశములను) నొక్కి చెప్పెదను. సాయిబాబా భక్తులగు మనము, ఇదియే యెప్పటికి ఆయనకు (మహల్సాపతి) కృతజ్ఞతతో వుండుటను తెలుపును.

మహల్సాపతి (చి.ప. 12.5) శిరిడి నివాసి. అతను, జొగ్లే మరియు షింపి, స్నేహితులు. వారు శిరిడికి వచ్చు యోగుల లేదా ఫకీర్ల యొక్క సౌకర్యములను గమనించుచుండిరి. మహల్సాపతి యే బాబాను శిరిడీకి ఆహ్వానించెను. అతను "ఆవో సాయి మహరాజ్" యనుచు, స్వాగతము పలికెను. అలా ఆయనకు నామము ఒసగెను. తరువాత అందరును ఫకీరును "సాయిబాబా " యని పిలువ నారంభించిరి. తరువాత మహల్సాపతి మరియు అతని స్నేహితులు బాబా యొక్క స్వల్పమైన నిత్యావసరములను చూచుకొనిరి. బాబా శిరిడిలో స్థిర నివాసమేర్పరచుకొనెను.

ఈ సందర్భమున "సాయి " నామమునకు అర్థమివ్వవలెను. నిఘంటువు "సాయి" పదమునకు, ప్రభువు భగవంతుడు పెనిమిటి (భర్త) లేక ప్రేమించుబడువారు యని అర్థమును తెలుపుచున్నది. ముస్లీములు, "సాయి" అను

పదమును గౌరవనీయులైన సాధువులకు ఉపయోగించెదరు. కబీరు, ఈ పదమును ఆయన దోహాలలో, దైవత్వము లేక దివ్యపురుషుడు అని అర్థము యిచ్చునట్లు ఉపయోగించెను. గోరక్షకనాధ్ ఈ పదమును "మహా విష్ణువు" అను అర్థముతో ఉపయోగించెను. ప్రతియొక్క భక్తుడు తన నమ్మకమునకు తగినట్లు, విశేషార్థముతో ఈ నామమును ఉపయోగించును.

సాయి అను నామము రెండు పదములుగు విభజింప బడినది, అనగా సా + అయీ, "సా " యను పదము "సర్వశ్రేష్ఠుడు " అని అర్థము కలుగునట్లు ఉపయోగించబడినది. "అయీ " అనుపదము మరాఠీ భాషలో "తల్లి " లేక "అమ్మ " యను అర్థమునిచ్చును. అందువలన తల్లిదండ్రులు, వీటిని మేళవించి తెలుపు నామము "సాయిబాబా". బాబా, భక్తుల పిలుపుకు అలాగే మాతృప్రేమ భావములను వెలిబుచ్చుచు స్పందించును. నేను "సాయి " నామము శరణాగతికి మారు పేరు యని తలచెదను. నేను ఏమి చేసినను, ఫరవాలేదని, తల్లిదండ్రుల వలె నాకు ఎల్లప్పుడు ఆశ్రయమిచ్చును. ప్రియమైన స్నేహితుని వలె కష్ట సుఖములలో నన్ను వెన్నంటియుండును.

జ్యోతింద్ర యిలా చెప్పుచున్నాడు. "సాయిబాబా నాకు సాక్షాత్తు ఈశ్వరుడు, అనగా భూమి పై నడచిన భగవంతుడు ప్రతి యొక్క భక్తుడు తన యొక్క భక్తి ప్రేమనకు తగినట్లు సాయి

నామమునకు విశేష అర్థమును తెలుపును. వారు వేరు యే విధమైన అర్థమును సమ్మతించరు. ఎవరు యే విధముగ నైనను సాయి నామమును విడమరచినను, బాబా ప్రతి భక్తునికి ఒక తండ్రి యనునది తేట తెల్లము.

మహల్సాపతి ఖండోబా దేవును భక్తుడు. వృత్తిరీత్యా అతను స్వర్ణకారుడు. అనతి కాలములోనే, వృత్తిని వదలి వైచి, భిక్ష చేయటం ప్రారంభించెను. "దారిద్ర్యమే రాజభోగము" (రాజ్య భోగము కంటె దారిద్ర్యమే మేలు) అను నానుడిని నమ్మియుండెను.

బాబా యొక్క మూడురోజుల సమాధి

బాబా మహా సమాధికి 32 సం.లు పూర్వము, బాబా మూడు రోజులు సమాధిలో నుండెను. సమాధి యను పదమునకు చాలా భిన్న భిన్న అర్థములు గలవు. అది ఆయా సందర్భములను అనుసరించి యుండును. ఇచట బాబా తన యోగ శక్తి సామర్థ్యము వలన భౌతిక సరిహద్దులను దాటి తన ప్రాణమును పైకి దీసికొని పోయి సమాధిలో నుండెను.

ఒకరోజు మహల్సాపతి బాబా వద్ద కూర్చొని యుండెను. బాబా అతని వైపు తిరిగి యిట్లు పలికెను. "నేను నా ప్రాణమును 3 రోజుల వరకు విశ్వమునకు పంపుచున్నాను. నా శరీరమును

కాపాడుము" ఇట్లనుచు బాబా శ్వాసించుటను ఆపివేసెను. మహల్సాపతి, మృదువుగా బాబా శిరమును తన ఒడిలో వుంచుకొని, వేచియుండెను. రెండవరోజు, గూడ బాబా శ్వాసింపకుండ వుండినందున, ముల్లాలు మరియు మౌలీలు బాబా మరణించినారని ప్రకటించి, మహల్సాపతిని, బాబా శరీరమును తమకు అందజేయమనిరి. మూడవరోజు వచ్చేసరికి పరిస్థితులు చేయిదాటి పోయి, హిందువులు, ముస్లీములు పోట్లాడుకొనజొచ్చిరి. యిరు పక్షముల వారు బాబా శరీరమును, తమకివ్వమని కోరిరి. ముస్లీములు దర్గా ఒకటిని నిర్మించవలెననిరి. హిందువులు బాబాకు దహన సంస్కారము చేయవలెననిరి. శ్యామ కూడ మహల్సాపతి వద్దకు వచ్చి, బాబా వెళ్లిపోయారు, యిపుడు శరీరమును నేలపై వుంచమనెను. మహల్సాపతి నెమ్మదిగ యిలా చెప్పెను. " అరె బాబా యెలా యిలా వెళ్ళిపోయారను సంగతిని నేను కనుగొనెదను.

హిందు – ముస్లీములు మధ్య పోరాటము హెచ్చు స్థాయిని చేరెను. కోపర్గాంలోని, న్యాయస్థానము జోక్యము కలుగజేసికొనెను. న్యాయస్థానము యిరు పక్షముల వాదనను విని తీర్పు యిచ్చుటకు సిద్ధపడునప్పుడు బాబా మెల్లగ శ్వాసించసాగెను. బాబా శరీరములో ప్రాణమున్నట్లు గనిపించెను. బాబా కండ్లు తెరిచి, యిలా పలికెను" అరె, నా

శరీరముపై అధికారము చెలాయించి నా అంత్యక్రియలు చేయుటకు మీరెవరు, నేను యెలా వచ్చితినో అలాగే వెళ్లెదను. ఈ భూమి పై భౌతిక శరీరమును వదలి, నా అంతిమ ప్రయాణమును కావలసిన జాగ్రత్తను నేను తీసుకొంటాను. మీరెవరు అందులకు చింతించవలదు. డా.కేశవ్ బిగావస్కరు గారు బాబా పలుకులను తన పుస్తకము "మహల్సాపతి భగత్ హ్యాన్చే చరిత"లోని తొలి పలుకులో "దూన్ శబ్ద్" యను పేరు క్రింద వ్రాసియున్నారు.

ఇచ్చట ముఖ్యముగ గమనించవలసినది, మహల్సాపతి, సాయిబాబా మాటలను పాటించి, ఆయన శరీరమును తన చెయ్యి దాటనివ్వలేదు. తన సౌకర్యమును లెక్క చేయక మహల్సాపతి, బాబా శిరమును, నేలపై వుంచక, తన ఒడిలోనే వుంచుకొనెను. హిందువుల మరియు ముస్లిముల ఒత్తిడికి, దిగజారి పోలేదు. మహల్సాపతి, బాబా శరీరమును, హిందువులకు లేక ముస్లిములకు, యిచ్చి వుండిన యెడల, భీకర విపత్తు ఏర్పడియుండును, మరియు భక్తులు 32 సం.ల బాబా లీలలను కోల్పోయి యుండెదరు.

1922 సంవత్సరము, సెప్టెంబరు 12వ తారీకు, మంగళవారము రోజు ఈ శ్రేష్ఠ భక్తుడు మహల్సాపతి

దిగవంతుడయ్యెను. రెండు రోజులకు ముందు, దీక్షిత్, దాబోల్కర్ మరియు పురందరేకు, శిరిడికి రమ్మని ఉత్తరములు పంపెను. సోమవారము ఆయన తండ్రి శ్రార్థ దినము ఇంటిలో శ్రార్ధము జరుపబడుచుండెను. కుటుంబ సభ్యులంతా ఒకటిగ చేరారు. అకస్మాత్తుగా మహల్సాపతి తన కుమారుడు మార్తాండ్ తో (చి.ప. 12-6) "ఈ రోజు నేను వెళ్లిపోవుచున్నాను. అందువలన శ్రార్ధమును త్వరగ ముగించవలెను." తరువాత అతను పురోహితునితో శ్రార్ధమును ఎంత త్వరగా వీలగునో, అంత త్వరగ ముగించమని చెప్పెను. తరువాత బంధువులనందరిని భుజించమనెను. మహల్సాపతి తప్ప అందరు భుజించిరి. భోజన పళ్లెమును పైకెత్తి, నాసిక దగ్గర వుంచి వాసన జూచెను.

తరువాత ఒక తెల్లని ధోవతిని తీసికొని, రెండుగా చించెను. ఒక భాగమును నడుమునకు బిగించెను. ఇంకొక భాగమును లంగోటి వలె బిగించెను. తాను దీక్ష తీసుకున్నానని చెప్పెను. అతని యింటిలోని జనులు భక్తి గీతములు పాడుటను ప్రారంభించారు. కొందరు బాబా నామమును పాడసాగారు. మహల్సాపతి ప్రశాంతముగా సమాధిలోనికి జారుకొనెను. తరువాత మార్తాండ్, దీక్షిత్ ఖాండేషుకు వెళ్ళినందు వలన వచ్చుటకు వీలు కాదని తండ్రి మహల్సాపతితో చెప్పెను

మహల్సాపతి "సరి నేను రేపు వెళ్లెదను" యని బదులు చెప్పెను.

మరుసటి రోజు ఉదయమున, మహల్సాపతి "మల్సారి మహత్యము"ను ఎడతెగక చదువవలెనని చెప్పెను. పిలాజి గురవ్ చదువుటకు ప్రారంభించెను. మహల్సాపతి ఏకాగ్రత చిత్తములో వినెను. అయినప్పటికి 21 అధ్యాయములు పూర్తికాగానే, మహల్సాపతి చదువుటను, ఆపి వేయమనెను మరియు దానిని మరుసటి రోజు చదువ వచ్చుననెను. మార్తాండ్ దీనిని విని కలవరపడి, తండ్రి గారిని యిలా ప్రశ్నించెను, "నీవు నీ భౌతిక దేహమును ఈ రోజు వీడినచో, రేపు ఎలా చదువుటను ముగింప వీలగును? మహల్సాపతి" దానిని నీవు ఎప్పటికిని తెలుసుకొనజాలవు" యని పలికెను.

ఆ రోజు సాయంకాలము 4 గం.లకు భక్తి గీతములు పాడబడెను. అందరు అందులో మునిగిపోయిరి. మార్తాండ్ తన తండ్రి శ్వాస చాలా వరకు తగ్గిపోవుటను కనుగొనెను. చివరకు తన తుది శ్వాసను వీడెను.

బాబా మహా సమాధి చెందునపుడు, మార్తాండునకు వయస్సు 28 సం.లు అతను తన తండ్రికి, వీడని తోడుగా వుండెను. మహల్సాపతి, బాబాను గురించి అన్ని వివరములను తన అనుభవములను, మార్తాండునకు చెప్పెను. మార్తాండ్

ఈ వివరములను ఒక పుస్తకములో వ్రాసుకొనెను. కొన్ని సంవత్సరముల తరువాత ఒక భక్తుడు ఈ పుస్తకమును గైకొనెను. కాని తిరిగి యివ్వలేదు. పై వివరములన్నియు "శ్రీ సాయినాథాచే ఏక్ మహాన్ ఏక్ నిష్ఠ్ సేవక్ మహల్సాపతి భగత్ హ్యాన్ చే చరిత్ర" అను పుస్తకము నుంచి సేకరించబడినవి. ఈ పుస్తకమును చంద్రకాంత్ దామోదర సామంత్ వ్రాశారు.

తన తండ్రి సంరక్షణలో మరియు బాబా అనురాగము మరియు అనుగ్రహము వలన, మార్తాండ్ దర్మబద్ధమైన, ఆధ్యాత్మికమైన జీవితము గడిపెను. అతను ఖండోబా మందిరము నందే గడిపెను.

అతని వంశీయులు శిరిడిలో ఈ యింటికి ప్రక్కన గృహములో నివసించెదరు. మహల్సాపతి గృహము, భక్తులు ఈ భక్త శ్రేష్ఠునికి మర్యాద సలిపి, సేవించుటకు వీలుగ యెప్పుడు తెరిచియుండును

.

అధ్యాయము - 13

రామచంద్ర దాదా పాటిల్ గృహము

రామచంద్ర దాదా పాటీలు, నర్సింగ్ లాడ్జి యను పేరు గల స్వంత గృహమున (చి.ప. 13-0) నివసించెనని చెప్పుదురు అది ఫాల్కీ రాస్తాలో ఎడమ చేతివైపున షిండేవాడాకు పోవు వైపున, మలుపులో వున్నది.

రామచంద్ర శిరిడీలో జన్మించెను. రాధా బాయి మరియు దాదా కోతే పాటీలు యొక్క ఏకైక పుత్రుడు. రామచంద్రకు ముగ్గరు సోదరులు వుండిరి. అతను ధనికుల కుటుంబమున జన్మించెను. అతని పూర్వీకుల ఆస్తులు శిరిడీలోను, చుట్టుప్రక్కల గ్రామములోను విరివిగ వుండెను. ధాన్యము మరియు చెఱకు పంటలు సమృద్ధిగ పండుచుండెను. అతను పనివాండ్రను పర్యవేక్షణ చేయుటయే అతని కార్యముగ వుండెను.

రామచంద్ర చాలా తెలివైన వాడుగ వుండెను. మరాఠి పాఠశాలలో 7వ తరగతి వరకు చదివెను. కాని అతను న్యాయ శాస్త్రమును యిష్టపడెను. బేరగాం యను గ్రామమును శిరిడీతో కలుపుటకు అతనే ముఖ్య కారకుడు. మారుతి మందిరమునకు రెండు విగ్రహములు గలవు. ఒకటి శిరిడికి, మరియొకటి

బేరగాం కొరకు వుంచబడెను. ఆ రోజులో శిరిడి సరిహద్దులు చావడి వరకు వుండినవి. దానికి తరువాత బేరగాంనకు చెందినవి.

11 సం.ల లేత ప్రాయమున రామచంద్ర పాటీలు, బాబాకు సేవలు చేయడం ప్రారంభించెను. 1916 సం.న తీవ్రముగ జబ్బు పడెను. నిరాశ చెంది చావునకు సిద్ధముగ నుండెను (చూ. సాయి సచ్చరిత్ర అ. 42) సాయిబాబా అతనికి స్వప్న దర్శనమిచ్చి యిలా పలికెను "తూ గాబ్రానకో, తులపుష్కల్ ఆయుసే అహేయా" (భయపడకుము, నీవు దీర్ఘాయుస్సుతో జీవించెదవు. రామచంద్ర బాబా పలుకులను విని మిక్కిలి ఉపశమన మొందెను. వెంటనే తన మిత్రుడు తాత్యా గురించి యడిగెను. బాబా " ఈ రోజు నుండి రెండు సంవత్సరములలో తాత్యా మరణించును కాని యెవరికి చెప్పవలదు" యని చెప్పెను. రామచంద్ర జబ్బు కుదిరెను. కాని యతడు తాత్యా గురించి సంశయించుచుండెను. బాబా మాటకు తిరుగులేదు కనుక, అతని ప్రియ మిత్రుడైన బాలషింపికి మాత్రమే చెప్పెను. తాత్యా మరియు రామచంద్ర బాల్య స్నేహితులు. ఒకటిగ పెరిగారు. బాబా వీరి బంధమును బలపరచెను. ఎట్లనగ, ద్వారకామాయిలో వీరిద్దరిని ఒకే పళ్లెములో భుజింప చేసెను.

రామచంద్ర సీతాబాయిని వివాహమాడెను. వీరిరువురికి సంతానము కలుగనందు వలన రెండవ వివాహము చేసికొనెను. రెండవ భార్య వలన యిరువురు కుమారులు కలిగిరి. బాబా మహా సమాధి చెందినప్పుడు, భక్తులు, సమాధిని సిద్ధము చేయుటకు రాత్రియంతయు పని చేసిరి.

మీర్ షకర్, కొర్హాలా గ్రామమునకు చెందిన ఒక వ్యాయామకారుడు. అచట జరుగు కార్యక్రమములను జూచి, రామచంద్ర తాతగారైన అప్పాజి కోతే పాటీలు సహాయమును కొరెను. మృత దేహమును, గ్రామములో వుంచుట మంచిది కాదని ఆయనకు నమ్మకము కలిగించెను. అతను యిలా చెప్పెను" వారు బూటి వాడాలో సమాధి నిర్మించనున్నారు. తరువాత వారు ఒక బ్రాహ్మణ పురోహితుని ఏర్పాటు చేయుదురు. అలా వారు వాడాను ముస్లీములు ప్రవేశించుటకు వీలుకాకుండ చేయుదురు. అప్పాజికి యిది సరియని తోచెను. ఒక సమావేశము ఏర్పరచి, గ్రామస్థులకు తన అభిప్రాయమును తెలిపెను. తరువాత గ్రామస్థులు, బాబా శరీరమును శిరిడీకి బయట తీసికొని వెళ్లుటకు, సమ్మతించిరి.

రామచంద్ర దీనిని విని, తీవ్రముగ త్రోసిపుచ్చెను. బాబా యొక్క చివర కోరికను పాటించి, గౌరవించవలెనని చెప్పెను.

ఇది అప్పాజికి కోపము కలిగించెను. రామచంద్రను తమ యింటిలోనికి అడుగుపెట్టనివ్వనని చెప్పెను. రామచంద్ర సమ్మతించెను. బాబా యొక్క అంతిమ కోరికను ఎలాగైనను నెరవేర్చవలెనను నిగ్రహముతో నుండెను.

రామచంద్ర, 12 సం.లు, తన తాత గారింటిలో ప్రవేశింపలేదు. తన మొదటి భార్య సీతాబాయి, అచ్చట నివసించున్నప్పటికిని తాను వెళ్ళలేదు. తాత్యా గ్రామమున చాలా మర్యాదస్థుడుగ వుండెను. అతను రామచంద్రతో ఏకీభవించెను. గ్రామస్థులు మరల కూడిరి. రెండు చీలికలుగ వీడిపోయిరి. కొందరు అప్పాజి పక్షము వహించిరి. కాని ఎక్కువ సంఖ్యలో గ్రామమున, యువకులు, బాబా కోరికను గౌరవించవలెనని పట్టుబట్టిరి. రామచంద్ర తాను వొక్కడే, శిరిడీలో బాబా మహా సమాధికి గుమిగూడియున్న భక్తులను, బాబా కోరికను నెరవేర్చుటలో సమ్మతించునట్లు చేసి, సత్ఫలితుడయ్యెను.

బాబా శరీరమును గ్రామములో వైభవముగ ఊరేగించి సమాధిలో వుంచిరి. 13వరోజు, రామచంద్ర ఒక విందును ఏర్పాటు చేసెను. భక్తులు లడ్డులను పంచిరి. లడ్డులను (లాడులను) వేలాది సంఖ్యలలో వచ్చిన భక్తులకు పంచినను,

ప్రతి యొక్కసారి పంచిన తరువాత కూడ, అదే సంఖ్యలో లాడూలు మిగిలియుండెను. అలాగు బాబా మహా సమాధికి వచ్చిన భక్తులకు మరియు రాని భక్తులకు కూడ రెండు నెలల వరకు లాడూలు పంచబడెను. నా హృదయములో, ఈ భక్తునికి ఒక ప్రత్యేక స్థానము, ఏర్పరచుకున్నాను. బాబా మహా సమాధిని మరియు సమాధి మందిరమును మనకు కానుకగా నొసగినందలకు నేను, రామచంద్రకు మరియు గోపాల్రావు బూటికి శాశ్వతముగ కృతజ్ఞతతో వుండెదను.

రామచంద్ర యిరువది సంవత్సరములు, శిరిడి గ్రామ పంచాయితి అధికారిగా వుండెను. ఇతని ఛాయచిత్రమును నగర పాలిక కార్యాలయములో చూడవచ్చును. ఈ కార్యములతో కూడ, శిరిడి సాయిబాబా సంస్థానములో కార్యములందు కూడ చురుకుగా పాల్గొనుచుండెను. చాలా కాలము ఉమ్మడి కార్యదర్శిగా పనిచేసెను.

రామచంద్ర వేకువ జాముననే లేచి, టీ ఆరగించుచు అటు పిమ్మట మధ్యాహ్నా హారతి వరకు ఆహారము భుజింపడు. ఒకరోజు కూడ ఏ రోగ పీడితుడు గాకుండ, ప్రతిరోజు హారతికి హాజరగువాడు. 70 సం.ల వయస్సున మరణించెను. ఆ రోజు, మధ్యాహ్నా భోజనమునకు అతిథులను ఆహ్వానించెను. వారు ఆలస్యము గావించిరి. అందువలన కుటుంబ సభ్యులు, అతనిని

భుజింపమనిరి. తాను మధ్యాహ్న హారతికి వేచియుండుదునని చెప్పెను. మైకముగ వున్నందు వలన రామచంద్ర కూర్చొని పోయెను. వైద్య సహాయము ప్రయత్నించుటకు ముందుగానే, రామచంద్ర నెమ్మదిగ మరియు శాంతితో తుది శ్వాసను విడిచెను.

రామచంద్ర కుటుంబీకులు, యింకను శిరిడీలో నివసించుచు యున్నారు. ఆయనను, రామచంద్ర గృహములను మరియు యితర ఆస్తులను సఖారాంషెల్కే యను నతనికి విక్రయించిరి. ఇప్పుడు అతని కులీకులు, ప్రధాన రాస్తాకు దూరముగ, పోలీసు స్టేషన్ దగ్గర ఒక చిన్న భవంతిలో వసియించుచున్నారు.

అధ్యాయము - 14

లక్ష్మణ్ కచేవార్ జాకడి గృహము

బాబా లక్ష్మణ్ కచేవార్ జాకడీని (చి.ప. 14.0) నాను మామాయని పిలిచెను. అందువలన శిరిడి గ్రామస్థులు అతనిని నానుపూజారియని పిలువ నారంభించిరి. అతను శిరిడీకి 1914 సం.న వచ్చెను. బాపుసాహేబ్ జోగ్‌నకు సహాయకుడుగ బాబాకు హారతి చేయ నారంభించెను.

సంగమనేరులో వసియించునపుడు, అతనికి స్పష్టమైన స్వప్న దృశ్యము కనిపించెను. బాబా అతని ముందర కనిపించి యిలా చెప్పెను "బాలకుడా, నీవు నిదురించుచున్నావా శిరిడీకి రమ్ము, అచ్చట అనేక వేడుకలు గలవు". ఆ రోజు ఉదయమున తల్లివైపు చుట్టము రత్నపార్కే, అతని గ్రామమునకు వచ్చెను. తనకు సహాయకుడుగ శిరిడికి తనతో రమ్మని పిలిచెను. నానుమామ సంతోషముగ అతనిని వెంబడించెను. కొంత సమయము అతని యింటిలో వుండెను.

అతను యాత్ర సలహాదారిగా (Tourist guide) తన జీవనోపాధిని సాగించెను. యాత్రికులకు శిరిడి చుట్టు ప్రక్కల నున్న గ్రామములను మరియు యితర యాత్రా స్థలములను చూపించువాడు కాని బాబా ఆరాధనలో జోగ్‌నకు సహాయము చేయుట యందు మిక్కిలి యిష్టము కనబరచెను. ఇలాగు రెండు సంవత్సరములు స్వేచ్ఛా పూర్వకముగ (voluntarily) బాబా ఆరాధనలో పాల్గొనిన తరువాత సంస్థానము వారు అతనిని నిరంతర పూజారిగ నియమించిరి.

అతని కుటింబీకులు, నగర్ పాలికాకు వెనుక వున్న హెగ్డేవార్ నగర్ లో నివసించుచున్నారు. ఇతని భార్య సహోదరి, రత్నపార్కే కుటుంబములోనికి వధువుగ వెళ్లినందు వలన,

అతనికి నివసించుటకు ఒక స్థలము దొరికెను. తరువాత అతను సమాధి మందిరమునుకు వెనుక వున్న ఒక భవనములో గదిని అద్దెకు తీసుకొనెను. అతని కుమారుడగు, దిగంబర్, సమాధి మందిరమున బాబా హారతి చేయుటకు, తరువాత పూజారిగ నియమింపబడెను. అతను, కుటుంబీకులు యిప్పుడు నివసించు గృహమును ఖరీదు చేసెను.

అధ్యాయము - 15

లక్ష్మణ్ రత్న పార్కే గృహము

ఈ గృహము విఠల్ మందిరమునకు వెనుక వైపున వున్నది. విఠల్ మందిరమును ప్రవేశించినంతన, ఎడమ వైపు మెట్లు గలవు. ఈ మెట్లను యెక్కి చూచిన కొన్ని యిండ్లు కానవగును. అచ్చట విస్తరింపజేయబడిన రత్నపార్కే కుటుంబము నివసించుచున్నది.

లక్ష్మణ్ పార్కే పూర్వీకులు, రత్నములను, విలువ కట్టుటలో నేర్పరులు. పీష్వాలకు ఈ కార్యమును చేయుచుండిరి. దీని వలన వారు రత్నపార్కేయను చిరునామముతో పిలువబడిరి.

వారు బ్రాహ్మణులు మరియు పూజారుల వృత్తిని చేయుచుండిరి. వారు శిరిడీకి వలసవచ్చి తమదిగా చేసికొనిరి. లక్ష్మణ్ మమా గ్రామ పూజారి మరియు జ్యోస్యుడిగా వుండెను. ఇతనిని గూర్చి శ్రీ సాయి సచ్చరిత్రలో చెప్పబడియున్నది.

లక్ష్మణ్ మామా శాస్త్రీయమైన బ్రాహ్మణుడు మరియు చాలా పట్టుదల గలవాడుగ వుండెను. బాబా యొక్క అశాస్త్రీయమైన జీవిత విధానమునకు అతను సమ్మతింపలేదు. ఒకసారి అతను మిక్కిలి అనారోగ్యపాలుడయ్యెను. అతని కుమారుడు బప్పాజి బాబా వద్దకు పరుగిడెను. తన తండ్రిని కాపాడమని వేడెను. బాబా అతనిని చివాట్లు పెట్టి యింటికి పొమ్మనెను. త్వరలోనే బాబా యొక్క దయార్ద్ర హృదయము కరిగి, అతని యింటికి వెళ్లెను. అచ్చట లక్ష్మణ్ మామా అతి తీవ్రమగు నొప్పితో బాధపడుచుండుటను గమనించెను. తరువాత బాబా, అతి వాత్సల్యముతో తన ఆశీర్వాద హస్తమును, లక్ష్మణ్ మామా శిరము పై వుంచెను. ఆ క్షణములోనే, అతడు కోలుకొనుటకు ప్రారంభించెను. ఈ సంఘటన అతని జీవితము పై ఎక్కువ ప్రభావము కలిగించెను. బాబాకు కూర్చు భక్తుడయ్యెను. ఒకసారి బప్పాజీ రోగ గ్రస్తుడయ్యెను. చికిత్సలు ఏవియు ఫలించలేదు. చివరకు అతని తండ్రి, నివారణ కొరకు బాబ వద్దకు పరుగిడెను. బాబా అతనిని తిట్టి బిగ్గరగ అరచెను.

కొంతసేపు తరువాత అతని యింటికి వెళ్ళి తన ఆశీర్వాద హస్తమును బప్పాజి శిరముపై వుంచెను. అతడు ఆరోగ్యవంతుడయ్యెను. ఈ సంఘటన లక్ష్మణ్ మామా యొక్క నమ్మకమును మరియు భక్తిని యింకను బలపరచెను.

బప్పాజి యొక్క జీవితమును గురించి విస్తారముగ "బాబా ఋణానుబంధము" అను పుస్తకములో యివ్వబడియున్నది.

బాబా 15-10-1918వ సం.న మహా సమాధి చెందినపుడు బప్పాజి, ద్వారకామాయిలో బాబాతో వుండెను. బాబా ఆతురతో కనిపెట్టుకొనియున్న భక్తులను వారి వారి బసలకు పొమ్మనెను. అయినను కొంతమంది భక్తులు యిక్కడనే యుండిరి. బప్పాజి వారిలో ఒకడు. అతని తండ్రి బాబాకు మరుసటి రోజు కాకడ హారతి చెసెను.

(శ్రీ సాయి సచ్చరిత్ర, అధ్యాయము 43)

ఆ రోజు ఉదయము బాబా లక్ష్మణ్ మామాకు స్వప్నములో కనిపించి చేయి పట్టి లాగి నీవు కాకడ హారతి యిమ్ముయని పలికెను. నిజముగ అతడు నిజమైన భక్తుడు, ఎందులకనగ, మౌల్వీలు ఆటంకపరచుచున్నను హారతి చేసెను. బాబా, స్వప్నమున అతనిని హారతి చేయమనెను. కావున హారతి

చేయుటకు పట్టుదలతో వుండెను. అతి సున్నితముగ మరియు భక్తితో బాబా పాదములను కడిగి ధుఃఖముతో కళ్లలో, నీరు ఉబికి, చెంపలపై కారుచుండగా, హారతి చేసెను. బాబా యొక్క బిగిసిన చేతిని తెరచి దక్షిణను, తాంబూలమును వుంచి, వెళ్లెను.

లక్ష్మణ్ మామా, వంశీయులు యింకను ఆ యింటిలో నివసించుచున్నారు మరియు ఫలవంతమైన జీవితమును, గడుపుచున్నారు.

అధ్యాయము - 16

కాశీరామ్ షింపి గృహము

ద్వారకామాయి నుంచి బయటకు వచ్చిన యెడల, ఖాళీ స్థలములో యాబది ఆడుగులు నడిచి కుడిచేతి వైపు రెండవ సందు నందు యాబది అడుగులు నడిచిన ఎడమ చేతి వైపున కాశీరామ్ యిల్లు కనబడును. సిమెంటు మరియు యినుప కమ్ములతో నిర్మించిన ప్రహరిగోడ, దానిపై యినుప వలయారముతో వున్న వాకిలి (Gate) చూడవచ్చును.

కాశీరామ్ (చి.ప. 16.0) దయతో కూడిన, సాధువైన మిక్కిలి ఆధ్యాత్మికతతో వున్న వ్యక్తి. మహల్సాపతి, కాశీరామ్

మరియు అప్పాజోగ్లే (జాగ్లే) ఏకీభవించిన మనస్తత్వము గల వ్యక్తులు. వీరు ముగ్గురు , శిరిడీకి వచ్చు సాధు సంతజనుల యోగ క్షేమములను చూచువారు. ప్రతియొక్కరు వారి శక్తి ననుసరించి కావలసిన సౌకర్యములను సమకూర్చువారు మహల్సాపతి బాబాను ఖండోబా మందిరమున, స్వాగతము పలికి, శిరిడి గ్రామమునకు పిలిచికొనివచ్చెను. అచ్చట బాబా, కాశీరామ్ మరియు అప్పాను కలిసెను. ఈ ముగ్గురు మిత్రులు బాబా భక్తులై బాబా యొక్క స్వల్పమగు అవసరములను చూచుకొనిరి.

కాశీరామ్ బట్టల వ్యాపారి. కొంచెము ఆస్తులు మరియు గుఱ్ఱపు శాల వుండినవి. అతను బాబాను మిక్కలిగ ప్రేమించెను. ఆయనకు పచ్చరంగు టోపి మరియు కఫ్నీని కుట్టియిచ్చెను. బాబా మహా సమాధి చెందినపుడు యివి ఒక మాటలో కనబడెను.

కాశీరామ్ ధునిమాతకు వంటచెఱకును సమకూర్చువాడు ప్రతి వుదయము రెండు పైసలను బాబా పాదముల వద్ద వుంచువాడు. ఆ సమయము నందు బాబా భక్తుల వద్ద నుంచి దక్షిణ పుచ్చుకొనలేదు. అయినను బాబా, భక్తి ప్రేమలతో కాశీరామ్ దక్షిణ యిచ్చినందు వలన పుచ్చుకొనెను. ఏ రోజైనను బాబా, దక్షిణ పుచ్చుకొనుటకు, నిరాకరించిన, కాశీరాం

మిక్కిలిగ ఏడ్చును.

తరువాత కాశీరామ్ తాను రోజు గడించిన పైకము నంతటిని చాలా పాదముల చెంత వుంచెను. కావలసినంత పైకమును తీసుకొనుమని చెప్పెను. క్రమముగ అతనిలో గర్వమనెడి బీజము నాటుకొనెను. తాను బాబా యొక్క అవసరములను తీర్చువాడని తలంచసాగెను. ఆ క్షణము నుంచి అతని ఆర్ధిక పరిస్థితులు దిగజారుటుకు ప్రారంభించెను. బాబా దక్షిణ కోరటము యెక్కువ కాసాగెను. చివరకు కాశీరామ్ యిచ్చుటకు, తన వద్ద పైకము లేదని చెప్పవలసిన పరిస్థితి యేర్పడెను. అతనికి పాఠమును నేర్పుటకై బాబా అప్పు చేసి పైకమివ్వమనెను. కొంత సమయము తరువాత, అప్పిచ్చిన వారలు పైకమిచ్చుటకు నిరాకరించిరి. తరువాత కాశీరామ్ తాను బాబా అవసరములను తీర్చువాడు కాడు అను నిజమును గ్రహించెను. ఆ క్షణము నుంచి అతని ఆర్ధిక పరిస్థితులు మెరగుపడుటకు ప్రారంభమయ్యెను.

కాశీరామ్ బట్టల వ్యాపారి అయినందు వలన, వేర్వేరు గ్రామములకు వెళ్ళి బట్టలు అమ్మెను. ఒకసారి నావూరి బజార్ నుంచి తిరిగి వచ్చునపుడు, బందిపోటు దొంగలు అతని దారి అడ్డగించిరి. దొంగలు అతని వెనుక వచ్చుచున్న బండ్లను మొదట అడ్డగించిరి. తరువాత గుఱ్ఱము పై వచ్చుచున్న

కాశీరామ్ పై దృష్టి సారించిరి. అతను ఎదురుబాటు చేయలేదు. తన దగ్గర వున్న చిన్న మూటను తప్ప అంతటిని దొంగల పరము చేసెను. దొంగలకు అనుమానము వచ్చెను. ఆ మూటలో డబ్బు లేక విలువైన వస్తువు వుండవచ్చునని తలచిరి. భీకరముగ, కాశీరామ్ పై బడిరి. గాయములు తగిలిన కాశీరామ్ క్రిందపడివున్న కత్తిని చూచెను. దానితో యిద్దరు దొంగలను హతమార్చెను. మూడవ దొంగ గొడ్డలితో కాశీరామ్ శిరముపై కొట్టెను. నెత్తుటి వరదలో పడిపోయెను. దొంగలు, అతను తమ వలన మరణించెనని తలచి, వెళ్లిపోయిరి.

జానకి దాసు యను సాధువు ప్రతిరోజు చీమలకు చక్కెర (పంచదారతో) తో ఆహారమిడుమని, కాశీరామ్ కు చెప్పెను. దొంగల బారిన పడినప్పుడు కాశీరామ్ దాని కొరకు, తన వద్ద పంచదార పొట్లమును వుంచుకొనెను. నిజముగ తన ప్రాణమును ఆ పంచదారతోనే కాపాడుకొనెను. కొంతసేపటికి కాశీరామ్ నకు స్పృహవచ్చెను. ఆ సమయమును తనకు సహాయమునకై వచ్చిన వారిని, తనను శిరిడీకి గొనిపొమ్మని చెప్పెను. శిరిడీలో బాబా శ్యామాతో కాశీరామును గమనించు కొనుమని చెప్పెను. కాశీరాం పూర్తిగ స్వస్థతనొందెను.

కాశీరామును బందిపోటు దొంగలు, అడ్డగించినపుడు, ద్వారాకామాయిలో బాబా కోపముతో రెచ్చిపోయెను.

అసహ్యమైన మాటలను పలుకుచు, సటకాను వూపెను. వాస్తవముగ దొంగల భీకర దాడుల నుండి కాశీరామును రక్షించుచుండెను. సాయుధులైన పెక్కు మంది దొంగలు వున్నప్పటికిని, కాశీరామ్ వారి దాడులను ఎదుర్కొని, ప్రాణముతో వుండెను. బొంబాయి ప్రభుత్వము అతని సాహసమును మెచ్చుకొని, ఒక కత్తిని బహుకరించెను.

కాశీరామ్ శక సం. 1830లో చైత్ర ఏకాదశి నాడు మరణించెను. అతని కులీనులు ఆ యింటిలోనే నివసించు చున్నారు. వారు బాబా భక్తులు మరియు వంశ పారం పర్యముగ వచ్చుచున్న బాబాకు సేవచేయుటను, కొనసాగించుచున్నారు.

గ్రామస్థులు, కాశీరామ్ ను "షింపి " అని పిలుచువారు. బాబా కూడ అలాగే పిలిచెను. షింపి అతని జాతిని తెలుపును. ఇప్పుడు అతని వంశీయులు "మిరానే " యను చిరునామాను ఉపయోగించుచున్నారు.

శాంతారామ్ శ్యామ్ మిరానే, కాశీరామ్ వంశీయుడు కొద్ది సం.లకు పూర్వము "ట్రస్టీ " గా వుండెను. పురాతన సాంప్రదాయి సామూహిక పారాయణమును పునరుద్ధరించుటకు యితడు కారకుడు. అనగా భక్తులు ఒకచోటు చేరి, శ్రీ సాయి సచ్చరిత్రను పారాయణ చేయుట.

పారాయణము పూర్తి కాగానే భగవంతుని గూర్చి కీర్తనలు పాడెదరు. దీనికి తరువాత భక్తులు తమ అనుభవములను, జీవితములో తనకు సంభవించిన లీలలు/అదృశ్యములు మరియు పారాయణ చేయునపుడు తాము పొందిన అనుభవములను గురించి చర్చించు కొనెదరు. (చూ" శ్రీ సాయిబాబా ఆఫ్ శిరిడి : ఎ గ్లిమ్ ప్స్ ఆఫ్ ఇండియన్ స్పిరిచువాలిటి Ref Shri Sai Baba of Shirdi : A Glimpse of Indian Spirituality by Late Rao Bahadur M.W. Pradhan)

బాబా భిక్ష చేసిన ఐదు యిండ్ల గురించి విస్తారముగ "బాబా గురుకుల్ శిరిడి" (Baba's Gurukul Shirdi) యను నామాంకితమైన పుస్తకమున తెలుపబడియున్నది. ఈ యిండ్లు ఈక్రింద పేర్కొనిన వారికి చెందినవి:

1. వామన్ రావ్ గోండ్ కర్
2. సఖారామ్ షేల్కే
3. బయాజి అప్పా కోతే పాటీలు
4. తాత్యా కోతే పాటీలు
5. నందారామ్ (మార్వాడి) సన్ క్లేచా.

అధ్యాయము -17

బాబా అనురాగము వ్యక్తమగుట – శరీరమునకు మరియు ఆత్మకు ఆహారము

శరీరము మరియు ఆత్మ అభివృద్ధిని పెంపొందించు, బాబా యొక్క రెండు అద్భుత లీలలు యీ దిగువ యివ్వబడినవి. ఆ లీలలు "బాబా మరియు తేనీరు" మరియు " చోల్కర్ చక్కెర లేని తేనీరు.

శ్రీసాయి సచ్చరిత్రలో 15వ అధ్యాయమున, బాబా లీలయగు చోల్కరు, చక్కెర లేని తేనీరు గురించి చెప్పబడినది మరియు చోల్కర్ యొక్క "శిరిడీకి వచ్చి బాబా పేరున కలకండ పంచి పెట్టుట" వివరింపబడినది.

చోల్కర్ ఠాణా నివాసి. ఠాణా సివిల్ కోర్టులో గుమాస్తాగా పని చేయుచుండెను. అతనికి స్థిరమైన ఉద్యోగము కాదు. మిక్కిలి పేదవాడు పెద్దదియగు తన కుటుంబమును పోషించుకొనలేకుండెను. రాబోవు సర్కారు వారి పరీక్షలో నుత్తీర్ణుడైన స్థిరమైన ఉద్యోగము లభించును. చోల్కరు పట్టుదల గల యువకుడు. పరీక్షకు శ్రద్ధగ చదివెను. పరీక్ష వ్రాయుటకు అన్ని విధముల సిద్ధముగ వుండెను.

ఆ సమయమున ఠాణా నివాసులు, కౌపీనేశ్వర ఆలయములో దాసగణు హరికథ చెప్పుటకును, సాయి మహిమను పాడుటకును ఏర్పాటు చేసిరి, హరికథలు వినుటకు వచ్చిన వారికి అనేక రుచులుండును. కొందరు హరిదాసు పాండిత్యమును, కథా పూర్వమున వారు చెప్పు వేదాంత విషయములు వినుటకు కొందరు వచ్చెదరు. కొందరు హరిదాసు గారి నటన, పాటలు, హాస్యము మరియు చమత్కారము, సంతసము కలుగుజేయును అసలు కథ వినుటకు కొందరు వచ్చెదరు. వచ్చిన వారిలో చాలా కొద్ది మందికి మాత్రమే భగవంతుని యందుగాని, యోగుల యందుగాని, ప్రేమ విశ్వాసములు కలుగును.

ఆ రోజు కథను వినుటకు వచ్చిన వారిలో చోల్కర్ యుండెను. అతడు దాసుగణు కీర్తనను అతి శ్రద్ధగ వినెను. బాబా దివ్యత్వమును, లీలలను విని వాని మనస్సు కరిగెను. వెంటనే అక్కడక్కడే మనస్సునందు బాబాను ధ్యానించి యిట్లు సంకల్పించుకొనెను. "బాబా, నేను పేదవాడను నా కుటుంబమునే నేను పోషించుకొనలేకున్నాను. మీ అనుగ్రహము చేత సర్కారు వారి పరీక్షలో నుత్తీర్ణుడై స్థిరమైన ఉద్యోగము లభించినచో నేను శిరిడీకి వచ్చెదను, నీ పాదములకు సాష్టాంగ నమస్కారము చేసెదను. నీ పేరున కలకండ పంచిపెట్టుదును"

చోల్కరు పరీక్షలో పాస్సయ్యెను. మ్రొక్కును చెల్లించుటకు ఆతురత పడుచుండెను. కావున సంసారమునకగు ఖర్చులను తగ్గించి కొంత పైకము మిగుల్చవలెనని నిశ్చయించుకొనెను. ఏమి చేసినను శిరిడి యాత్రచేయుటకు ఖర్చు పెట్టుకొనలేకుండెను. రోజులు దొర్లి పోవుచుండెను. ఎలాగైనను త్వరలో శిరిడీకి పోవలెనను పట్టుదలతో నుండెను. చివరకు తేనీటిలో వేయు చక్కెరను మాని, యా మిగిలిన ద్రవ్యమును దాచుటకు ప్రారంభించెను. ఆఖరికి, శిరిడి యాత్ర ఖర్చుకు కావలసినంత ద్రవ్యము సమకూరెను. చోల్కరు జోగ్‌నకు బంధువు కావున శిరిడీలో వసియించుటకు, జోగ్ గృహమునందు దిగెను.

ఇష్టమైన వస్తువును దాచి, కాపాడి అనుభవించుట, మానవుని ప్రకృతి నైజము. చోల్కరు తీపి తినుబండారములందు మక్కువ ఎక్కువ. మిగుల పేదవాడు కావున మనోహరమైన తినుబండారముల వైపు మనస్సును పోనివ్వలేదు. అందువలన చక్కెర వేసిన తేనీటిని యిష్టపడెను. వాస్తవముగ తీపి తేనీటిని త్రాగవలెనని యున్నను చోల్కర్, తేనీటిలో చక్కెర ఉపయోగించలేదు.

చోల్కర్ బాబా దర్శనమునకై ఆతురతతో వుండెను. అతనికి అనిత్యమగు, తేనీటిలోని తీపి కన్న బాబాను

దర్శించుటయే ముఖ్యముగానుండెను. పరిత్యాగము చేసి, చాలా ప్రయాసతో శిరిడి యాత్ర చేసెను. శిరిడీలో ద్వారకామాయికి వెళ్ళెను. ప్రశాంతతో కూడిన నెమ్మది మనస్సుతో బాబాను దర్శించి ఆయన పాదముల వద్ద ఒక కొబ్బరికాయను ఉంచెను. బాబాకు సాష్టాంగ నమస్కార మొనరించి ఆయన పాదధూళిలో పొరలెను. బాబా పేరుతో కలకండను పంచిపెట్టెను. బాబాను దర్శించిన తరువాత చోల్కర్ జోగ్ యింటికి పోవుటకు లేచి నిలువగ, బాబా జోగును పిలచి యిట్లనెను. "నీ యతిథికి టీ కప్పులో విరివిగా చక్కెర వేసి యిమ్ము".

దీనిని వినగానే చోల్కరునకు కండ్లు ఆనందబాష్పములచే నిండెను. మరల బాబా పాదముల పై బడెను. తరువాత బాబా "చోల్కరు, కలకండ నా దరి జేరినది మరియు నీ మ్రొక్కు చెల్లించబడినది. తేయాకు నీళ్లలో చక్కెర వుపయోగించక పోవుటయను రహస్య మనో నిశ్చయమును చక్కగా కనుగొన్నాను" యని పలికెను. బాబా చోల్కరును ఆశీర్వదించెను.

ఈ సంఘటనలోని నీతి

లోకములో మనకందరికి రెండు తీరుల వస్తువులున్నవి. దీని నుంచి మనము ఒకదానిని ఎంచుకొనవలెను. ఒకటి మంచిది అనగా "శ్రేయస్సు " రెండవది ప్రీతికరమయినది

అనగా "ప్రేయస్సు "మొదటిది (శ్రేయస్సు) కష్టమైనది కాని మంచిది. రెండవది "ప్రేయస్సు " తీపికరమైనది మరియు సులభమైనది. మొదటిది వేదాంత విషయములకు సంబంధించినది. రెండవది ప్రాపంచిక విషయములకు సంబంధించినది. సహజ సిద్ధముగ మనము రెండవ దానినే ఎంచుకొనెదము.

మనము తియ్యనైన ఐహిక జీవితమును యెన్నుకొనెదము. చాలా కఠిన పరీక్షలకు గురి అయ్యెదము. దీని ఫలితముగ మనము అనిశ్చయత్వములను ఎదుర్కొనెదము. జీవితమున ఈ స్థితిలో మనము ఆపదల యందు చిక్కికొనినామని తెలిసికొనెదము. కాని మనము ప్రయత్నముతో సద్గురుని ప్రార్థించిన యెడల, ఆయన కరుణ నిశ్చయముగ జవాబునిచ్చును. భక్తి మరియు మర్యాదల చిహ్నముగ తియ్యదనముతో కూడియున్న "ప్రేయస్సు" ను వదలి వైచి, ఆయన పాదముల చెంత శరణాగతి చెందవలెను. నిస్సందేహముగ మనము ఆయన కటాక్షమును పొందగలము. ప్రీతికరమైన తీపిదనమును వదలి పెట్టుట యందు మన పట్టుదలను నిర్ధారించినపుడు, తనకు తానే, ఆయన (అనగా సద్గురువు) యింకను యెక్కువగ కలుగజేయును. బాబా జోగుతో నీ యతిధికి టీ కప్పులో విరివిగ చక్కెర వేసి యిమ్ము

యని చెప్పెను. గదా. మనము భవసాగరములో మునగక, వెన్నెపూస వలె పైన తేలియుందుమని బాబాకు తెలియును.

బాబా చోల్కరుతో యిలా పలికెను "నా భౌతిక దేహము యిచట వున్నప్పటికి, సప్త సముద్రముల కవ్వల, మీరు చేయుచున్న పనులు నాకు తెలియును. మీరు ఎక్కడ వున్నప్పటికిని, నా ముందర భక్తితో మీ చేతులు చాపినచో వెంటనే రాత్రింబవళ్ళు, మీ చెంతనే యుండెదను. (శ్రీ సాయి సచ్ఛరిత్ర – అధ్యాయము – 15)

బాబా, యీ పలుకులను చోల్కరునకు చెప్పినప్పటికిని, ఈ నాటికి, అవి, ప్రతి భక్తునకు నిజమైనవి.

అధ్యాయము - 18

- నానా సాహిబ్ చందోర్కర్ మరియు తేనీరు

నిర్మలము మరియు సుందరము అయిన పద్మాలయ పర్వతము, తూర్పు ఖాండేషులో వున్న పచోరాయను వూరికి ఉత్తరమున, పదిమైళ్ల దూరములో వున్నది. గోవింద్ బువా యను గణపతి దేవుని భక్తుడు, తన ఇష్ట దైవమగు వినాయకునికి ప్రత్యేకించి, వొక సుందర మందిరమును, యీ పర్వతముపై, నిర్మించెను. దేవాలయ గోపురముపై సర్పము వలె చుట్టి చుట్టి

కూచిగా పైకి పోవు కొనగలిగిన శిఖరము వొక కిలో బరువుతో కూడిన బంగారముతో స్థాపించబడివున్నది. ఈ పర్వతమును యెక్కుటకు, మిక్కిలి శ్రమించి, వినాయక భగవానును దర్శించుటకు దగ్గర మరియు దూర ప్రాంతముల నుండి భక్తులు వచ్చెదరు.

పచోరా వూరికి దగ్గరగ వున్న ఒక జిల్లాకు, నానాసాహెబ్ చందోర్కరు (చి.ప 18.0) మమలతదారుడుగ నియమించ బడెను. ఒకసారి నానా చందోర్కరు పద్మాలయ పర్వతమున వున్న వినాయకుని దర్శించుట కోరికతో వెళ్లుటకు తీర్మానించెను. ప్రయాణ ఏర్పాటులకై, అక్కడ వున్న జిల్లా అధికారికి కబురు పంపెను. యాత్రకు బయలుదేరు రోజు, చందోర్కరు సమయానికి బయలుదేరెను. కాని రైలు నిలయమునకు చేరుటకు ఆలస్యమయ్యెను. అందువలన రైలు తప్పిపోయెను. అందువలన అతను మరియు అనుచరులు పచోరా చేరుటకు సాయంత్రమయ్యెను. గుఱ్ఱపు బండి టోంగోవాలా చందోర్కరుకై ఎదురుచూచి, అతని జాడ కనబడనందు వలన వెడలిపోయెను.

చందోర్కరు రైలు నిలయము నుంచి, మందిరానికి కాలి నడకన బయులు దేరెను. మాటలతో సులభము, చేతలతో కష్టమన్నట్లు, అడవి ద్వారా ఎక్కుటకు కష్టముతో కూడుకున్న ఎత్తైన మెట్లతో వున్న కఠినమైన దారిలో ప్రయాణము చేయవలసి

వచ్చెను. నానా చందోర్కరునకు, పర్వతము పైకి ఎక్కుట, ఎక్కువ దూరము నడచుట, అలవాటు లేదు అయినను బాబా నామస్మరణతో అలుక మరియు నిట్టూర్పుతో, నడకను సాగించెను. బాబా యొక్క కృప వలన అతను సంబాళించుకొనెను. నానాకు బాబాపై భక్తి అధికము. అందువలన అతను బాబాను మాత్రమే తలచుకొనుచుండెను. బాబా అచ్చట కనిపించెను. నానా, ప్రయాణ ప్రారంభము నుంచే బాబా నామమును పాడుచుండెను.

గోవింద్ బువా భక్తుల సౌకర్యములను గమనించుచుండెను. వారికి, తన మందిరము నుంచి, మధ్యాహ్నము, రాత్రి భోజన సదుపాయములు కల్పించుచుండెను. రాత్రి 10 గం.లకు మందిరమును, మూసివేసి, పర్వతమునకు క్రింద వున్న తన గ్రామమునకు వెడలుచుండెను. అనతి కాలములోనే నానాకు ఆకలి వేసెను. గోవింద్ బువా, తాము మందిరమునకు చేరుసరికి, రాత్రి అయినందు వలన యింటికి మరలిపోయి వుండునని నానాకు తెలియును. తరువాత నానా చందోర్కరు బాబాకు యిట్లు మ్రొక్కుకొనెను. "బాబా, ఈ రాత్రి సమయమున మాకు భోజనము లభించదని నాకు తెలియును. కాని నీవు ఒక పెద్ద డేగిసలో తేనీరు మాకు యిప్పించ్చిన మేము తృప్తి చెందెదము".

చివరకు నానా మందిరము చేరుకొనెను. గోవింద్ బువా "నానా వచ్చి చేరెను" అని బిగ్గరగా పలుకుటను విని, నానా ఆశ్చర్యమొందెను. గోవింద్ బువా చేతిలో డేగిసాలో వేడిగా వున్న తేనీరు వుండెను. గోవింద్ బువా తనకు, బాబా తంతి ద్వారా సందేశమును "నా, నానా చాలా దూరము నడిచి శ్రమతో వచ్చును. అతడు అలసటచెంది, ఆకలితో వుండును. అందువలన అతనికి డేగిసాలో తేనీరు తయారు చేసి వుంచుము.

ఇలా, యిచట, నానా యొక్క ఆధ్యాత్మికతను మాత్రమే గాక ఎదురుచూచు తేనీరును సమకూర్చి, భౌతిక వాంఛలను కూడ, సద్గురువు బాబా నెరవేర్చి కటాక్షించెను.

అధ్యాయము - 19

బాబా తన భక్తులకు ఆహారమునిచ్చి పోషించుట

బాబా ద్వారకామాయి ద్వారా వెళ్ళు వర్తకుల వద్ద, అనేకసార్లు అరటిపండ్లు, మామిడి పండ్లు మరియు వివిధములగు యితర పండ్లను కొనెడివారు. తన జేబులోనుంచి పైకము బయటకు తీసి, వర్తకులను పిలిచి, ఖరీదు చేయువారు ఆయన మార్గములు అగమ్య గోచరములు పండ్లను ఎంపిక చేసి, ధరను తగ్గించి, సామాన్యుల వలె వర్తకుల వద్ద

బేరమాడువారు. కాని పైకము యిచ్చునప్పుడు, బేరమాడిన ధరకన్న రెండింతలు లేక మూడింతలు యిచ్చువారు. బాబా తమ వద్ద పండ్లను కొనుట, తమ భవిష్యత్తుకు ఆశీర్వాదమని వర్తకులకు తెలియును మరియు బిగ్గరగ కేకలు వేయుచు వారు ద్వారకమాయి ద్వారా వెళ్ళటను అలవాటు చేసికొనిరి.

చాలాసార్లు, బాబా పండ్ల తునకలను, భక్తులకు పంచెడివారు. పిచ్చుకలు, తన పిల్లలకు ఆహారము పెట్టునట్లు వుండును. ఒక ప్రత్యేకమైన పద్ధతిలో బాబా దీనిని చేయుచుండెను. బాబా మామిడి పండును యొక విచిత్రమైన విధముగ అన్ని వైపుల నొక్కెడివారు. తినువారు ఆ పండును నోట బెట్టుకొని చప్పరించగానే రసమంతయు నోటిలోనికి బోయి, తొక్క, టెంక, మిగిలెడివి. అరటి పండ్లను వొలిచి, చిన్న ముక్కలుగ చేసి, భక్తుని చుబుకమును పట్టుకొని, తునకలను నోటిలో వుంచువారు. తన ఐదు వ్రేళ్లను నోటిలో వుంచి, దీనిని చేయువారు.

బాబా ఒకసారి డా. గావన్కరుకు (చి.ప. 19) యిలా చెప్పారు, "కుడిచెయ్యి " భగవంతుని చెయ్యి. బొటన వ్రేలు "భూమి "కి సంకేతము. చూపుడు వ్రేలు "సద్గురువు ". మధ్యవ్రేలు "బ్రహ్మ " ఉంగరపు వేలు "విష్ణు " చిటికెన వ్రేలు, "మహేశ్వరుడు "భోజనము చేయునపుడు పునరుద్ధరించుటకు

యితడు కారకుడు.

సామూహిక పారాయణమును "గోవింద" యనగా భగవానుడు "శ్రీ కృష్ణుని" నామమును పలుకుము. తరువాత ఐదు వ్రేళ్లకు నోటిలో వుంచి, ఆహారమును భుజించుటకు ప్రారంభింపుము. ఏదైన ఒక వ్రేలు నోటిలో వుంచకపోయినను, "గోవిందుడు " పడిపోవును. "

చూపుడు వ్రేలు "సద్గురువు " నకు సంకేతము యను, బాబా అభిప్రాయమును ఆధారముగ చేసికొని, ఆయన ఉపదేశమును పరిశీలింపనగును. చూపుడు వ్రేలు దిక్కువేలు త్రోవను / మార్గమును చూపించును. సద్గురువు యెల్లప్పుడు, తన బిడ్డలకు సరియైన మార్గమును, ఇహ పరజీవితములు రెండింటిలోను, చూపించును. ముఖ్యముగ "లోపలి ప్రయాణము / లోన జూచుట" అనగా ఆధ్యాత్మిక జీవితమునకు దారి చూపును. "తక్కిన మూడు వ్రేళ్లు త్రిమూర్తులను సూచించును. వాటికి మిక్కిలి మర్యాద చూపవలెను. దీని అంతరార్థమును యిలా మనము ఊహించుకొనవచ్చును. అనగా "ఆత్మ " "చైతన్యము " "పరబ్రహ్మము " యివియే "సృష్టి " "స్థితి " "లయ " కారకులని తెలిసికొనిన మాత్రముననే అంతరాత్మకు లేక లోపల దృష్టి సారించుటకు వీలగునని బాబా

మనకు దారి చూపుచున్నారు. బొటన వేలు భూమికి చెందును. అదియే ఆహారమునకు మూలము, జీవాత్మకు ఆధారము.

పైన సూచించిన విశదీకరణలను ఒకటిగ చేర్చి చూచినచో బాబా బోధించిన "ఐదు వ్రేళ్ళ" తత్త్వము బోధపడును. ఐదు వ్రేళ్లు నోటిలో ఒకటిగ చేర్చి వుంచక పోయినచో "గోవిందుడు " పడిపోవును. అనగా గోవిందుడే ఆహారము లేనిచో జీవాత్మపడిపోవును.

శ్రీ మద్భగవత గీతలో, 3వ అధ్యాయమున, 14/15 శ్లోకములలో యిలా చెప్పబడియున్నది. "వర్షము కురిసి పైరు పెరుగుతుంది. ఆహార ధాన్యములు లభించును. అన్ని జీవులు వాటి ఆధారముననే జీవించును. యజ్ఞము వలన వర్షము కురియును. విధింపబడిన ధర్మములను అనుసరించి యజ్ఞ యాగాదులు నిర్వర్తించబడును.

విధింపబిడిన కర్మలకు మూలము బ్రహ్మయని తెలిసికొనవలెను. అక్షయ్యమైన, అవినాశము, అనంతము నగు భగవంతుని దివ్య స్వరూపము నుండి బ్రాహ్మ ఉద్భవించును. దీని ఫలితముగా త్యాగ కర్మలలో అంతట వ్యాపించి యున్న అనంతమైన మహత్వము శాశ్వతముగ నిలిచియుండును.

"అన్నము " లేక ఆహారము పరబ్రహ్మయని అర్థము చేసికొనవలెను. ఎవరు దానిని క్రింద పడునట్లు చేయరాదు. క్రింద పడుట, గోవిందుడు క్రిందపడుట వంటిది అనగా జీవాత్మ క్రిందపడుటకు సాంకేతికము. జీవాత్మ క్రిందపడుట అనగా మనము భవసాగర బురదలో చిక్కుకొనుట యని యర్ధము. ఆ విధముగ ఒక వ్యక్తి యొక్క పతనమునకు కారణమగును.

అధ్యాయము ౨౦

జ్యోతింద్ర తర్కడు మరియు కరుబూజా పండ్లు (watermelons)

జ్యోతింద్ర తార్కడ్ (చి.ప. 20) తన వేసవి సెలవులలో శిరిడి వచ్చెను. మధ్యాహ్నము ద్వారకామాయికి వెళ్లెను. తన దగ్గర కూర్చోమని బాబా చెప్పెను. ఎండ వేడిమి చాలా ఎక్కువగ వుండెను. భక్తులు బాబాను సేవించుటకు వచ్చిరి. అప్పుడు ఒక వర్తకుడు బుట్టలో కరుబూజ పండ్లను (దర్భూస్) తీసికొని వచ్చెను. బాబా మొత్తము పండ్లను కొనెను. (ఖరీదు చేసెను). ఒక పండును కోసి భక్తులకు పంచెను. కాని జ్యోతింద్రకు ఒక ముక్క కూడ యివ్వలేదు.

ఆ సమయమున చక్కగ ముస్తాబైన ఒక వ్యక్తి, యిద్దరు పనివాండ్రతో, ద్వారకామాయికి వచ్చెను. అతను ముదిరిన చక్కెర వ్యాధితో బాధపడుచుండెను. రోగ నివారణకై బాబాను దర్శింపుమని కొందరు చెప్పగా, ద్వారకామాయికి వచ్చెను. బాబా కరుబూజు పండ్ల ముక్కను ఒకదానిని తీసికొనెను. గుజ్జును వేరు చేసి, తొక్కను తినుటకై ఆ వ్యక్తి కిచ్చెను. అతను బాబా చర్యకు నొచ్చుకొని తొక్కను తినుటకు, నేను ఆవునో లేక మేకనో గాను అని పలుకుచు హుటా హుటీన వెడలి పోయెను. ఇలాగు అతడు రోగము నుండి శాశ్వత విముక్తిని పొందుటకు సందర్భమును జారవిడిచెను.

బాబా జ్యోతింద్ర వైపు తిరిగి "బావు నీవు తొక్కను తినుము ఆ వ్యక్తి దీనిని తినుట హానికరమని తలచుచున్నాడు" యని పలికెను. జ్యోతింద్ర వెంటనే ఆ తొక్కను తినెను. అది అతి మధురముగ నుండుటను చూచి ఆశ్చర్యపడెను. అది అరటిపండు గుజ్జు కన్న మెత్తగ వుండెను. తాను యింతవరకు యిటువంటి రుచిని చూడలేదు. జ్యోతింద్ర తాను 72 సం.న మరణించునంతవరకు, చక్కెర వ్యాధితో బాధపడలేదు. జ్యోతింద్ర చిరుప్రాయము నుండి బాబా ఆచ్ఛాదనములో వుండినది, అతని అదృష్టమే. ఈ క్రింద వివరింపబడిన "లీల", బాబా తన భక్తులకు లేక బిడ్డలను ఎలా రక్షించెనో

తెలియజేయును. దాసగణు పదవి విరమించిన పోలీసు కానిస్టేబులు. బాబా కృపవలన గొప్ప కీర్తనాకారుడయ్యెను. శ్రీ సాయి సచ్చరిత్ర 15వ అధ్యాయములో "నారదీయ కీర్తన పద్ధతి" యను విభాగము దాసగణు యొక్క యీ మార్పును సూచించును. బాబా, దాసగణు ముస్తాబును చూచి అదమాయించెను. కావలసినది నిర్మల హృదయము మరియు అగాధమైన భక్తి యని చెప్పెను.

ఒకసారి జ్యోతింద్ర మరియు అతని తల్లి ద్వారకామాయిలో కూర్చొనియుండిరి. దాసగణు, బాబా ఆశీర్వాదము మరియు అనుమతి పొందుటకై వచ్చెను. అతను దగ్గరలో వున్న ఒక గ్రామములో కీర్తనలు చేయుటకై పోవుచుండెను. బాబా దాసగణుకు అనుమతినిచ్చి, జ్యోతింద్ర వైపు తిరిగి "భావు, తల్లిని తీసికొని, ఈ పర్యనటలో దాసగణు వెంట వెళ్లుము" యని చెప్పెను. అచ్చెరవునొంది, సంతోషముతో బాబాకు నమస్కరించి, వారిరువురు దాసగణును వెంబడించిరి.

దాసగణును ఆహ్వానించిన భక్తుడు అన్ని యేర్పాటులను చేసెను. దాసగణు ఎల్లప్పుడు, బాబా చిత్ర పటమును, బల్లపై వుంచి, పుష్పహారము వేసి, తరువాతనే, కీర్తన ప్రారంభించు చుండెను.

దాసగణు సంగీతమును వినుటకు, శీఘ్రముగానే,

చాలామంది జనులు గుమిగూడిరి. ఇంచుమించు, ఒక గంట తర్వాత ఒక అలజడి కలిగెను. 8 నుండి 10 బిల్లులు లోపలికి వచ్చిరి. వారు శవమున మోసుకొని స్మశానమునకు వెళ్లుచుండిరి. భిల్లనాయకుడు, దాసగణు వద్దకు వెళ్లి మోతలన్నింటికి ఆపుమని ఆదేశము జారీచేసెను. దాసగణు నెమ్మదిగ భగవంతుని గుణములను కీర్తించుచున్నానని చెప్పెను. భిల్ల నాయకుడు యిదంతయు వెర్రితనముయని చెప్పెను. బాబా చిత్రపటమును చూసి "యిది యెవరు" యని యడిగెను. దాసగణు, ఆ సమయమున లేచి, శిరిడి సాయిబాబాను గూర్చి అద్భుతముగ వర్ణించెను. భిల్ల నాయకుడు "బాబాలు మరియు సాధువులు వంచకులు మరియ దుష్టులు" యని తూలనాడెను. వెంటనే దాసగణు "మా బాబా భగవంతులలో సజీవ భగవంతుడు" అని జవాబిచ్చెను. నీవు, ఆయన దయను, ప్రేమను మరియు శక్తిని చూచిననేగాని నమ్మవు.

భిల్ల నాయకుడు దాసగణుతో పంతము పలికెను, " మా బంధువు యిప్పుడే మరణించెను. మేము అతనిని స్మశానమునకు గొని పోవుచున్నాము. నీ యొక్క బాబా శక్తివంతుడైనచో, మరణించిన మా బంధువును సజీవునిగా చేయును. ఇలా జరగనిచో, మేము మీ ముగ్గురి ప్రాణములను తీసెదము. ఒప్పుకుంటావా? దాసగణు నెమ్మదిగ, అతనిని కూర్చోమని

చెప్పి, శాంతముగ కొంత తడవు ఆగమనెను. తరువాత వారందరు మృత శరీరమునకు ప్రక్కన కూర్చొనిరి.

దాసగణు, జ్యోతింద్ర మరియు యతని తల్లివైపు తిరిగి ఆశ్చర్యకరముగ "నేను వానికి సాయి మాత హామి యిచ్చాను. ఇప్పుడు యేమి చేయాలి" యని పలికెను. ఏ సంశయము లేకుండ, జ్యోతింద్ర, యిలా పలికెను, "మహారాజ్ మనము బాబాను శరణు జొచ్చెదము.. మీరు యిప్పుడే యీ పాటను గానము చేయుడు" సాయి రహమ్ నజర్ కర్ నా, బచ్చోంకా పాలన్ కరునా" దాసగణుచే రచింపబడిన ఈ హారతిని, కాకడహారతిలో పాడెదరు. దీని యర్థము" సాయి మమ్ములను దయతో చూడుము మరియు నీ బిడ్డలను కాపాడుము (పరిపాలించుము) తరువాత వారు బాబాకు నమస్కరించి, భారమును ఆయన పై వుంచిరి. దాసగణు మిక్కిలి ప్రేమతో, భక్తి శ్రద్ధలతో, తన బిడ్డలను రక్షింపుమని బ్రతిమాలుచు పాడెను. శీఘ్రముగ దాసగణు ఆవేశముతో నృత్యము వేయుచు, భక్తిలో మునిగి పోయెను.

జ్యోతింద్ర, మృతదేహమును మరియు బాబాను చూచుచుండెను. ఇంచుమించు, ఒక గంట తరువాత బాబా లీల వికసించుకొనసాగెను. మరణించిన వ్యక్తి, పైన (శవము పై) కప్పిన బట్టలో కదలాడసాగెను. తనను కట్టిన దారములను

తెంపుకొనెను. శవ వాహనము పై కూర్చొని, భజన తాళములకు అనుగుణముగ చప్పట్లు చరచచు, కీర్తనలో పాల్గొనెను. అతను దాసగణు వద్దకు వెళ్ళి చేతులు మోడ్చి, భజనను ఆపమనెను. బాబా ఆ ముగ్గురి ప్రాణములను, మృతుని, అమృతునిగా చేసి, కాపాడెను.

భిల్లులు, దాసగణు వద్దకు వెళ్ళి శిరిడీకి వెళ్లి, బాబాను దర్శించెదమని ప్రతిజ్ఞ చేసిరి.

అధ్యాయము - 21

రేగే మరియు అరటిపండ్లు

రేగే (చి.ప. 2.1.0) మరియు బాబా మిక్కిలి అగాధమైన ఋణానుబంధము కలిగియుండిరి. చాలా చిరుప్రాయముననే, రేగే బాబా దర్శనమునకు వచ్చెను. అతని శిరిడి పర్యటనలో ఒకసారి, బాబాతో ద్వారకామాయిలో కూర్చొనియుండెను. ఒక భక్తుడు అప్పుడు ఎరుపు తోలు గల అరటి పండ్లను, విశేషమైన రకమునకు చెందిన వాటిని తెచ్చెను. వాటిపై యెక్కువ ప్రియము గల రేగే, వాటిని చూడగానే చాలా సంతోషించెను. బాబా వాటిని అందరికి పంచెదరని రేగేకు తెలియును. తనకు ఒక అరటిపండు దొరుకును (లభించును). నిజముగ,

ఆహ్లాదకరమగు ఎరుపు తోట తనను ఆకర్షించెను.

బాబా, రేగే తలపులను చదివెను. అరటి పండ్ల తొక్కలను వొలిచి, గుజ్జును మిగిలిన భక్తులందరికి పంచెను. రేగేకు యివ్వలేదు తరువాత ఎరుపు తొక్కను రేగేకు యిచ్చెను. "తినుము, తినుము" యని చెప్పెను బాబాకు తనపై మిక్కలి ప్రేమ గలదని మరియు ఈ బాబా చర్య ఏదో పాఠము నేర్చుకొనుటకు యని రేగేకు తెలియును. తోలును ఎద్దు వలె గుటుక్కున మ్రింగెను. బాబా యింకను రెండు తొక్కలను యిచ్చెను. వాటిని కూడ యిష్టముగ మ్రింగెను. తరువాత, బాబా "అరే, నేను నీకు ఒక అరటిపండును యివ్వలేదు, ఇవిగో తీసికొనుము" యని పలికెను.

బాబా అరటిపండును వొలిచి, రేగే నోటి వద్ద వుంచెను. రేగే కొంచెము ముక్కను కొరికెను తరువాత బాబా దాని నుంచి ఒక ముక్కను కొరికెను. ఇరువురు అరటిపండు తినుటను పూర్తి చేసిరి. రేగే బాబా ఉచ్ఛిష్టమును తినుటలో మిక్కిలి సంతసించెను. పై మెరుగులకు ఆకర్షింపబడరాదను పాఠమును తనకు బాబా బోధించెనని, రేగే తెలిసికొనెను.

అధ్యాయము - 22
అనురాగమును వర్షించుటలో బాబా అవలంబించు విశిష్ట మార్గము

బాబా పిల్లలతో, ఆటలాడుచుండును. అది సహజ సిద్ధము. కాని, ఆశ్చర్యకరముగ, యెదిగిన వ్యక్తి. తాత్యాకోతే పాటీలుతో, బాబా కొంత చేష్టలాడెను. "బాబా వాణి"లో ఈక్రింద వివరములు తెలుపబడియున్నవి.

బాబా మరియు తాత్యా (చి.ప.20) అగాధమగు ఋణానుబంధములు కలిగియుండిరి. ఒకరిపైన నొకరు, గాఢమైన, లోతైన అనురాగము కలిగియుండిరి. ఈ అఖిల జగత్తును సృష్టించిన పరమాత్మ తాత్యా కొరకు నృత్యము సలుపును. మధ్యాహ్నము, మశీదులో యెవరు లేనపుడు, బాబా తాత్యా కొరకు అతని నగవును వినుటకై నాట్యము చేయును. తాత్యా తన చేతులను బాబా పిరుదలపై వుంచి పైకి యెత్తును. "అరే కోత్యా, నేను పడిపోవుదును. జాగ్రత్త, నీ కండరము బెణికిపోగలదు," అని హెచ్చరించును. బాబా... అలా ఏమి జరుగలేదు. ఈ జగత్తును సృష్టించిన భగవంతుడు ఎలా పడిపోగలడు.

దురదృష్టవశాత్తు, తాత్యాను గురించిన విషయము

ఎక్కువగా తెలియలేదు. కాని కొన్ని ముచ్చటైన సంగతులు యివ్వబడియున్నవి. అతని తల్లి బయిజబాయి గణపత్ కోతే (చి.ప.22-1) బాబాకు ఆహారము నిడిన మొదటి భక్తురాలు. క్రిందటి జన్మలో ఆమె తన సహోదరి యని బాబా చెప్పెను. తన తల్లి బాబా సామాన్య అవసరములను తీర్చుటలో శ్రద్ధ వహించుటను చిరు ప్రాయము నుండియే గమనించెను. తాత్యా బాబా కంటె చాలా చిన్న వయస్కుడు. తాత్యా బాబాను తన యందు ప్రేమ గల మేనమామగ యెంచెను. తాత్యా 5-6 యేండ్ల ప్రాయము నుంచే బాబాకు చేరువయ్యెను. బాబా తాత్యా దగ్గర లేకున్న పనులేమియు చేసెడి వారు గారు. తాత్యానే, బాబాను ద్వారకామాయి నుండి చావడికి తీసుకొని వచ్చును. తాత్యా వచ్చుటకు ఆలస్యమయినను బాబా కాచుకొని యుండును. బాబా చంకలో చేయి వేసి, తాత్యా బాబాను నిలబెట్టును. తరువాత, తాత్యా "మామా, యిప్పుడు మనము వెళ్లుదము" యని చెప్పిన తరువాతనే బాబా బయలుదేరును. తాత్యా తనను పిలిచుకొని వెళ్ళుటకు వచ్చిన తరువాతనే బాబా, చావడి ఊరేగింపుకు బయలుదేరును. బాబా చిలుమును వెలిగించు గౌరవము తాత్యాకే వుండెను. ఇంకను మొదట చిలుమును పీల్చును. తరువాత బాబా చిలుమును పీల్చును. ఇరువురు చేరి చిలుమును పీల్చుట ముగించెదరు.

బాబా కోపావేశముతో వుండునప్పుడు భక్తుడు తాత్యాయే ఆయన కోపమును చల్లార్చును. తాత్యా అనేకసార్లు బాబాతో తగవులాడి, చావడికి వెళ్లి చిఱుచిఱులాడుచు వుండును. బాబా, తాత్యా తన సమీపమున లేడను భావనను భరింపలేరు. కొంత సేపు అయిన తరువాత, ఎవరైన భక్తుని తాత్యాను పిలుచుకొని వచ్చుటకు పంపును. తాత్యా ఆ సమయమున యింకను రుసరుసలాడుచు, తనను ఒంటరిగ వదలివేయుమని చెప్పును. మరల మరల తాత్యాను పిలుచుకొని వచ్చుటకు ఎవరినైనను పంపును. అప్పుడు తాత్యా మరలి వచ్చును. ఇద్దరు సంతసించెడివారు. ఎక్కువసార్లు ఇద్దరు చిన్న పిల్లల వలె కోపగించుకొనువారు. దీక్షితు యిరువురిని సమాధానపరచును.

ఇద్దరు కుస్తీలు పట్టుటను యిష్టపడెడివారు. తాత్యా, కుస్తీలు పట్టు వారిని శిరిడీకి ఆహ్వానించుచుండెను. పోటీలను నిర్వహించుచుండెను. గెలుపొందిన వారలకు బాబా తగిన పైకమును బహుకరించువారు. తాత్యా గారడి వాండ్ర ప్రదర్శనలు ఏర్పాటు చేసి, శిరిడీ ప్రజలకు సంతసము కలిగించెను. భగవంతుని స్తుతియించు కీర్తనలను, హరికథలను, భక్తి పాటలను కూడ ఏర్పాటు చేసెను. సాంప్రదాయక పురాతన దేవాలయములను మరమ్మత్తు గావించి, చెప్పదగిన మంచి కార్యములను తాత్యా చేసెను. తన

దగ్గర వున్న పైకమును ధారాళముగ ఖర్చుపెట్టి, గణపతి, శని మరియు మహా దేవుని ఆలయమును పునర్నిర్మాణము గావించెను. స్థానిక దైవము, మారుతి ఆలయమును నిర్మించుటకు కూడా కారకుడయ్యెను. దురదృష్టవశాత్తు ఈ సాంప్రదాయక ఆలయములు, పడగొట్టబడి, వాటి స్థానములో నూతన దేవాలయములు నిర్మింపబడినవి. ఇది తాత్యా లేత హృదయమును గాయపరచెను. 2009 సం.ము చివరన మారుతీ దేవాలయము పడగొట్టబడెను మరియు నూతన మందిరము నిర్మించుచున్నారు.

తాత్యా చాలా ఎకరములు పొలములకు యజమాని. అతని వృత్తి వ్యవసాయము అతను వృత్తిలో చాలా న్యాయముగ వుండెను. గ్రామస్థులు తాత్యాను మర్యాదతో చూచువారు. తమ, సమస్యలను, వివాదములను, తాత్యా వద్దకు తెచ్చేడివారు. అతని నిర్ణయములను పాటించువారు అలాగు "పాటీలు " యను బిరుదు తాత్యాకు చక్కగ అమరెను. బూటి వాడాలో బాబా శరీరమును సమాధి చేయు కార్యము తాత్యాతో సంప్రదించిన తరువాతనే జరిగెను. ఆ సమయమున తాత్యా చాలా అనారోగ్యముగ వుండెను. అయినను రామచంద్ర దాదా, తాత్యా నిర్ణయమునకు అంగీకారము తెలుపునంత వరకు వేచి యుండెను.

తాత్యాకు ముగ్గురు భార్యలు వున్నప్పటికి, సంతానము కలుగలేదు, ఒకరోజు బాబా, తాత్యా మొదటి భార్య రంభాను పిలిచారు. ధుని దగ్గర ఆమెను కూర్చుండబెట్టి, చీర కొంగులో రెండు యిటుకలు, ఊదిని వుంచి ఆశీర్వదించారు. తరువాత ఆమెకు కుమారుడు జన్మించాడు. బాజీరావు యని పేరు పెట్టారు. తాత్యా కుటుంబము, బాయిజా మాత, మరుజన్మమే, ఈ మగ శిశువు యని నమ్మిక వుంచారు. అలాగు బాబా, బాయిజా మాతాకు "తాత్యాకు సంతతి నిచ్చెదనను" వాగ్దానమును నిలబెట్టుకున్నారు. బాబా అతనికి సంపదలను కూడ యిచ్చారు. వాటిని తెలివిగా ఉపయెగించుకున్నారు.

పితృ పక్షము వచ్చు నెలలో పూర్వీకుల గౌరవార్ధము విందు చేసెడి అలవాటు గలదు. ఒకసారి తాత్యా కుటుంబీకులు అలాగు విందు చేసిరి. బాయిజా మాతా, ఆహ్వానించిన బ్రాహ్మణులను మరియు చాలా అతిథులను, గమనించుట యందు నిమగ్నురాలై యుండెను. అందువలన పళ్లెములో బాబాకు ఆహారము పంపుటను మరచిపోయెను. తన తప్పును, సాయంత్రం 4.00 గం.లకే తెలుసుకొనెను. అయినను, ఆ సమయమున, వట్టి పిండితో చేసిన రొట్టెను, వండిన కూర పదార్థములను పళ్లెములో వుంచి, చిన్న పిల్ల ద్వారా బాబాకు పంపెను. కాని బాబా, తనకు కాడి (మజ్జిగ తో తయారు చేసిన

శాకము ధాన్యముల పిండి) తినవలెనని వున్నది, కావున పళ్లెమును తిరిగి పంపెను. బాబా యిలా చెప్పెను" పొయ్యికి ప్రక్కన కుండలో కాడి వున్నది. మాయితో దానిని నాకు పంపుమని చెప్పుము. " బాయిజామాయి దీనిని విని ఆశ్చర్యముతో వటింటికి వెళ్లెను. కుండలో వేడిగ పొంగి వచ్చుచున్న కాడిని చూచెను. ఆమె సంతసమునుకు అంతులేదు. బాబాకు కాడి పంపనందుకు విచారము నొందెను. తాను చేయుచున్న పనులన్నింటిని వదలివైచెను. ఒక పళ్లెములో ఆహారము వుంచి, గిన్నెను కాడిని ద్వారకామాయికి తీసికొని వెళ్ళెను. ప్రేమ గల తల్లి వలె బాబా కడుపు నిండ ఆహారము భుజించుటను గమనించి, యింటికి తిరిగి వెళ్లెను.

బాబా వట్టి యన్నము యిష్ట పడలేదు. కిచిడి మరియు కాడి, ఆయనకు యిష్టము. ఈ ఉదాహరణను వలన మనకు బాబా, మసాలా దినుసులతో కూడిన ఆహారము కన్న, సాధారణ ఆహారమునే భుజించవలెనని భోధించెను మరియు అవి సులభముగ జీర్ణమగును. శరీరమునకు చల్లదనము కలుగజేయును.

బాబాకు చక్కెర పొంగలి కూడ యిష్టము. అన్నదానము చేయినప్పుడు బాబా దీనిని అనేక సార్లు తయారుచేసెను.

పులావు కూడా వండెడివారు (మసాలా మరియు కూరగాయలతో).

బాబా సాధారమముగ జొన్న రొట్టెపిండిని, కొంచెము పాలతో సేవించువారు. తాత్యా, తన యింటిలో కావలసినంత జొన్న పిండి నిలువ వుండునట్లు చూచుకొనును. ఒకసారి జొన్నలకు కరువు వచ్చెను. అప్పుడు వాటిని నాగపూరు నుండి తాత్యా తెప్పించెను. ఇది తాత్యాకు బాబా పై గల ప్రేమకు దృష్టాంతము దెలుపును.

ఒకసారి, తాత్యా పండరీపురమునకు, ఏకాదశి రోజున వెళ్లుటకు యిష్టపడెను. బాబా సమ్మతము కోరెను. కాని బాబా అంగీకరింపలేదు. అయినను తాత్యా బయలుదేరెను. శిరిడీకి దగ్గర వున్న సావుల్ విహిర్ గ్రామమును చేరెను. అపుడు గుఱ్ఱము కళ్లెము చిక్కుపడెను. అందులో తాత్యా చిక్కి మెడ చుట్టు జారు ముడి పడెను. ద్వారకామాయిలో బాబా బిగ్గరగ కేకలు వేయసాగెను. "నా తాత్యా ఉచ్చులో బిగించుకు పోతున్నాడు." నిజముగ తాత్యాకు పెద్ద దెబ్బలేమి తగులలేదు. బాబా తొందరగ కొందరు భక్తులను తాత్యాను పిలుచుకొని వచ్చుటకు పంపెను. తాత్యా పాఠము నేర్చుకొనెను. పండరీపురము అప్పుడు వెళ్లలేదు.

తాత్యా కుటుంబీకులు శీరిడిలో నివసించుచున్నారు. వారి జీవితములను సఫలముగ గడుపుచున్నారు. వారు బాబా యిచ్చిన రెండు పొట్లములను మరియు రెండు నాణెములను పదిలముగ వుంచుకొనియున్నారు. (పరిచయము: తాత్యా కుటీంబుకుడు, మంగ్ల కోతే పాటీలు, చెప్పిన విధముగ)

అధ్యాయము - 23

బాబాకు తన భక్తుల యందు ప్రేమ మరియు సంరక్షణ

బాబా తన భక్తులపై వివిధ రీతులుగ ప్రేమ వర్షమును కురిపించియున్నారు. శ్రీ సాయి సచ్చరిత్ర విశదముగ ఈ లీలను వర్ణించియున్నది. శ్రీ సాయి సచ్చరిత్రలో 7వ అధ్యాయమున, బాబా మండుధునిలో చెయ్యిని దూర్చి కొమ్మరి శిశువు అసువులు గాచిన, లీల చెప్పబడియున్నది. అదే అధ్యాయములో, బాబా ప్లేగు పొక్కులను తనపైకి తీసికొనిన అద్భుత లీల వర్ణింపబడియున్నది. కాని మనస్సునకే వెఱపు కలిగించు లీల అనగా బాబా తాత్యాను నిలిపి, తాను దేహత్యాగము చేయుటను 41వ అధ్యాయమున విపులముగ వివరింపబడియున్నది.

బాబా ద్వారకామాయిలో కూర్చొని యుండియే,

దుస్సంఘటనలను తప్పించి (ఆపి) యున్నారు. భక్తుల దుఃఖములను తొలగించి యున్నారు మరియు వారి కోరికలను తీర్చియున్నారు. అందులో కొన్ని లీలు ఈక్రింద యివ్వబడియున్నవి.

కాప్టను జహంగీరు, ఎఫ్.దారువాలా

రష్యా-జపాన్ యుద్ధము 1905 సం.న కాప్టన్ జహంగీరు దారువాలా, సముద్రమున, అతిని యుద్ధ నౌకలతో వుండెను. మూడు నౌకలు తప్ప, మిగిలినవన్ని, శత్రువులచే దెబ్బ తీయబడినదని, భీతి కలుగునట్లు, అతనికి తెలియవచ్చెను. నౌకలు, వేగముగ మునిగిపోవుచున్నవి. శీఘ్రముగ, ఈ మూడు నౌకలు కూడ ప్రయాణీకులతో నౌక సిబ్బందులతో మునిగిపోవును. అతను మంచి నావికాధికారి కావున మిగిలిన మూడు నౌకలను, పడవల సహాయముతో రక్షింపవచ్చునని నమ్మకముతో వుండెను.

అతను ఎల్లప్పుడు బాబా ఛాయచిత్రమును, తన జేబులో వుంచుకొనును. వెంటనే బయటకు తీసి, మనఃపూర్వకముగ, బాబాను తన రక్షణకు రమ్మని ప్రార్థించెను. అతను ప్రార్థించు ఆ సమయముననే, ద్వారకామాయిలో కూర్చుని వున్న బాబా "హక్ హక్"యని బిగ్గరగ కేకలు వేసెను. బాబాను చుట్టియున్న

భక్తులు, తటాలున, బాబా శిరము నుంచి పాదముల వరకు పూర్తిగ తడిసిపోయి వుండుటను ఆశ్చర్యముతో గమనించిరి. నీరు వరదలుగ ప్రవహించెను. శీఘ్రముగ ద్వారకామాయి నీరు నిండిన సముద్రము వలె కనిపించెను. అక్కడ వుండిన భక్తులు పెక్కు బొక్కెనలతో, ఒక గంటసేపు, ద్వారాకామాయి నుండి నీటిని బయటకు పారబోసిరి. బాబాకు పొడిగా వున్న ఒక కఫనీని, ధరించుటకు యిచ్చిరి.

బాబా తాను తడియుటకు కారణము చెప్పక ఊరుకుండెను. బాబాకు దగ్గర కూర్చున్న భక్తుడొకడు, నీటిని తీర్థముగ యెంచి పుచ్చుకొనెను. ఎందులకనగ జలము బాబా వద్ద నుండి వచ్చెను. జలము మిక్కిలి ఉప్పగ వుండుటను గమనించి అచ్చెరు వొందెను. అలా ఉప్పగ వుండుట ఎందులకో యని ఆశ్చర్యమునొందెను. కాని శాంతముగ నుండెను. అదే సమయమున, సముద్రములో నావికాధికారి (కాప్టన్) దారువాలా, బాబాను ప్రత్యక్షముగ, తన నౌకలను, లాగి సురక్షితముగ చేర్చుటను చూచెను.

మూడు రోజుల తరువాత, దారువాలా పంపిన తంతి, బాబాకు అందెను. బాబా రక్షించినదానికి కృతజ్ఞత తెలిపెను. తాను, మరలి వచ్చిన వెంటనే, శిరిడీకి వచ్చి, బాబా పాదములపై

బడెను. కండ్లలో నీరు నిండగ కృతజ్ఞతతో మరల బాబాకు వందనము చేసెను. బాబా దయార్ద్ర హృదయమును కొనియాడెను మరియు తన ప్రార్థనను మన్నించి తన సిబ్బందిని, ప్రయాణీకులను, కాపాడినందులకు బాబాకు కృతజ్ఞతను వెలిబుచ్చెను.

కాప్టన్ దారువాలా బాబాకు కూర్చు భక్తుడు. బాబా విషయములందు ఎక్కువ శ్రద్ధ తీసికొనెను. బాబాకు కృతజ్ఞతకు సంకేతముగ, సభా మంటపము మరమ్మత్తులకై, రూ.2200.00 లు రెండు వాయిదాలలో విరాళముగ యిచ్చెను.

"నా దేహము నిచ్చట నున్నప్పటికి, సప్త సముద్రముల కవ్వల మీరు చేయుచున్న పనులు నాకు తెలియును" యని బాబా చెప్పియున్నారు.

ఈ, పైన, చెప్పిన సంఘటనలో, బాబా ప్రత్యక్షముగ తన భక్తుని రక్షణకై, సప్త సముద్రములను దాటి వెడలియున్నారు.

అధ్యాయము - 24

అబ్దుల్ కరిమ్ రంగారి

అబ్దుల్, తన భార్య గొంతుక పెద్దగ వాచి, నొప్పితో మిక్కిలి బాధపడుచుండుటచే, శిరిడీ వచ్చెను. వారు ద్వారకామాయికి వెళ్లిరి. బాబా, అతని భార్యను మూలస్థానమునకు రమ్మని పిలిచెను. వారిరువురు బాబా వద్దకు వెళ్లిరి. భార్య బాబా పాదములకు నమస్కరించెను. బాబా, ఆమె శిరమును స్పృశించి, "భగవంతుడు మేలు చేయును" యని పలికెను. ఆ క్షణముననే, వాపు మరియు నొప్పి తగ్గు ముఖము పట్టెను. అబ్దుల్, శిరిడీకి, నమ్మకముతో గాకుండ, వేరేదో నెపముతో వచ్చెను. శిరిడీకి వెళ్లు కారణము నెఱవేరినది. అతను బాబాకు 1 ¼ రూపాయి దక్షిణ యిచ్చెను. బాబా అనుమతి లేకుండానే శిరిడి విడిచెను.

అబ్దుల్, అతని భార్య మరియు చిరుప్రాయపు శిశువు గుఱ్ఱపు బండిలో బయలుదేరిరి. రాత్రి 11 గం.లు సమయమున టాంగా విఱిగిపోయెను. వారు నిర్మానుష్యమైన దారిలో, చల్లని వాతావరణములో, ఆకలితో, నిలుచుండిపోయిరి. సహాయమునకు ఎవరు కనిపించలేదు. వారు నడవసాగిరి. కాని ప్రక్క గ్రామమును కూడ చేరుకోలేమని గ్రహించిరి.

బాబా యొక్క ప్రేమ తను నమ్మిన వారలకు మాత్రము పరిమితము గాదు. బాబా యొక్క దయార్ద్ర హృదయము నమ్మకమును పెంచును. అందువలన కరుణాపూరితుడగు బాబా, వారలను శిరిడీకి పిలిచికొను వచ్చుటకు, గుఱ్ఱపు బండిని పంపెను. గుఱ్ఱపు బండి తోలువాడు "ఠాణావాలా, ఠాణావాలా" యని కేకలు వేయుచు అబ్దుల్ ను సమీపించెను. అబ్దుల్ ఠాణా నివాసి. నిట్టూర్పు విడుచుచు, అబ్దుల్ తానే ఠాణావాసి యని చెప్పెను. బండివాడు అబ్దుల్‌తో "మీరు నిర్మానుష్యమైన రస్తాలో నిలబడియున్నారని బాబాకు తెలియును. మిమ్ములను పిలిచికొని వచ్చుటకు పంపెను" అని చెప్పెను.

వారు 2.00 గం.లకు శిరిడి చేరిరి. బాబా వారిని ఆ రాత్రికి వుండిపొమ్మనెను. మరుసటి రోజు ఉదయము, భిక్ష చేసిన తరువాత, అందునుండి బాబా వారలకు ఆహారము యిచ్చెను. మరియు "ఇప్పుడు మీరు వెళ్లవచ్చును. " యని చెప్పెను. కాని అబ్దుల్‌కు ఒక్క టాంగా కూడా కనిపించలేదు. మరలి వచ్చి బాబాకు యీ సంగతి చెప్పెను. తరువాత బాబా "ఇప్పుడు వెళ్లి చూడుము. టాంగా కనబడును" యని పలికెను. అబ్దుల్ తిరిగి చూడగా టాంగా కనబడెను. దానిని ఎక్కి వారు సురక్షితముగ రైలు నిలయము చేరిరి. సుఖముగ పయనించి

యిల్లు చేరిరి. ఈ లీల తన భక్తుల యెడ బాబాకు గల ప్రేమను, వారలకు ఆయన యిచ్చు రక్షణను తెలియజేయును.

(పరిచయము: సాయి బాబా జీవితము–3 వ భాగము–పూజ్యశ్రీ నరసింహ స్వామిజి)

అధ్యాయము - 25

ఇమామ్ భాయ్ చోటా ఖాన్

ఇమాంభాయ్ విజాపూర్ నివాసి. మొదటిసారి 1910 సం.ము ప్రాంతమున శిరిడి వచ్చెను. తరువాత బాబా మహా సమాధి వరకు అనేక సార్లు శిరిడీ వెళ్లెను. నిజముగ, ఇమాంభాయ్ మరియు కాశీంలను ఔరంగాబాదులో వున్న షంషుద్దీన్ మియా మరియు బన్నేమియా ఫకీరునకు బాబా తన మహా సమాధిని తెలుపుటకు, పంపబడిరి.

అతను శిరిడీలో చాలా కాలము నివసించి, అద్భుతమైన అనుభవములను గడించెను. అతను పొందిన కొన్ని యను భవములు క్రింద యివ్వబడినవి. దుర్వేషాయను ముస్లిం సాధువు అతనికి శిరిడి వెళ్లమని సలహా నిచ్చెను. ఇమాంభాయ్ ఆ సాధువును తన అత్తగారు వేసిన దావాలు, పొలము

తగాదాలు గురించి సంప్రదించుటకు వెళ్లెను. సాధువు అతనిని సాయిబాబా ఆశీర్వాదములను పొందమని చెప్పెను. శిరిడిలో వుండునప్పుడు, చేయవలసిన వాటిని గూర్చి చెప్పెను. సాధువు ఇమాంభాయిని సాయిబాబా వెనుక నుంచుని వున్నప్పుడు ఖురాన్ లోని మొదటి అధ్యాయమును వల్లించమని చెప్పెను. సాయి వద్ద నుంచి కానుకలు తీసుకొనరాదని చెప్పెను.

ఇమాంభాయ్ శిరిడీకి వచ్చి సాయిబాబా దర్శనమునకై వెళ్లెను. గోండ్కర్ యింటి వద్ద బాబాను చూచెను. ఒక వనిత ఆయనను దర్శించుచుండెను. ముస్లిం సాధువు సలహా ప్రకారము, ఖురాను లోని మొదటి అధ్యాయమును వల్లించుటకు ప్రారంభించెను. కోపముతో తీక్షణమైన చూపులతో, బాబా తిరిగి చూచి, యిలా పలికెను. "ఎవరు నీవు. ఎందులకు నా వద్దకు వచ్చావు. నీవు నా తండ్రివా. " తరువాత తిట్ల వర్షము కురిపించుచు, తనలో తాను మాట్లాడుకొనుచు, ద్వారకామాయికి వెళ్లెను. బాబాను చూచి ఇమాం భాయ్ భయం కంపితుడయ్యెను. అయినను ద్వారకామాయికి వెళ్లి, సభా మండపమున కూర్చొనెను.

రెండు రోజుల తరువాత దీక్షిత్, ఇమాంభాయ్, తరపున జోక్యము కలుగజేసికొనెను. తను యీ విధముగ పలికెను.

"బాబా వీరందరు నీ బిడ్డలు. వారిపై నీకేల కోపము. బాబా జవాబిచ్చెను. " నీవు అతనిని బిడ్డయని పిలిచెదవా. అతను దెబ్బలు వేసి, యజమానిని చంపాడు" ఇది రెండునెలల క్రితము జరిగిన ఒక సంఘటనకు సంకేతము. ఇమామ్ భాయ్ నైజాము సిపాయిగ పనిచేసెను. ఒక దర్యాప్తు విషయములో, ఒక క్రైస్తవ మాస్టరు సమాచారమును అందించుటకు యిష్టపడనందు వలన, అతనిని కొట్టెను. ఆ మాస్టరు నోటి నుండి రక్తము కారి, క్రింద పడి, స్పృహ తప్పెను. ఇతని పై అధికారులు, రాజీనామా చేసి, అక్కడి నుంచి పారిపొమ్మనిరి. ఆ ప్రకారరముగ చేసి, శిరిడీలో రక్షణకై వచ్చెను.

ఇమామ్ భాయ్, వెంటనే, బాబా సర్వ వ్యాపకత్వమును గ్రహించెను. శిరిడికి వచ్చుటకు అతని ఉద్దేశము, తను చేసిన ఘాతుక కార్యమునకు శిక్ష పడునను భయము. ఇమామ్ భాయికి ద్వారకామాయి మెట్లు యెక్కుటకు ధైర్యము చాల లేదు. అందువలన సభా మండపములోనే కూర్చొండెను. మూడు రోజుల తరువాత, కాశిం, జోగ్ మరియు దీక్షిత్ అతనిని బాబా వద్దకు పిలిచుకొని వెళ్లిరి. అతను సాయిబాబా పాదములకు నమస్కరించెను. బాబా ప్రేమతో అతని శిరముపై హస్తమునుంచి "భయపడవలదు, అల్లా మాలిక్" యని పలికెను. అతను శిరిడీలో రెండు నెలలు వుండెను. తరువాత, బాబా అతనిని

శిరిడి వదలి వెళ్లుటకు, సమ్మతినిచ్చి" ఇప్పుడు నీవు తిరిగి వెళ్లవచ్చును. నీ భూముల తగదాలు, చక్కగ పరిష్కరించబడును" యని చెప్పెను. అందువలన, అతను స్వగ్రామమునకు వెళ్లెను. భూముల స్వాధీనము కొరకు వ్యాజ్యము వేసెను. ఏడు సంవత్సరముల తర్వాత దావా అతనికి అనుకూలముగ జరిగెను.

కొన్ని నెలల తరువాత అతను మరల శిరిడి వచ్చెను. తిరిగి యింటికి పోవుటకు తొందరపడుచుండెను. బాబా మహల్సాపతి మరియు మౌసిభాయ్‌లతో కూర్చోని యుండెను. బాబా యిలా చెప్ప దొడంగెను. "ఈ వెధవలు మాట వినక మరియు పరిగెత్తి వెళ్తారు. ఒక ముల్లు గాయము వలన వారి తల్లిదండ్రులను పోగొట్టుకొనెదరు". ఇమామ్ భాయ్ విషయములో యిదే జరిగెను. అతను తొందరలో వుండుట వలన బాబా అనుమతి లేకనే, తన గ్రామమునకు మరలెను. రెండు రోజుల తరువాత అతని తల్లికి కాలులో ముల్లు గ్రుచ్చుకొనెను దానిని అశ్రద్ధ చేయుట వలన గాయము రణముగా మారెను. కాలు వాచి, తీవ్రముగ జ్వరము వచ్చెను. రోగము, శీఘ్రముగ శరీరమంత వ్యాపించి, ఆమె ఒక వారము తరువాత మరణించెను.

ఇంకొకసారి శిరిడి వెళ్లినప్పుడు, బాబా ఇమామ్‌భాయ్ కి, తిరిగి వెళ్లుటకు అనుమతి యివ్వలేదు. బాబా అతనిని చూచి యిలా చెప్పెను "ప్రజలు వెళ్ల వలదు. వారు వెళ్లినచో, తుఫాను ను ఎదుర్కొన వలసి వచ్చును. పిడిగులు పడును. అనేక కష్టముల పాలగుదురు. కాని అతను బాబా వారించుటను లక్ష్య పెట్టలేదు. అతను అసహనముగ వుండెను. ఇంటికి పోవుటకు తొందరపడుచుండెను. అందువలన శిరిడి వదలి వెళ్లెను. అతను నడచుచు – పరిగెత్తుచు, 20 మైళ్లు నడిచి వారి యనువూరు చేరుకున్నాడు. అప్పుడు సూర్యాస్తమయ సమయము 5.30 గం.లు సుర్లా నది ఒడ్డును చేరుకున్నాడు. మరల బాబా గ్రామ పాటీలు వేషము ధరించి, వెళ్లవద్దు ఆకాశము మబ్బులు క్రమ్మియున్నది. వాతావరణము మిక్కిలి హానికరముగా వున్నది. శీఘ్రముగ చీకటియగుచున్నది. వెళ్లవద్దు కష్టముల పాలగుదువు" యని హెచ్చరించెను. ఇమామ్ బాయ్ యిలా జవాబిచ్చెను," నా గ్రామము యింక 4 మైళ్ల దూరమే వన్నది. నేను వెళ్లగలను".

ఇమామ్ భాయ్ నడక సాగించెను. 3 మైళ్ళు దూరము వెళ్లుసరికి ఉరుము మెఋపులతో తుఫాను వచ్చెను. మెఋపు ఒక రావి చెట్టు పై పడి అది రెండుగా చీలెను. మండుకొనెను. అతను మెఋపు తాకిడికి తట్టుకొన లేక పోయెను. ముఖమును

అవతలికి త్రిప్పుకొనెను. అటు తర్వాత ఇమామ్ భాయ్ బాబాను రెండు కుక్కలతో చూచెను. వెంటనే బాబాకు నమస్కరించెను. బాబా అదృశ్యులైరి.

అయినను ఇమామ్ బాయ్ యింక కొంత దూరము నడిచి ఒక నది ఒడ్డును, తన గ్రామము దగ్గర చూచెను. లోతు తెలియక నదిలోకి దిగెను. మోకాలులోతు వున్నదని తలచెను. నదిని దాటెను. అతను అవతలి ఒడ్డు చేరి చూడగా, నది ప్రవాహము, గట్టును దాటి ప్రవహించుచుండెను. తరువాత అతను అది 20 అడుగుల లోతు వుండునని గ్రహించెను. బాబా కరుణ వలననే నదిని దాట గలిగెను.

బాబాకు తన యందు గల అపరిమిత ప్రేమ మరియు దయార్ద్ర హృదయమును గని ఆనందాతిశయమున మునిగిపోయెను.

(ఆధారము: సాయిబాబా జీవితము భాగము 3 – పూజ్యశ్రీ నరసింహస్వామిజి)

అధ్యాయము - ౨౬

మిస్టర్ క్లర్క్

పార్శీ: వయస్సు: 44 సం.లు గుమస్తా – బొంబాయి ఆఫీసు 3 డిసెంబరు 1936 క్లర్క్ తన అనుభవములను యిలా చెప్పడమైనది.

1913 సం.న మొదట నేను బాబాను షిరిడీలో దర్శించాను. నా అన్నగారి మనస్థిమితము తప్పినది. వైద్యులు నయము చేయలేకపోయారు. నా స్నేహితులు నా అన్నగారిని బాబా గారి వద్దకు తీసుకు వెళ్ళమని చెప్పారు. అందువల నేను షిరిడీకి వచ్చాను. అన్నగారి పరిస్థితి కొంత మెరుగయ్యేను. మమ్మల్ని షిరిడీ నుంచి వెళ్లి పొమ్మనిరి. మేము బొంబాయికి తిరిగి వచ్చిన తరువాత అన్న గారి రోగము అధికమయ్యేను. నా తల్లికి, యితరులకు అన్న గారి వలన బాధలు ఎక్కువయ్యేను. నేను బాబా గారికి లేఖ వ్రాశాను. మమ్ములను తిరిగి షిరిడీకి రమ్మనిరి. నేను అన్నగారిని షిరిడీలో వదలిపెట్టాను. అక్కడ అమిదాస్ మెహతా అను ఒకరు నా అన్నగారిని గమనించుచుండిరి. మెహతాకు అన్నగారి ఖర్చులకు కొఱకు నెలకు 30 రూ.లు యిచ్చాను. అన్నగారు బాబాగారి ఆరతులకు

హాజరవుచుండిరి. బాబాగారి ఊదిని, తీర్థమును సేవించుచుండిరి. ఏ మందులు నయము చేయని నా అన్నగారి రోగము బాబా గారి ఆశీర్వాదముచే నయమయ్యెను. మాకు బాబా గారి యెడల భక్తి, విశ్వాసములు దృఢమయ్యెను. నా గదిలో ఆయన చిత్రపటము వుంచుకొన్నాను. బాబాగారిని ఆయన జీవిత కాలములో అప్పుడప్పుడు సేవించేవాడిని. నేను అప్పుడు యింకను చిన్నవాడను, బాబాను లౌకిక విషయములకై సేవించాను. ఆధ్యాత్మిక విషయములందు బాబా గారిని ఏమియు కోరలేదు. నేను విలాసవంతముగ జీవితమును గడుపుచుంటిని. (1917 మరియు 1918 సం.ల వరకు), నాకు నా అన్నగారి వ్యాధి కుదురుట, నా సహోదరిల వివాహము, నా మనస్సున మెదలుచుండెను. వాటి కొరకు బాబాను ఆశ్రయించాను మరియు పూర్తిగా విశ్వసించాను. ఆయన కరణ వలన నా సహోదరిల వివాహము పూర్తి అయ్యెను. నా జీవితము కొఱత లేక సాగుచుండెను.

నాకు 100 రూ.లు (60 + 40) జీతము లభించుచుండెడిది. ఇది సంసారమును నడుపుటకు చాలదు కదా అయినను 1920 సం.న బాబాగారి కృపతో నాకు వివాహమయినది. భార్య అనారోగ్యవంతురాలుగా వుండెను. నా భార్య ఆరోగ్యాభివృద్ధికై బాబాను వేడాను. లేనిచో, నా భార్య

మరణించిన ఆ విషాదముతో 70 సం.లు వయస్సు గల నా తల్లి మరణించును. బాబా గారి అనుగ్రహంతో నా భార్య ఆరోగ్యవంతురాలయ్యెను. కాని నా తల్లి డబుల్ నిమోనియా వ్యాధితో మరణించెను. నా నాన్నగారు 1904 సం.న మరణించిరి.

నాకు 12 సం.లు ప్రాయమప్పుడు బాబా చాలాసార్లు కలలో వచ్చెడివారు. నా రానున్న ఏదో ఒక అపాయమును తప్పించుటకే కలలో బాబా వచ్చారని అది సంకేతముగ వుండెను.

నాకు బాబా సమక్షమున ఎనలేని సంతోషము కలిగెడిది. నేను బాబాగారితో గడిపిన సమయము అతి మధురము, నేను అన్ని మరచిపోయి, ఎట్టి చీకాకులు లేక ఆనందముగ వున్నాను. ఇప్పుడు కూడా బాబా గారు కలలో కనిపించిన, ఆ మధురానుభూతి కలుగును.

ఇక దక్షిణ సంగతి చెప్పెదను 1913 సం.న నా జీతము 60 రూ.లు బాబాగారు నన్ను దక్షిణ అడిగారు. నా వద్ద నున్న పైకము నంతయు దక్షిణగా అడిగేవారు. ఒక సమయమున నా వద్ద 8 రూ.లు మాత్రమే వున్నది. మొత్తం పైకము దక్షిణగా తీసుకున్నారు. నేను బాబాతో నా వద్ద నున్న ప్రతి పైసా

యిచ్చెదనని చెప్పాను. మరల బాబా దక్షిణ అడగలేదు. నా దగ్గర వున్న దానిని యిచ్చినందు వలన నాకు ఏ హాని జరుగలేదు. బాబాగారు యెప్పుడు ఆశీర్వదించేవారు. ఆయన శరీరులుగా వున్నప్పుడు నేను బాబాను స్వయముగానే దర్శించాను. నాకు ఆధ్యాత్మిక అనుభవములు ఏమియు లేవు. నేను మత సంబంధమైన ఏ గ్రంథములు చదువలేదు.

మనము భగవంతుని తెలుసుకొని ఆయనతో కలిసిపోవలెను. అందువలన మనము మంచి ఆలోచనలతో వుండవలెను. అవి మనలను సకార్యములను చేయనిచ్చును. చివరకు భగవంతుని చేర్చును. మేము సముద్రమును, నిప్పును, సూర్యుని భగవంతుని చిహ్నములుగా కొలిచెదము. మా జోరస్టర్ (Zoroaster) కు మర్యాద చూపడము, బాబాగారి ఆరాధనకు ఏ మాత్రము అడ్డురాదు.

భగవంతుని అన్నింటిలో గనుము అను బాబా స్ఫూర్తి యిందు తేటతెల్లమగుచున్నది.

(పరిచయము: సాయి జీవిత చరిత్రము భాగము 3 పూజ్యశ్రీ నరసింహస్వామిజి

అధ్యాయము - 27

రావు బహుదూర్ ఎస్.బి. ధుమాల్

ధుమాల్ (చి.ప. 27.0) 1909 సం.న మొదటి సారి శిరిడీకి వచ్చెను. గజానన్ మహరాజ్ అతనిని శిరిడీకి పంపెను. బాబాతో మొదటి సమావేశము నుంచి ధుమాల్ అత్యంత సన్నిహితుడయ్యెను. తన జీవితమంతయు బాబాకు కూర్చు భక్తుడుగ వుండెను. బాబా అతని యెడల మిగుల ప్రేమతో నుండెను. మొదటి సమావేశమప్పుడు, బాబా "నీవు వేయు ప్రతి యొక్క అడుగునందు మరియు నీ జీవితము నందు నిన్ను సంరక్షించుచున్నాను. నేను అలా చేయకుండిన, నీవు యేమై వుండెదవని ఆ భగవంతునికే తెలియును"

మరుసటి రోజు, అతను బాబాను దర్శించునపుడు, బాబా "భావు, నేను నిన్నటి రాత్రియంతయు నిదుర పోలేదు. ధుమాల్ బాబాతో "ఎందుకు బాబా" యని యడిగెను. బాబా జవాబిచ్చెను, "రాత్రియంతయు నిన్నే తలచుకొని యుంటిని" దీనిని వినగానే ధుమాల్, భక్తి, కృతజ్ఞత ప్రేమ భావములతో నిండిపోయెను. కంటి నుండి ఆనందబాష్పములు రాలెను. సాయి పాదములను గట్టిగ పట్టుకొనెను. ధుమాల్ వృత్తి

మరియు ఆరోగ్య విషయములలో, బాబా మిక్కిలి జాగరూకత వహించెను.

ధుమాల్ జిల్లా స్థానిక కార్యాలయమునకు అధ్యక్షుడుగ నుండెను. ఈ పదవిని 1-11-1917 నుండి 13.05.1925 వరకు వహించెను. అతను స్వయముగ వేల కొలది కాగితములను ప్రతిరోజు, చేవ్రాలు చేయవలసి యుండెను. చాలా గంటలసేపు, ప్రతిరోజు యిందులో కాలము గడపవలసి వచ్చెను. న్యాయవృత్తి దెబ్బ తినెను. అతని ఈ సేవను గుర్తించి రావ్ బహదూర్ అను బిరుదు నిచ్చిరి. ఒకరోజు ధూమాల్ యింటికి మర్యాదస్థుడైన అతిథి వచ్చిరి అర్ధరాత్రి వరకు మరల వెళ్ళలేదు. కావున చేవ్రాలు వేయుట మరుసటి రోజునకు వాయిదా వేయబడినది. మరుసటి రోజు ఉదయము ధుమాల్, ఊరు వదలి వెళ్ళవలసి వుండినందు వలన, చేవ్రాలు వేయకనే కాగితములను కార్యాలయమునకు పంపెను. మరుసటి రోజు కార్యాలయమునకు వెళ్లుసరికి ఆ రోజు కాగితములు సంతకమునకు పెట్టబడినవి. ధూమాల్ బంట్రోతును ముందటి రోజు కాగితములను తీసికొని రమ్మనెను. తన చేవ్రాలు ఆ కాగితములలో వుండుటను చూచి ఆశ్చర్యపడెను. బాబా యొక్క అమానుష శక్తికి యిది చిన్న ఉదాహరణము బాబాకు తన యందు గల అపరిమిత ప్రేమ యని ధుమాల్ చెప్పెను.

జె.డి. హస్పిటల్‌లో 1912 సం.న ధుమాల్ నకు శస్త్ర చికిత్స జరిగెను. అది యొక చిక్కులతో కూడిన చర్య యని ధుమాల్ శంకించెను. మరియు మరణము కూడ సంభవింపగలదని తలచెను. అయిను శస్త్ర చికిత్స చేసుకొనుటకు సిద్ధముగా వుండెను. శస్త్ర చికిత్స చేయు గదిలోనికి తీసికొని వెళ్ళి, మత్తు మందు తనకు యిచ్చుటకు ముందు బాబా ఒక కుర్చీలో శస్త్ర చికిత్స చేయుబల్ల పై దగ్గర కూర్చొని యుండుటను చూచెను. బాబా అతని సంరక్షణకై అచ్చట వుండెనని వేరే చెప్పనక్కరలేదు. శస్త్ర చికిత్స సఫలముగ ముగిసెను.

ధుమాల్ భార్య 1909 సం.న మరణించెను. మంచి మగనివలె నెలలో చేయవలసిన కార్యములను నాసిక్‌లో చేయుచుండెను. ధుమాల్ ఆమె ఆత్మ సద్గతి నిమిత్తము చింతించుచుండెను. బాబా 6వ నెల కార్యమును శిరిడిలో చేయమనెను. బాబా ఆమెకు మోక్షము నిచ్చెదనని ప్రతిన చేసెను. ఆ సమయమున, కార్యానంతరము, బాబా ధుమాలును 15 రూ.లు దక్షిణ యడిగెను.

భార్య మరణించినపుడు, ధుమాల్ యుక్త వయస్సులోనే వుండెను. అతనికి 36 సం.లు. కుటుంబ సభ్యులు మరియు

స్నేహితులు, అతనిని పునిర్వివాహము చేసికొనమనిరి. బాబా సమ్మతము కావలెనని చెప్పెను.

అతని మామగారు నచ్చ చెప్పుటకు ప్రయత్నించెను. కాని ధుమాల్ బాబా సూచనలు లేకుండ ఏ కార్యము చేయజాలనని చెప్పెను. ధుమాల్ మామ గారిని శిరిడీకి పిలిచుకొని వెళ్లి, బాబాను ఒంటరిగ కలుసుకొనెను. మరలివచ్చి, ధుమాల్ బాబా కళ్లలో అసమ్మతి సూచనలే కనబడినవని చెప్పెను. ధుమాల్ మరల వివాహము చేసికొనలేదు. నాసిక్ లో విస్తరిల్లిన తన కుటుంబముతో నివసించెను.

నాసిక్ లో అతని యిల్లు సోదరుల కుటుంబీకులకు చెందినది. బాబా చే ధుమాలుకు యివ్వబడిన కానుకలను వారు పదిలపరచి యున్నారు. ద్వారకామాయి గోడకు ప్రక్కన చింతాక్రాంతుడైన రూపముతో వున్న బాబా ఛాయా చిత్రమును చూడవచ్చును. దీనికి సంబంధించిన ముచ్చటైన కథ కూడ గలదు. బాబా తనతో (ధుమాల్) రాత్రియంతయు నిద్రించలేదని చెప్పిన మరుసటి రోజు, ధుమాల్ రాధాకృష్ణమాయి గృహమునకు వెళ్లెను. అచ్చట ఈ ఛాయా చిత్రమును చూచెను. బాబా తనతో "నేను రాత్రియంతయు నీ గురించి చింతించుచుంటిని" యని చెప్పినపుడు ఆయన ముఖములో

కనబడిన భావమును అది తనకు గుర్తుచేయుచున్నది. కావున తనకు ఆ ఛాయాచిత్రమును యివ్వమని రాధాకృష్ణమాయిని బుజ్జగించెను. ఈ విధముగ బాబా చిత్రమును తీసికొని, ద్వారకామాయి ద్వారా వెళ్లుచుండెను. బాబా ధుమాలును పిలిచెను. అతను గర్భ గృహములోనికి వెళ్లెను. బాబా ఏమిటి గైకొని వెళ్ళుచున్నావని యడిగెను. ధుమాల్ బాబాను తీసికొని వెళ్ళుచున్నానని చెప్పెను. బాబా ఛాయ చిత్రము పై అన్ని వైపుల దృష్టి సారించి, ధుమాలుకు "దీనిని వుంచుకొనుము" యని చెప్పి తిరిగి యిచ్చెను. బాబా హస్త స్పర్శచే పావనమైన చిత్ర పటము కొరకు లోలోన ఆశించుచుండెను. అది నెరవేరినదని సంతోషముతో ఉప్పొంగి పోయెను.

ఆ బాబా యొక్క ఆ చిత్ర పటము అసాధారణమైనది. బాబా ద్వారకామాయి గోడకు ప్రక్కన (చి.ప. 27.1) తన కుడి చేతిని వంచి, గోడకు ఆనించి, నిలుచుని యున్నారు. బాబా తొడిగియున్న కఫ్నీ సాటిన్ వస్త్రముతో తయారు చేయబడినది. కఫ్నీని చిత్ర పటము పై అతికించినట్లు వున్నది. వేర్వేరు సమయములలో బాబా ధుమాలుకు నాణెములను ఒసగియున్నారు. వాటిని భద్రముగ వుంచమని సూచించారు. వాటిని యెవరికి యివ్వవలదు యని చెప్పారు. ధుమాల్ నాణెములను పదిలపరిచెను. బాబా ధుమాలునకు 69

నాణెములను యిచ్చిరి. ఈ నాణెములు చక్కగ పదిలపరచబడియున్నవి మరియు పూజించబడియున్నవి.

(పరిచయముః సాయిబాబా జీవిత చరిత్ర భాగము 3 పూజ్య శ్రీ నరసింహస్వామీజి)

అధ్యాయము - 28

రఘువీర భాస్కర పురందరే

అతనిని జ్ఞప్తి యందు వుంచుకొనక, నేను, ఒక ముద్ద ఆహారమైనను నా నోటిలో వుంచుకొనను. చాలా తరముల నుంచి అతను నా రక్షణలో వున్నాడు. శిశువుగా వున్నప్పటి నుంచి, అతనిని నేను ముందు వెనుకలుగా కాపాడాను (పూర్తిగా సంరక్షించాను) " బాబా, పురందరే తల్లితో చెప్పెను. ఈ జన్మమున మరియు చాలా పూర్వ జన్మలలో, అతనితో తనకున్న అనురాగమును, బాబా చెప్పెను.

ఒకసారి పురందరే తల్లి బాబాతో తన కుమారుని క్షేమమును చూచుకొనమని చెప్పెను. బాబా జవాబిచ్చెను. "మాయి, నా భావును అతను వేల కొలది మైళ్ల దూరమున వున్నను, మరువను. నీవు అతనిని పెంచి సంరక్షించుచున్నావని,

తలచెదవా? అతను పుట్టినప్పటి నుంచి, అతనిని కాపాడుచున్నాను.

పురందరేకు బాబా యెడల ప్రేమ గాఢమైన మరియు స్థిరమైన నమ్మకముతో కూడినది. ఈ నమ్మకము అతనిని, అనారోగ్యముగ వున్న శిశువును, తల్లి మాట వినకుండ, శిరీడికి తీసికొని వెళ్ళునట్లు చేసినది. బాబా ఆ శిశువునకు దూర ప్రయాణము వలన చెడు ప్రభావములు కలుగకుండునట్లు చేసెను. శిరిడీలో శిశువు ఆరోగ్యము మెరుగబడజొచ్చెను.

ఒక సమయమున, పురందరే (చి.ప. 28) బాబాను చూచుటకు, ఆపరాని ప్రేరణ కలిగెను. అందువలన శిరిడీకి వెళ్లెను. అనుకోని ప్రయాణము వలన యింటి వద్దనుంచి ఏ ప్రసాదములు పట్టుకొని వెళ్ళలేదు. బాబాకు అల్ఫాన్సా మామిడి పండ్లు యిష్టము. దాదారులో కొనవచ్చునని తలచెను. ఐనను అక్కడ కూడ దొరకలేదు. శిరిడీకి ఉత్త చేతితో వెళ్ళెను.

పురందరే శిరిడీ చేరి, ద్వారకామాయికి వెళ్లెను. బాబా "నీవు వచ్చావా నీతో యెవరు వచ్చారు" యని అడిగెను. "నేను మాత్రము వచ్చాను" యని పురందరే చెప్పెను. "అంతయు సరిగా వున్నదా నీవు యెందుకు వచ్చావు బాబా యడిగెను. "బాబా నీవు నన్ను పిలిచావు. అందువలన వచ్చాను" పురందరే

జవాబిచ్చెను. బాబా "చెప్పినట్లు, నీవు మామిడి తెచ్చావా" "నాకు మామిడిపండ్లు దొరకలేదని", పురందరే చెప్పెను "సరేలే, రేపు మామిడి పండ్లు వస్తాయి, మనము ఆరగించెదము" యని బాబా జవాబు చెప్పెను. మరుసటి రోజు, పురిందరే పేరుతో మామిడి పండ్ల పార్శెలు వచ్చెను.

ఆ సమయమున పురందరే లెండిబాగ్ చుట్టు, ముళ్ళ కంచె వేయుచుండెను. బాబా జోగ్‌ను పంపి, పురందరేను పిలిచికొని రమ్మనెను. (చి.ప. 2.8.1) వంద రూపాయలు తీసుకొని రమ్మనెను. పురందరే అలాగేనని జవాబిచ్చి, కార్యమును కొనసాగించెను. బాబా, జోగ్‌ను మరల పంపి, పురందరే వద్ద నుంచి 125 రూపాయలు తీసికొని రమ్మని చెప్పెను. పురందరే "మంచిది " యని చెప్పెను. చివరగ, బాబా జోగ్‌తో 150 రూపాయలు తీసికొని పురందరేతో రమ్మని చెప్పెను.

అప్పుడు సమయము మధ్యాహ్నము 2 గం.లు. బాబా చెప్పిన సంగతిని జోగ్, పురందరేకు చెప్పి "చాలా ఎండగా వున్నది. నీవు చాలా సేపు ఒక్కడవే పని చేయుచున్నావు. నీవు యింత వేడి ఎండలో పని చేయుట బాబాకు యిష్టములేదు నీ పేరుకు పార్శిలు వచ్చినది. కావున శీఘ్రముగ రమ్ము". ఇంతకు

ముందర, పురందరే బాబా చెప్పిన మాటలను వినలేదు ఎందులకనగ, ముళ్లకంచె చిక్కు పడిపోవును. ఇప్పుడు కొంచెము పని మిగిలియున్నది. పురందరే తొందరగ పనిని పూర్తి చేసి, ద్వారకామాయికి వెళ్లెను.

జోగ్ మరియు పురంధరే ద్వారాకామాయిలో గర్భ స్థానమునకు వెళ్ళారు. దీని తరువాత జరిగిన సంభాషణలు, బాబాకు పురంధరే మీద గల ప్రేమను తెలుపును. బాబా చెప్పెను. " బాపు సాహిబ్, పురంధరే యేమి చెప్పెను" పురంధరే మీ పాదములకు సాష్టాంగ నమస్కారము చేయుచున్నాడు యని జోగ్ జవాబిచ్చెను. తరువాత బాబా యిలా చెప్పెను. "చూడుము, బాబా సాహిబ్ ఈ భావుకు పిచ్చి యెత్తినది. అతను రాత్రులయందు నిదురించడు. పగటి పూట కూడ విశ్రమించడు మరియు కూర్చొనడు. అతను నా కుమారుడు (బాబా "లెక్రు " యను పదమును వుపయోగించెను). నేనే అతని బాగోగులను చూడవలెను. నేను కాక మరెవరు చూచెదరు"

బాబా పురంధరే వైపు తిరిగి, మధ్యాహ్న బోజనము చేసితివా యని యడిగెను. మరల బాబా పురంధరే పై గల ప్రేమను మరియు దయను యిలా చూపించెను, "కొంతసేపు కూర్చొనుము. ఎండ వేడిమిలో బయటకు పోవలదు. ఇప్పుడు

మామిడి పండ్లను తినుము. తన పేరున మామిడి పండ్లను పంపు వారు యెవరు లేనందువలన, పురంధరే తినుటకు యిష్ట పడలేదు.

బాబా పురంధరే వైపు తిరిగి "నేను రాక్షసుణ్ణి గాను. ఈ మామిడి పండ్లు నీవి. ఇప్పుడు పార్శిలును తెరిచి, నీవు సగము మామిడి పండు తిని, మిగిలిన సగమును ఫకీర్ బాబాకు యివ్వుము". పురంధరే అలాగే చేసి, "బాబా నీవు తినని యెడల నేను కూడ తినను" యని చెప్పెను బాబా యొక్క ప్రేమలో మునిగిపోయి, ఏడ్చుటకు ప్రారంభించెను తరువాత బాబా "ఎందులకు యేడ్చెదవు" అనెను. నేను నీతో పగలు రేయి వున్నాను. ఇప్పుడు కొన్నింటిని రామ్ కృష్ణి (రాధ కృష్ణ మాయిని అలా పిలిచెను) వద్దకు పట్టుకెళ్ళుము. కొన్ని ఆమె కివ్వుటకు మరవకుము. ఈ బాబా పలుకులు, ఆయనకు రాధాకృష్ణమాయి పై వున్న ప్రేమను మరియు మరియాదను తెలుపును.

తరువాత బాబా ఒక మామిడి పండును కోసెను. ఒక ముక్కను తీసి పురంధరే నోటి వద్ద వుంచెను. వారిరువురు ఆ ముక్కను ఆరగించిరి. పురంధరే పరమానందమును పొందిన స్థితిని యిక వేరే చెప్పనక్కర లేదు.

కొన్ని నెలల తరువాత పురంధరే హెచ్.ఎ. పండిట్ తో

కూడ శిరిడి వచ్చెను. బాబా దర్శనమునకు వెళ్ళినప్పుడు, బాబా శాంతియుతముగ, బ్రహ్మానంద స్థితిలో వున్నారు. గురువు శిష్యుల మధ్య గాఢమైన ప్రేమ వున్నప్పుడు, శిష్యుని మనస్సులో తలంపు కలుగును. అది యేమనగా, "నేను నా గురువునకు ఏవిధముగ సేవ చేయగలను"

సభా మంటపమునందు యినప కమ్మికి కట్టి యుంచ బడిన ఒక పెద్ద గంటను గురించి మిగుల వ్యాకులపడెను. అది క్రిందపడిపోగలదు. క్రిందటి సారి శిరిడి వెళ్ళినపుడు పురంధరే కావలసిన కొలతలను తీసికొనెను. గంటను భద్రముగ వ్రేలాడదీయుటకు, కావలసిన యినుప పరికరములను ముంబయి నుంచి తెచ్చెను. పండిట్ కూడ అతనికి సహాయమునకు వచ్చెను.

ఆ రోజు, బాబా పురంధరే యెడల చాలా కోపముతో వుండెను. అతనిని దుర్భాషణలాడి, లెండి బాగ్‌కు వెళ్లెను. బాబా వెళ్లిన వెంటనే పురంధరే మరియు పండిట్ ద్వారాకామాయి పై కప్పునకు ఎక్కిరి. వారిరువురు గంటను కప్పులో అమర్చుటకు, ఒక యినుప స్థంభము పై అపాయకరముగ నిలుచుండిరి. చాలా మంది భక్తులు వారి సహాయమునకై క్రింద నిచ్చెనలతో నిల్చుండిరి. గంటను ఒక త్రాడుకు కట్టిరి. గంట పడిపోకుండ

క్రింద నుంచి ఆసరా యిచ్చుచుండిరి. బాబా లెండి తోట నుండి తిరిగి వచ్చుటను చూచి, ఆయన ఆగ్రహమునకు గురి అయ్యేదమని భయపడి పారిపోయిరి. అలాగు పురందరే మరియు పండిట్ గంటను అన్ని పరికరములను పట్టుకొని యుండిరి. వారు గంట బరువును మోయలేకుండిరి. తాము క్రిందపడి మరణించెదమని గ్రహించిరి. ఇక వారికి ఒకే ఔషదము బాబాను శరణుజొచ్చుటయే ఒక్కసారిగ వారిరువురు మనస్సులో బాబా నామమును వల్లించుచుండిరి.

బాబా లెండిబాగ్ నుంచి మరలి వచ్చి, చావడికి వెళ్లుటకు బదులు ద్వారకామాయికి యిలా పలుకుచు వచ్చెను. "నా బిడ్డలు మరణించెదరు" తరువాత బాబా లీల ఆవిష్కరణయైనది. బాబా దూలమునకు ఆధారముగ వున్న స్థంభము వద్దకు వెళ్లెను. ఆ దూలము పైన పురంధరే మరియు పండిట్ కూర్చుండిరి. బాబా తన అరచేతిని స్థంభము పై వుంచి, (క్రింద పడిపోకుండ ఆధారముగ వుండునట్లు), పైకి చూసెను. బాబా నేత్రములు క్రొత్త కాంతిని ప్రసరించగ, వారి వైపు కన్నార్పకుండ చూసెను. ఇలా చెప్పెను. వారందరు, గంటను, త్రాడును వదలి వైచి పారిపోయిరి. మీరు మరణించినను, వారు శీఘ్రముగ రారు. బాబా యిలా చెప్పుతూవుండగానే, గంట మరియు యితర పరికరములు ఈకల వలె తేలికయైనది తొందరగానే,

సునాయాసముగ కార్యము ముగిసెను.

పురంధరే మరియు పండిట్, క్రిందికి దిగుచు, భయక్రాంతులైరి. వారి శిరములకు బాబా పాదముల పై వుంచిరి. తరువాత బాబా యిలా పలికిరి "ఇలాంటి వెట్టి పనులు చేయవలదు" మీరిరువురు మరణించి యుందురు. ఎంత దీర్ఘకాలము మీకు రక్షణ యివ్వగలను. బీదలను భగవంతుడే రక్షించును. భగవంతుని కన్న శ్రేష్ఠులు యెవరు లేరు. ఇపుడు వాడాకు వెళ్ళి కూర్చొనుడు. అటు, యిటు, వెళ్లవలదు.

పైన వివరించిన అద్భుత లీల, "ఎల్లవేళల యందు భక్తులను కనుపెట్టియున్న బాబా వీక్షణములకు" సంకేతము. ప్రతి మలుపులో, పురంధరేను రక్షించుటలో బాబాకు వున్న అక్కఱ తెలియుచున్నది.

(పరిచయము: శిరిడి చే సాయిబాబా డా.కేశవ్ బి. గవన్కర్).

అధ్యాయము 29

బాబు ప్రధాన్

బాబా ప్రేమ కుసుమ పరాగము. భక్తుని ప్రస్తుత జీవితములోనే గాక, ప్రతి జన్మలోను వెంబడించును. బాబు ప్రధాన్ (చి.ప. 29.0) బాబా లీలకు తగిన ఉదాహరణము. దాదా కేల్కరు మేనల్లుడు బాబు బాబాకు మిక్కిలి ప్రీతిపాత్రుడు. ఇతను కోపర్గాం మరియు ఇమోలాలోని పన్ను ఆదాయ విభాగమున, భూములు కొలుచు శాఖలో కొలతదారుడుగ (Measurer in Revenue Department) లిమాయే యను వ్యక్తి దగ్గర పనిలో వుండెను. బాబు, బాబా యందు మిక్కిలి భక్తితో వుండెను. ఇతను అనేక మారులు పని నుండి పరారియైపోయి శిరిడీలో సేవ చేయుచుండెను. లిమాయే చికాకుచెంది, తనపై అధికారి సాఠేకు ఈ సంగతిని తెలిపెను. సాఠే కేల్కరుకు అల్లుడు అతను బాబాకు ఈ సంగతి తెలుపుమనెను.

బాబాకు ఆ కుఱ్ఱవాని భవిష్యత్తు తెలియును. కాబట్టి ఫిర్యాదును అంతగా పట్టించుకొనలేదు. బాబా "పని నుండి విరమణ చేయుము. అతను నాకు సేవ చేయని" యని చెప్పెను.

ఈ పరిణామము బాబుకు అత్యంత సంతసము కలిగించెను. బాబాకు సేవలు చేయుచు బాబా ప్రక్కనే వుండెను. బాబా అతనిని మిగుల ప్రేమించెను. ప్రసాదములందిలి మిక్కిలి రుచికరమైన వాటిని బాబుకు యిచ్చెను.

1910 సం.న బాబు ఎక్కువ అల్ఫాన్సా మామిడి పండ్లను తినెను. బాబా కేల్కరుతో బాబు ఆరోగ్యమును గమనించమనెను. అతి శీఘ్రముగానే బాబు ఎక్కువ జ్వరముతో వుండెను. మరణము సమీపించుచుండెను. అతను మరణించిన రోజున బాబా తన విశిష్ట ధోరణితో "బాబు బ్రతికియున్నాడా" యని యడిగెను. ఏలన బాబాకు అతని మరణము గూర్చి తెలియును. బాబు 22వ సంవత్సరమున మరణించెను. సంతానము లేని భార్య వుండెను.

చందోర్కరు ప్రధానును బాబా వద్దకు పిలిచికొని వచ్చెను. బాబా యొక్క దివ్యత్వము, దయ, భక్తులయందు ప్రేమ, వీటిని గురించి చక్కగ వివరించెను. అందువలన, 1910 సం.ము కడపటి వారమున, ప్రధాన్, అతని భార్య వదినగారు మరియు చందోర్కరు యిరువరు కుమారులు, శిరిడి వెళ్లిరి. అందరు ద్వారకామాయి వెళ్లి బాబాను దర్శించిరి. ఆ సమయమున, ప్రధాన్ వదిన నిండు గర్భిణిగ వుండెను. ప్రధాన్ ఆమెను

తమతో పిలిచికొని వెళ్ళుట సరియైనది కాదని తలచెను. ఎందులకనగ ఆమె ఏ సమయమునందైనను ప్రసవించవచ్చును. కాని ఆమె, తాను ముందటి రాత్రిలో బాబాను కలగనెను. కావున వారితో వెళ్ళుటకు పట్టుదలగా వుండెను.

బాబాకు నమస్కరించిన పిదప వారి క్షేమ సంగతులను గురించి యడిగెను. తరువాత, అకస్మాత్తుగ, బాబా, ప్రధాన్ భార్యను చూపుతూ "ఆమె నా బాబుకు తల్లియగును" యని చెప్పెను. ఆ సమయమున అచటనే వున్న శ్యామా, బాబా ప్రధాన్ వదిన గురించి చెప్పుచున్నారాయని బాబాను యడిగెను. బాబా "కాదు, ఈ వనితయే" యని ప్రధాన్ భార్యను చూపించి, నొక్కి చెప్పెను.

ఆ విధముగనే, 12 నెలల తరువాత, ప్రధాన్ భార్య మగ శిశువును ప్రసవించెను. శిశువునకు, బాబు యని నామమిడిరి.

ఇచ్చట బాబా మరియు బాబు, ఒకరితో ఒకరు కలిసియుండుటకు మిగుల ఆశించి యుండిరి.

(పరిచయము: సాయిబాబా జీవిత చరిత్రము-3 వ భాగము - పూజ్యశ్రీ నరసింహస్వామి)

అధ్యాయము ౩౦

నానా సాహిబ్ నిమోన్కరు అను శంకర్రావు రఘునాథ్ దేశ్పాండే

బాబాకు, నానాసాహిబ్ మధ్య ఋణానుబంధము చాలా లోతైనది మరియు అగణితము. (చి.ప. .30.0) నానా బాబాను గాఢముగ ప్రేమించెను. బాబాను వదలి ఒక క్షణము దూరముగ వుండెదనను తలంపును కూడ నానా సహింపలేదు. అందువలన శిరిడీని తన నివాసముగ ఏర్పరుచుకొనెను. అతను ద్వారకామాయికి ఉదయముననే వెళ్ళి, బాబా నిదురించిన తరువాతనే యింటికి వచ్చును.

గ్రామస్థులు నానాను, మిక్కిలి ప్రేమించి, మర్యాద చూపుచుండిరి. అతనిని "కాకా " యని పిలిచిరి. బాబా కూడ అలాగే చేసెను. బాబా నానాను, గౌరవముగ, నమ్మకముతో చూచెను. గాఢముగ ప్రేమించెను. బాబా రోజంతయు ప్రోగయిన పైకమును నానా దగ్గర వుంచెను. సమయము వచ్చినప్పుడంతయును, బాబా, డబ్బును, పండ్లు, తినుబండారములు కొనుటకు వాటిని వినియోగించుటకు, ధునిమాతకు కావలసిన వంట చెఱకును కొనుటకు ఖర్చు చేయమనెను. బాబా సూచనలను నానా పాటించెను.

రోజంతయు ఖర్చు చేసిన పైకమునకు జాబితా వుంచెను.

సద్గురువు ప్రేమ చూపునప్పుడు, ఐహిక మరియు ఆధ్యాత్మిక ఫలములను యిచ్చుటకు సిద్ధముగ వుండును. నానాకు భగవద్గీత చదువవలెనను, అపరిమిత కోరిక వుండెను. కాని సంస్కృతము తెలియదు. బాబా "కాకా నీవు గ్రంథ పఠనము ఏల చేయరాదు" యని నానాను అడిగెను. నానా, తనకు సంస్కృతము తెలియదనెను. బాబా "ఫరవాలేదు, మసీదు మాత నీకు సంస్కృతము బోధించును" యని చెప్పెను. క్రమముగ నేర్చుకొనెదవు. ఈ రోజు చదువుటకు ప్రారంభింపుము.

నానా, భగవద్గీతను మరియు వ్యాఖ్యానమును చదువనారంభించెను. ఇవి యన్నియు సంస్కృత భాషలో వుండెను. అందువలన ఒక అక్షరము కూడ బోధపడలేదు. పూర్తి నమ్మకముతో ప్రతిరోజు గ్రంధములు చదువుచుండెను. క్రమేపి, చదివిన వాటిని అర్థము చేసికొనగలిగెను. కొద్ది కాలమునకు నానా ప్రావీణ్యుడయ్యెను. ఇతర భక్తుల సందేహములను మరియు ప్రశ్నలను తీర్చగలిగెను.

రోజులు సాగిన కొలది, అతను దీక్షిత్ లేదా జోగ్ల సందేహములను పరిష్కరించునంత ప్రావీణ్యమును

సంపాదించెను. వారు పండితులు మరియు సంస్కృతము చదివినవారు తరువాత బాబా నానాను గ్రంథములను బోధించుటను ఆపివేసెను. బాబా యిలా చెప్పెను "కాకా, మనము యితరులకు బోధించనక్కర లేదు అది మనలను అహంభావ పూరితులుగ చేయును. నానా బాబా సలహాను పాటించెను తరువాత బాబా అతనిని భగవద్గీతను మరియు జ్ఞానేశ్వరిని పఠించమనెను.

బాబా నానాను గాఢముగ ప్రేమించెను. అతనిని అతని కుమారుని చూచుటకు వెళ్లనివ్వలేదు. ఇది చాలా మహా సమాధికి సమీప రోజులలో జరిగెను. బాబా తన అంత్యక్రియను చేసెను. బాబా నోటిలో నీరు పోసెను.

నానా ఐశ్వర్యము కలిగియుండెను. అతని గ్రామములో పెద్దవాడా (చి.ప. 30.1) వుండెను. అతని విరివైన కుటుంబము అచట నివసించి యుండెను. అతను వ్యవసాయి. చాలా యెకరముల పొలము వుండెను. ఒకసారి తీవ్రమైన కఱువు సంభవించెను. ప్రారంభమున నిలువచేసి యుంచిన ధాన్యమును ఉపయోగించుకొనిరి. కాలము గడిచిన కొద్ది వాన సూచనలు కనబడలేదు మరియు మబ్బు ఒక్కటి కూడ కనబడలేదు. పొలములు యెండిపోయి, బీటలు వారెను.

పొలములు దృశ్యము అతన్ని నిరాశుని చేసెను. బరువెక్కిన హృదయముతో, నానా తన పొలమును విక్రయింప తలచెను.

బాబాను సంప్రదింపక నానా ఏ నిర్ణయమును తీసికొనడు. అందువలన నానా శిరిడీ వచ్చెను. ద్వారకామాయిలో అడుగిడినంతనే బాబా కోపోద్రిక్తుడయ్యెను. "నీవు నీ లక్ష్మిని అమ్మజూచుచున్నావా. వెంటనే వెళ్లిపొమ్ము" నానా యెప్పుడు బాబా మాటలకు మారు పలుకడు. అందువలన యింటికి మరలిపోయెను. మార్గమున అనేక గ్రామములందలి బీటలు వారిన పొలముల దృశ్యము చూడగానే అతని హృదయము బరువెక్కెను.

అతడు నన్నాగామ్ ను చేరెను. అది తన గ్రామము నుండి 12 మైళ్ల దూరమున వున్నది. కాలువలు నీటితో నిండిన దానిని చూచి నానా హృదయము తేలికపడెను. తన గ్రామమునకు వెళ్లి, తన పొలములు నీరు నిండి యుండుటను జూచి ఆశ్చర్యమొందెను. అతని కుటుంబ సభ్యులు. "నీవు శిరిడికి బయలుదేరి వెళ్లిన వెంటనే కుంభవృష్టి కురిసెను మరియు పొలములలో నీరు నిండెను. బావులు యిక యెండిపోవు" బాబా, నానాకు, అతని కుటుంబమునకు జీవితకానుక నిచ్చెను.

నానా చెల్లెలి వివాహము నిశ్చయింపబడెను. అన్ని

ఏర్పాట్లు పూర్తి అయ్యెను. నానాసాహిబ్ శిరిడీకి వెళ్లి, వివాహమునకు బాబాను ఆహ్వానించెను. బాబా "నేను వచ్చెదను" యని చెప్పెను.

నానా బాబాకు గౌరవార్థము ఒక ప్రత్యేక స్థలము నేర్పరచెను. ఒక పళ్లెములో ఆహారమును వుంచెను. నానా అతిథులను సత్కరించుట యందు మిక్కిలి పనిగా వుండెను. బాబా కొరకు ఎదురు చూచుటను మరచెను. ఆ సమయమున ఒక ఫకీరు భిక్షకై వచ్చెను. ఎవరో ఒకరు ఫకీరును బయట స్థంభము వద్ద కూర్చోనిచ్చి ఆహారము పెట్టిరి. ఫకీరు ఆహారమును భుజించెను. తన ఆశీర్వాదము నొసగి, వెడలిపోయెను. ఫకీరు కూర్చున్న ఆ ప్రదేశము నానా తన చెప్పులను వుంచిన స్థలము తరువాత నానా శిరిడి వెళ్లెను. అతను అసంతృప్తుడయ్యెను. ఏలన బాబా, వివాహమునకు రాలేదని తలచెను. బాబా "నేను వివాహమునకు వచ్చాను. బయట స్థంభము వద్ద నాకు ఆహారము నిడిరి" దీనిని వినినంతనే, నానా, దుఃఖము పొంగి పొరలగ, బాబా పాదములను పట్టుకొనెను. తన తప్పును క్షమించమని బాబాను వేడెను.

(పరిచయము: దేవేంద్ర నిమోన్కరు వివరించినట్లు)

బాబా, నానా సాహిబునకు కఱ్ఱపాదుకల జతను యిచ్చెను. (.ప. 30.2) సాధువులు ధరించు ఈ కఱ్ఱ పాదుకలు, ఒక చిన్న పీఠము మీద వుంచబడెను. నానా సాహిబ్ వాటిని యింటికి తీసికొనిపోయి పూజించెను. ప్రతిరోజు అభిషేకము మరియు పూజ చేసెను. అతని కుటుంబీకులు పాదుకలను పదిల పరచి, ప్రతిరోజు, పూజించుచున్నారు.

అధ్యాయము 31

బాలకృష్ణ వామన్ వైద్య

వైద్య బాంద్రా (ముంబయి)లో నివసించెను. రైల్వే ఉద్యోగి అతను తన కుటుంబముతో 1910 సం.న మొదటిసారి శిరిడి వెళ్లెను. అతను శిరిడికి వచ్చుటకు పూర్వమే, బాబాకు అతని యందు గల ప్రేమ మరియు దయ స్పష్టముగా కనబడెను.

వైద్య సెలవు మరియు ప్రయాణమునకు రైల్వే పాసులకు అర్జీ పెట్టెను. ఒక అవసరమైన కార్యము చేయవలసి వున్నందు వలన, సెలవు మంజూరు యగునా యని సందేహించెను. అతను హాజరు అచ్చట కావలసియుండెను. అయినను సెలవు చీటిని పంపెను. సెలవు మంజూరు చేసి, ప్యాసులు కూడ

వచ్చుట, ఆశ్చర్యము వేసెను. సెలవు మంజూరు చేయు అధికారి బాబా భక్తుడని, వైద్యకు తరువాత తెలిసెను.

వారు కోపర్‌గాము చేరుసరికి సంధ్యవేళ అయినది. ఒక టాంగాను కుదుర్చుకొనిరి. టాంగావాలా వారిని శిరిడీకి తీసికొని వెళ్ళుటకు యిష్టపడలేదు. ఎందులకనగా రాత్రివేళ మరియు దారి నిర్మానుష్యముగ నుండును. దొంగల భయము వుండెను. ఐనను, వైద్యకు బాబాపై మిక్కిలి నమ్మకము వుండెను. టాంగావాలాతో, భయము లేదు, బాబా రక్షించును యని హామి యిచ్చెను. వారు బయలుదేరిరి. వారి వెనుకనే రెండు టాంగాలు శిరిడీకి వచ్చుచుండెను. దారిలో రెండు ఎద్దుబండ్లు మరియు కొన్ని టాంగాలు శిరిడీ నుంచి ఎదురగ వచ్చుచుండెను. అందుచేత ప్రయాణము సురక్షితముగ జరుగునని తెలిసినది.

శిరీడికి, సురక్షితముగ చేరిరి. సాఠె వాడాలో గది తీసికొని. బస చేసిరి. తరువాత సమయము (1.00 a.m.) ఒంటి గంట అయినపుడు వైద్య తన కుటుంబ సభ్యులకు ఏదైన అల్పాహారము తీసికొనవలెనని చెప్పెను. ఏలన మరుసటి రోజు సంకష్ట చతుర్థి (ఉపవాసముండవలసిన రోజు) తరువాత ఆ రాత్రికి సద్దుకొనిరి. మరుసటి రోజు ప్రొద్దున, బాబా స్థానికులను నిలదీసెను. బాబా యిలా పలికెను" నా బిడ్డలు నిన్న వచ్చిరి.

మీరెవరు వారికి భుజించుటకు ఆహారము ఏమియు యివ్వలేదు. అలా వారు ఉపవాసముతో నిదురించవలసి వచ్చినది. వారిని ద్వారకామాయి నుంచి బయటకు తరిమివేసెను. బాబా, కోపగించిన ఆ భక్తులు వైద్య వద్దకు వచ్చి, జరిగినదంతయు చెప్పిరి. వారు వైద్యను బాబాతో, అతను మరియు అతని పరివారము అల్పాహారము తీసికొన్న తరువాతనే నిదురించాము" యని చెప్పమనిరి. వైద్య తరువాత బాబాను దర్శించి, సాష్టాంగ నమస్కారము చేసి, బాబాతో తాను తన కుటుంబ సభ్యులు చక్కగానే సత్కరింపబడిరి యని చెప్పెను. బాబా వారిని ఆశీర్వదించి "భగవంతుడు మేలు చేయును" యని పలికెను.

బాబా వైద్య భార్య వద్ద భిక్షను గైకొనెను.

ఆ రోజు అటు తర్వాత భిక్షకు వెళ్లినపుడు, వాడా దగ్గర నుంచుని భిక్ష యడిగెను. వైద్య భార్య వెంటనే లోనికి వెళ్లి, సంతోషముగ జొన్న రొట్టె మరియు వేపుడు కూరను యిచ్చెను. ఎప్పుడు యిలా జరుగలేదు. ఎందుకనగ ఆ మార్గము బాబా సాధారణముగ భిక్షకు వెళ్ళు మార్గము కాదు. మరల యీ సంఘటన బాబాకు తన భక్తుల పై గల ప్రేమను సూచించుచున్నది.

మరుసటి రోజు, వైద్య భార్య బాబాకు నివేదించుటకై ఆహారము తయారుచేసెను. కాని ఎలాగో ఆలస్యమయినది. మిగతా భక్తులు, యింతకు పూర్వమే, తాము తెచ్చిన నైవేద్యములను బాబాకు సమర్పించిరి. అందరు నైవేద్యములను బాబా గైకొనుటను ఎదురు చూచుచుండిరి. బాబా వారిని శాంతముగ వుండమనెను. వైద్య భార్య నైవేద్యమును తెచ్చిన వెంటనే, ఆ పళ్లెమును తన దగ్గర వుంచమనెను. తరువాత కొంత ఆహారమును తీసికొని, మిగతాది తన ఆశీస్సులతో, ప్రసాదముగ ఆమెకు యిచ్చెను.

బాబా ఛాయ చిత్రమును తాకి పవిత్రమొనర్చుట

శిరిడికి బాబాను దర్శనము చేయుటకు వచ్చిన ఆ తడవ, వైద్య బాబా తాకి పవిత్రమొనర్చిన ఛాయా చిత్రమును పొందుటకు ఉవ్విళ్లూరుచుండెను. శ్యామాను చూచిన వెంటనే తన కోరికను తెలిపెను. దగ్గరలోనే వున్న బాబా "ఎందులకు ఆలస్యము. వెంటనే వెళ్లి ఛాయా చిత్రమును తెమ్ము" బాబా ఛాయాచిత్రమును ఒక క్షణము పట్టి యుంచి, వైద్యకు యిచ్చుచు" ఇంటికి తీసికొని వెళ్లుము మరియు పూజింపుము" యని చెప్పెను. ఆ ఛాయాచిత్రము యింకను వైద్య యింటిలో వున్నది.

తిరుగు ప్రయాణములో, వైద్య నాసిక్ వెళ్లవలెనని తలచెను. వైద్య, తన కుటుంబముతో బాబా వద్దకు వెళ్లి, తిరుగు ప్రయాణమునకు అనుమతి కోరెను. బాబా "వెళ్లు, వెళ్లు, కాని ఎందుకు నాసిక్ వెళ్ల వలెను. నీ బిడ్డలతో యింటికి వెళ్ళుము. నాసిక్ ఎందుకు వెళ్ళవలెను. అచట ప్లేగు వ్యాపించియున్నది " యని పలికెను. వైద్య, బాబాకు తన పట్ల మరియు కుటుంబము పట్ల వున్న అనురాగమును చూచి, కన్నీరు ఆపుకొనలేక పోయెను. టాంగాను కుదుర్చుకొని, కోపర్గాం రైలు నిలయమునకు వెళ్లెను. కాని వారు వెళ్లవలసిన రైలును అందుకొన లేక పోయిరి. అసంతృప్తితో, ఆ రాత్రి రైలు నిలయములో వుండిరి. మరుసటి రోజు వేకువ ఝామున రైలు ఎక్కిరి. మన్మాడుకు సురక్షితముగ చేరిరి. అచ్చట వారికి తాము అందుకొనలేక పోయిన రైలు ప్రమాదమునకు గురియై తాము ఎక్కవలసిన డిబ్బ తునియలుగ విరిగిపోయెను యని తెలిసికొనిరి. ఈ సంఘటన కూడ బాబాకు తనపై మరియు కుటంబము పై బాబాకు గల ప్రేమ మరల తెలిసెను.

వైద్య 1912 మరియు 1916 సం.లలో మరల శిరిడి యాత్ర చేసెను. ప్రతి శిరిడి ప్రయాణములోను తన పై బాబాకు గల దయార్ద్ర హృదయమును మరియు ప్రేమను చూచి ఆనందమున మునిగెను. 1916 సం.న వైద్య బాంద్రాలో

నివాస మేర్పరచుకొనెను. ఒకరోజు ఒక భిక్షకుడు వైద్య యింటికి వచ్చెను. ఒక పైసా యడిగెను. వసారాలో వున్న వైద్య కుమారుడు యింటిలోనికి పోయి, ఒక పైసా తెచ్చియిచ్చెను. ఆ భిక్షుకుని బాబా యని తలచెను. తరువాత వైద్య బయటికి వచ్చి, భిక్షకునికి నమస్కరించెను. ఆయన రూపురేఖలు బాబాను పోలియుండెను. ఆ సన్యాసిని యింటిలోనికి పిలిచెను. ఆ సన్యాసి యింటిలోనికి వెళ్లి, పప్పులు మరియు ధాన్యములను కోరెను. వైద్య ప్రేమతో వాటిని యిచ్చెను. భిక్షను గైకొని, ఆ సన్యాసి యిలా పలికెను" ఇప్పుడు నీకు తృప్తిగా వున్నదా. ఇచ్చట నేను నీతో వున్నాను. నీవు శిరిడికి రావలసినయవసరము లేదు" వైద్య తరువాత శిరిడి వెళ్లలేదు.

జీవితమున కష్టములు కలుగును. కాని వైద్య వాటిని సంతోషముతో ఎదుర్కొనెను. వైద్యకు, బాబా ఎల్లప్పుడు తనకు సహాయపడి రక్షించునని, నిశ్చయముగ తెలియును.

(పరిచయముః సాయిబాబా జీవిత చరిత్రము –

భాగము 3 పూజ్యాశ్రీ నరసింహస్వామిజి)

అధ్యాయము 32

రామచంద్ర రామకృష్ణ సమంత్

బాబా, దాబోల్కరును ప్రేమించెను. బాబా ప్రేమ యొక్క సువాసన దాబోల్కరు అల్లుడగు సమంత్ పై కూడ వ్యాపించెను. సమంత్ సాంప్రదాయిక కుటుంబములో జన్మించెను. ఇతని ముత్తాత ప్రసిద్ధికెక్కిన వర్కరి. పండరీపురమునకు యాత్రలు చేయుచుండును. ఆషాడ ఏకాదశి రోజు తప్పక పండరీపురమునకు వెళ్లును. ఇతని తాతగారు, విఠలుని మరియు శంకరుని పూజించువారు నామ జపములందు, ధ్యానము నందు, భగవన్నాను సంకీర్తనల యందు చాలా కాలము వెళ్లబుచ్చును. ఇతని తండ్రి పూర్వీకుల సాంప్రదయమును కొనసాగించెను. అనేక మారులు పండరీపురమునకు యాత్రలు చేసెను. ఇలాగు, పసివాడు సమంత్ ఆధ్యాత్మిక వాతావరణములో పెరిగెను. కాని అతని విద్య సమంతను ప్రతికూలమైన దారిలోకి లాగెను. అతని ఆధ్యాత్మిక మరియు మత సంబంధమైన భావములను అణచి వేసెను.

సమంత్ కుటుంబమునకు బాబాకు ఏమి సంబంధము లేకుండెను. 1911 సం.న సమంత్, దాబోల్కరు కుమార్తెను

వివాహమాడెను. వివాహమయిన కొద్ది కాలములోనే వంశపారంపర్యముగ వచ్చు శ్వేతధాతు నష్టరోగ సూచనలు కనిపించెను. దీనికై చికిత్సలో, నియమబద్ధమైన ఆహారము తీసికొనవలసి వచ్చెను. రాత్రుల యందు గట్టి పదార్థముల ఆహారము భుజింపరాదు. దాబోల్కరు బాబాకు శరణుజొచ్చి, సమంత్‌ను శిరిడి పిలిచికొని వెళ్లెను. శిరిడీలో అందరు వంగి బాబాకు నమస్కరించుచుండిరి. శ్యామా, అతను గురుపాదములకు నమస్కరించుటకు, కష్టపడుచున్నాడు" అని చెప్పెను. బాబా తరువాత తన వరదహస్తమును అతని తలపై వుంచి "భగవంతుడు మేలు చేయును" అని చెప్పెను. బాబా పలుకులు నిజముకాగా సమంత్ ఆ క్షణము నుంచే ఆరోగ్యము కుదుటబడసాగెను. సమంత్ త్వరలోనే రాత్రి యందు గట్టి యహారమును తినుటకు ప్రారంభించెను. అయినను ఔషధములు వాడుటను కొనసాగించెను. మూత్రమును, క్రమ పద్ధతిలో, పరిశోధనకిచ్చెను. చివరకు సమంత్ పూర్తిగ ఆరోగ్యవంతుడయ్యెను. తన కుటుంబ సభ్యులతో ఎప్పటివలె ఆహారమును భుజించెను. ఈ సంఘటన అతనిలో మంచి మార్పును తెచ్చెను. బాబా యందు నమ్మకము అనేక రెట్లు హెచ్చెను.

ఫిబ్రవరి నెల 1915 సం.న సమంత్, బాబా తన యందు

శ్రద్ధ వహించుటను, తన పై గల ప్రేమను తెలిసికొనెను. ఆ నెల మొదటలో, తాను అనారోగ్యం పాలై, కోలుకొనుచుండెను. ఒకరోజు మూర్ఛవచ్చు సమయమున పడక నుండి లేవ యత్నించెను. కాని క్రింద పడిపోయెను. అతని శిరస్సు, వేగముగ నేల మీద మోదుకొనెను. శబ్దము విని అతని భార్య వేగముగ పరుగిడి వచ్చెను. అతనికి గాయము బలముగ తిగిలియుండునని భయపడెను. ఆ సమయమున సమంతుకు ఒక వింతైన దృశ్యము కనిపించెను. అతను యిలా చెప్పెను. నేను, ఎనిమిది లేక పది వ్యక్తులను నల్లని ఆకారములో, భయంకరముగ వున్న వారిని చూశాను. వారు కత్తులు, ఈటెలు, పూనియున్నారు. నన్ను చుట్టుముట్టారు. వారు యమదూతలని గ్రహించాను. నన్ను తీసికొని వెళ్లుటకు వచ్చారు. నాలో నేను యిలా పలికాను" ఇవన్నియు ఏమి" వారెందులకు నన్ను కొడుతున్నారు" నాకు ఏ బాధయు కలుగలేదు వారు నన్ను కొడుతువున్నారని తెలుసుకున్నాను"

ఆ క్షణములో ఒక ప్రకాశమైన వెలుతురు కనిపించెను. ఒక హస్తము, నల్లని భయంకరముగ వున్న వ్యక్తులను, ప్రక్కకు తొలగించినది. తరువాత వారు ప్రక్కకు తొలగి, మర్యాదతో క్రిందకు చూచుచుండిరి. తరువాత నేను తెల్లని కఫ్నీని చూసాను. ఆ క్షణమున నేను తెలివి పుంజుకొని లేచి, నా

కుటుంబ సభ్యులు నా చుట్టు వుండుటను గమనించాను. క్రింద పడినందు వలన నా కళ్లజోడు మాత్రము విరిగిపోయెను. ఇది నాకు బాబా యందు గల నమ్మకమును బలపరచెను"

(పరిచయముః సాయిబాబా జీవిత చరిత్ర - 3 వ భాగము - పూజ్యశ్రీ నరసింహస్వామి)

అధ్యాయము ౩౩

బాలకృష్ణ కపర్డే

శ్వేత కఫ్నీని ధరించి, ఒక హస్తముతో గావించిన అద్భుత లీల యిచ్చట చెప్పబడినది. ఆ లీల ఒక భక్తుని ప్రాణములను కాపాడెను. దాదా సాహెబ్ కపర్దే మనమడు కేశవ్ కపర్దే, ఈ లీల బాబా మహా సమాధి అనంతరము జరిగెనని చెప్పెను. దాదా సాహిబ్ కపర్దే కుమారుడు బాలకృష్ణ యను బాబా సాహిబ్ (చి.ప. 33.0), ఒకసారి భోపాలు నుండి కారులో పచ్‌ముడికి పయనించుచుండెను. దారి రమారమి నిలువుగా వుండి ఎక్కుటకు చుట్టయినదిగా వుండెను. ఇంకొక ప్రక్కన లోతైన లోయ.

వారు మలుపు తిరుగునపుడు, (ఎదురుగా వచ్చు బండ్లు కనబడునందు వలన), ఎదురుగా వచ్చు కారు ఒకటి ఢీకొనెను బాలకృష్ణ కారు లోయలో పడిపోయెను. నిరాశ చెంది బాల కృష్ణ, తమను రక్షించమని బాబాను బిగ్గరక పిలిచెను. ఆ సమయమున, తెల్లని కఫ్నీని ధరించిన ఒక వ్యక్తి హస్తము, కారు తలుపు తెరచుటను చూచెను. తరువాత జరిగినది, వారు ఒక బండపై వుంచబడిరి. కారు చీకటి అగాధమున దూసుకొని పోయినది. కారు డ్రైవరు మరియు బాలకృష్ణ యిరువురు, నెత్తిపై గీఱలతో మినహాయించి వేరేమి గాయములు తగులకుండ, బ్రతికిరి.

కొద్ది రోజుల తరువాత కారు, లోయ నుంచి తీయబడెను. అది తుక్కతునియలుగా విరిగిపోయెను. బాబాయే కారు తలుపు తెరిచి, వారిని బండపై కూర్చుండ జేసెనని వేరే చెప్పనక్కరలేదు.

అధ్యాయము - 34

విఠల్, ఎన్.వైద్య

విఠల్, ఎన్.వైద్య బాబా భక్తుడు 1911 సం.న శిరిడి వచ్చెను. ఒకసారి అతనికి తీవ్రమగు నిమోనియా జబ్బు చేసెను. జ్వరము హెచ్చుగ 21 రోజులు తగ్గక వుండెను. డా.చిప్కరు అతనికి చికిత్స చేసెను. ఎన్ని మందులు వాడినను పని చేయలేదు.

21వ రోజున రాత్రి 9 గం.లకు జీవితమున, మార్పు కలిగించిన ఒక అనుభవమును గడించెను. అతనిపై విచారముతో వున్న కుటుంబ సభ్యులు "బాబా వచ్చియున్నారు. జొన్న రొట్టె మరియు ఉల్లిపాయలు యివ్వండి" యని అతను బిగ్గరగ కేకలు వేయుటను చూచిరి. వారు జ్వర తీవ్రతలో అతను అలా వదురుచున్నాడని తలచిరి. వారికి బాబా కనబడలేదు. అతడు కోపముతో వారిని గది నుండి బయటకు తరిమి వేసెను. వారు గది బయటికి వచ్చిరి. అతను చెప్పునదంతయు వినగలిగిరి. బాబా అతనితో సంభాషించుటను ఆశ్చర్యముతో వినిరి. బాబా, యిద్దరు వ్యక్తులను వెంటనే బయటికి పొమ్మని చెప్పెను. అతనిని గొనిపోవుటకై వచ్చితిమని

వారు పట్టుబట్టిరి. బాబా దానికి సమ్మతింపక, సటకాను వేగముగ నేలపై మోదెను. అతని కుటుంబీకులు, మరల ఏమియు వినరైరి. ఆ వ్యక్తులు వెడలి పోయిరి. బాబా వైద్యతో ఒక పెద్ద గిన్నెడు చల్లటి నీరు త్రాగమని చెప్పి వెడలెను.

వైద్య తన కుమారుని పిలిచి, పెద్ద గిన్నెలో చల్లటి నీరు తీసికొని రమ్మనెను. అతడు బాబా, నాన్న గారి సంభాషణలు వినినందు వలన అలాగే చేసెను. వైద్య నీరు త్రాగెను. చెమటలు పట్టి జ్వరము తగ్గెను. అతని కుమారుడు వైద్యునికి చెప్పెను. అతడు వచ్చి జ్వరము చల్లటి నీరు త్రాగుటవలన తగ్గినందులకు ఆశ్చర్యపడెను. మరసటి దినము డాక్టరు ఇంకొక సూది మందు వేసి, వైద్య అపాయ స్థితి దాటెను యని చెప్పెను. బాబాకు తన భక్తుల యందలి ప్రేమను ఈ లీల తెలుపుచున్నది.

(సాయి బాబా జీవిత చరితము భాగము 3 పూజ్యశ్రీ నరసింహ స్వామి)

అధ్యాయం - 35

దత్తాత్రేయ దామోదర్ రస్నే

(నానా సాహోబ్ రస్నే)

నా నాన్నగారు బాబా యొక్క ప్రాచీన భక్తుడు. నానా సాహెబ్ చందోర్కరు వెళ్ళిన సమయముననే నాన్నగారు కూడా బాబాను దర్శించిరి. అప్పుడు నాన్నాగారికి సంతానము కలుగలేదు. అందులకై బాబా వద్దకు ఆశీర్వాదము పొందుటకు వెళ్లిరి. సుమారు 1895 సం.న ఒక భక్తుడు చక్కని గోవా మామిడి పండ్లను పంపెను. ఇందులో ఆరు మామిడి పండ్లను తీసి వేరుగా వుంచి బాబా మిగిలిన వాటిని భక్తులకు ప్రసాదముగా పంచెను. అక్కడ వున్న వారు మిగిలిన ఆరు పండ్లను కుడా పంచమని చెప్పిరి. నేను కొన్నింటిని దామ్యా (నాన్నగారు) కొరకు వుంచాను అని బాబా చెప్పెను. దామ్యా యిక్కడ లేదు కదా అని చెప్పిరి. దామ్యా కోపర్గాంకు వచ్చి చేరెను. ఇంక కొద్ది సమయములో ఇక్కడకు వచ్చును అని బాబా చెప్పెను. అనతి కాలంలోనే నాన్నగారు షిరిడీకి బాబా వద్దకు వచ్చి, పూవుల హారము, చందనము సమర్పించిరి. తర్వాత బాబా నాన్నగారితో "దామ్యా మామిడి పండ్లను తీసుకొనుము, తినుము మరియు చావుము" అని పలికెను.

ఈ పలుకులకు నాన్నగారు దిగ్భ్రాంతులైరి. అక్కడే వున్న మహల్సాపతి బాబా పాదముల వద్ద మరణించుట యొక ఆశీర్వాదమే కదా యని సమర్థించెను. కాని బాబా తరువాత చెప్పినవి నాన్నగారికి ఓదార్పునిచ్చెను. నీవు పండ్లను తినకుము. నీ చిన్న భార్యకు యివ్వుము. మొదట నీకు యిద్దరు కుమారులు కలుగుదురు. మొదటి కుమారునికి దౌలత్షా రెండవ వానికి తానాషా అని పేర్లు పెట్టుము అని బాబా చెప్పెను. నాన్నగారు తన నివాసమునకు (అహమ్మదు నగర్) వచ్చి చిన్న భార్యకు మామిడి పండ్లనిచ్చిరి. బాబా చెప్పిన ప్రకారము పెట్టవలసిన పేర్లను ఒక నోటు పుస్తకమున వ్రాసుకొనిరి. ఒక సంవత్సరము తరువాత నేను జన్మించాను. నాకు 15 మాసములు వున్నప్పుడు, నాన్నగారు నన్ను బాబా వద్దకు తీసుకు వెళ్లి ఏమి పేరు పెట్టవలెనని అడిగారు. బాబా, మరచిపోయావా. నీ నోటు పుస్తకములో 3వ పుటలో వ్రాసుకొన్నావు కదా. నేను దౌలత్ షా అని పేరు పెట్టమని చెప్పలేదా అని పలికెను.

నా ఐదవయేట నన్ను అక్షరాభ్యాసము కొరకు షిరిడీకి పిలచుకుని వెళ్లిరి. సాయిబాబా నా చేతితో పలకలో వ్రాయించిరి. తరువాత నన్ను షిరిడీలో బడికి తీసుకువెళ్ళారు. నాకు పెళ్ళి చేయదలచినప్పుడు 4 జాతకములు వచ్చెను. దానిలో ఒకటి 2500 రూ.లు, 3000 రూ.లు వరదక్షిణతో వచ్చెను. నా

నాన్నగారు నాలుగు పిల్లల జాతకములను బాబా వద్ద వుంచిరి. వాటిలో పేద పిల్లను బాబా ఎంపిక చేసిరి. ఆ పిల్లనే నేను వివాహము చేసుకున్నాను. నా పెళ్ళి పండరీపురములో జరిగెను. పెళ్ళికి బాబాను ఆహ్వానించిరి. బాబా నేను ఎప్పూడూ నీతోనే వుంటాను భయపడకుము. నీవు ఎప్పుడు నన్ను తలచెదవో నేను నీతో వుంటాను అని చెప్పిరి. కాని మా నాన్నగారు బాబాను బలవంతము చేయగా, భగవంతుని ఆజ్ఞ లేనిదే నేను ఏమి చేయలేను అని బాబా పలికిరి. నేను శ్యామాను నా ప్రతినిధిగా పంపెదను, అనియు బాబా చెప్పారు. శ్యామా పండరిపురములో నా పెళ్ళికి వచ్చెను.

నా యొక్క కనిష్ఠ సహోదరునికి కూడా బాబా చెప్పినట్లే నామకరణము చేసిరి.

నాకు ఇద్దరు కుమార్తెలు. ఒక కుమారుడు జన్మించిరి. వారు మూర్ఛరోగమున పుట్టిన కొలది నెలలకే మరణించిరి. నా భార్య ఆరోగ్యము క్షీణించెను. నేను వ్యాకులతో వుంటిని. నేను బాబాను, నాకు పుట్టి త్వరగా మరణించు చాలా మంది పిల్లల కన్నా నాకు దీర్ఘాయువును గల ఒక సంతానమును ప్రసాదించుమని ప్రార్థించాను. నాకు బాబా కలలో కనిపించి మూల నక్షత్రముతో జన్మించిన మగ శిశువు తల్లిదండ్రులకు

హాని జేయున కావున అపాయకరమగు ఆ మగశిశువును నేను నీ దగ్గర నుంచి తీసివేశాను అని చెప్పారు. నేను కలలో బాబా హృదయము పై సూర్యుని వలె గుండ్రాకారముగ ప్రకాశించు వలయమును చూసాను. బాబా నా శిశువును తన తొడపై యుంచుకొని కూర్చుని యుండుటను చూచితిని. నేను నీకు మంచి శిశువును ప్రసాదించెదను. భయపడవలదు అని పలికారు. ఇంతలో మా కుటుంబము అహమ్మదు నగరు నుంచి పునాకు బదలీయైనది. నేను యింటికి వెళ్ళి ఆ మగశిశువు మూల నక్షత్రములో జనియించి యుండుటను, ఆ శిశువు జాతకము నుండి తెలుసుకొన్నాను. 15 నెలలకు తర్వాత నాకు మగశిశువు జన్మించెను. అతడి జీవించియున్నాడు. ఇది 1918లో జరిగెను.

నాకు బాబా యెడల భక్తి విశ్వాసములు అధికమయ్యెను. ఇతర సాధువులను కూడా బాబాలాగే యెంచెదను. నా సద్గురువు సాయినాధుని నమస్కరించెదను అని చెప్పడమయినది. 1927 సం.న ఖేడ్గావ్ పేట (Khedgaon Pet) లో నారాయణ మహరాజును దర్శించి సాయిబాబా నామమునే మననము చేసితిని. ఆయన నాతో నీ గురువు పరమగురువు ఆయన నా కన్నా శ్రేష్ఠుడు. ఇక్కడ ఎందులకు వచ్చావు. నీ ప్రారబ్ధ సంచితములు అక్కడే వున్నవి. నీ సద్గురువు

ఎంపిక చాలా బాగున్నది. అక్కడికి వెళ్ళు. నీ పరమార్థమును సంపాదించు కొనెదవు అని పలికిరి. పైన పేరాలో (Paragraphs) చెప్పబడిన నా కుమారుని జననమునకు ముందే యిది జరిగెను.

1927 సం.న నాకు రోజులు అంతగా బాగుగా లేవు. నా ఆరోగ్యము కూడా బాగా లేదు. నేను జున్నూరుకు 2 మైళ్ళలో (పునా నుండి 40 మైళ్ళు) వున్న సీతా ఉత్తరేశ్వర్ (అనగా శివా) ఆలయమునకు వెళ్ళాను. ప్రతి ఆదివారము భగవంతుని దర్శించుకొనేవాడిని. ఒక ఆదివారము రాత్రి 9 గం.లకు భగవంతునికి పువ్వులు అర్పించాను. సాయిబాబాకు నమస్కారము అని చెప్పాను. సాయిబాబా రూపమును అక్కడ ఏర్పడిన కాంతిలో చూశాను. తరువాత నా ఆరోగ్యము అభివృద్ధి అయ్యెను. నాకు ఉత్సాహము అధికమయ్యెను. అక్కడ జానకీ దాసు అను యోగి పుంగవును సాయి నామమును ఉచ్చరించుచు దర్శించాను. ఆయన నీవు సాయిబాబాను తీవ్రముగా కొలుచునప్పుడు నా వద్దకేల వచ్చావు. సాయిబాబా పాదములను నేనే మ్రొక్కెదను, అని పలికిరి. నేను ఆ రాత్రి నా నివాసములో నిదురించాను. నాకు కల వచ్చినది. అందులో నీ యొక్క శరీరమును, మనస్సును నాకు భిక్షగా నిమ్ము అనిరి.

నేను కలలో బాబాతో: భిక్ష నిచ్చి తరువాత నా తండ్రి గారికి తెలిపెదెను.

బాబా: నీ తండ్రిగారి అనుమతి లేకుండా ఎలా భిక్ష నిచ్చెదవు.

నేను: నా జీవితానికి నేనే యజమానిని. నా తండ్రిగారికి యితర సంతానములు గలరు మరియు నీవే సంతానములను అనుగ్రహించావు. ఇందులో అడ్డు చెప్పడానికి ఏమున్నది.

తరువాత సాయిబాబా నా శరీరమును తన చేతిలోనికి తీసుకొని ఆయన జేబులో వేసుకొనెను. నన్ను ఆయన హృదయము దగ్గర పదిలపరచి వుంచుకొనినందులకు నేను పరమానందమును పొందాను.

నేను మేల్కొనినంతనే మిగుల సంతసము నందితిని. నా మనస్సు ఉదాసీనత, వైరాగ్య స్థితిని పొందెను. బయటి విషయములకు ఇంతకు ముందర వలె నా మనస్సు ఆకర్షింపబడలేదు.

రెండు లేక మూడు నెలల తరాత ఫాల్గుణము నెలలో పండరీపూరులో నాకు ఒక మగశిశువు జన్మించెను. 15 నెలల తర్వాత నేను, మా నాన్నగారు షిరిడీకి వెళ్ళాము. నాన్నగారు

సాయిబాబాను నాకు ఇంకొక కుమారుడు జన్మించవలెనని ప్రార్థించెను. 1931లో నాకు మరల మగశిశువు జనియించెను. ఆ శిశువునకు సాయిదాసు అని పేరు పెట్టడమైనది. ఆ శిశువునకు రెండవ రోజున జ్వరము చాలా తీవ్రముగ వచ్చెను. సాయిబాబా ఊది తీర్థమును యిచ్చాను. బాబా యొక్క వస్త్ర పీలికలు, తాయెత్తులో వుంచి శిశువునకు కట్టబడినది. శిశువు కోలుకొని ఆరోగ్యము బాగుపడెను. శిశువునకు ఒక సంవత్సరమప్పుడు షిరిడీకి తీసుకొని వెళ్లాము. అభిషేకము చేశాము. సమాధికి వస్త్రములు బహుకరించాము. బ్రాహ్మణుల సంతర్పణ జరిపాము.

1931 సం.న గాజుల వ్యాపారము ప్రారంభించాము. బాబా అనుమతితో శ్రీ సమర్ధ సాయినాధ్ అండ్ కో అను పేరు పెట్టాము. చిత్రపటము ముందర చీట్లు వేసి బాబా అనుమతి సంపాదించాము. భగవంతుని సాన్నిధ్యముతో గాజుల వ్యాపారము నడిపాము.

నేను ఎవరికైనను బాబా ఊదిని, తీర్థ ప్రసాదమును యిచ్చిన అది వారికి మేలు చేయుచుండెడిది.

01-09-1932లో మేము మధురా పట్టణమునకు తీర్ధయాత్ర వెళ్యాము. అక్కడ నాకు కలరా సోకినది. నేను

మరణ పట్టులో వున్నాను. నాన్నగారు నా ఆఖరి కోరిక ఏమిటని అడిగారు. నన్ను షిరిడీకి తీసుకొని వెళ్లమన్నాను. నేను మరణించిన నన్ను అక్కడే దహనము చేయమన్నాను. ఏలన బాబాయే నాకు శ్రీకృష్ణుడు. నా శిరము దగ్గర బాబా ఫోటో వుంచారు. అగరవత్తులు వెలిగించారు. మధురలో నాకు అప్పుడప్పుడు బాబా ఊది, తీర్థమునిచ్చిరి. ఒక రోజు అర్ధరాత్రి నా వదిన గారు సుభద్రాబాయికి ఆవేశము వచ్చెను. ఉనావా (సిద్ధపూర్, గుజరాత్) అను పూరిలోని మిరదతర్ (Mira-datar) అను సాధువుని చైతన్యం ఆమెలో ప్రవేశించెను. (ఆయన ప్రసిద్ధమైన ముసల్మాను సాధువు) ఆయన యిలా చెప్పెను. మీరు సాయిని పిలుచుచున్నారు. ఆయన ముదుసలివారు, కదలలేరు. ఆయన నా మామా, (Kaka) నన్ను పంపారు. భయమేమీ లేదు. రేపు అతని ఆరోగ్యము కుదుట బడును. రోగికి ఒక గ్లాసు (cup) కాఫి యివ్వండి. నేను బాబా ఊది కలిపి కాఫీ తాగాను. జ్వరము తగ్గెను. విరేచనములు ఆగిపోయినవి. నాకు ఆరోగ్యము తొందరగా చేకూరుటను చూచి వైద్యుడు ఆశ్చర్యపడెను. నేను సాయి వైద్యులకు వైద్యుడు, ఆయన పవిత్ర ఊది నన్ను కాపాడెను అని బదులు చెప్పాను.

నేను చిన్నతనమున సుమారు 7 సం.ల ప్రాయమున,

షిరిడీకి వెళ్ళినప్పుడు బాబా పాదములను ఒత్తుచుంటిని.అప్పుడు బాబా దగ్గరున్న పిల్లలకు మిఠాయిలు పంచుచుండెను. నా దృష్టి మిఠాయిల పరమయ్యేను. బాబా కాలు వత్తుట సడలెను. దగ్గరున్న మా అమ్మ నువ్వు మిఠాయి వైపు ధ్యాస చూపుతున్నావు. బాబా సేవలో పొరబడుతున్నావు అని చెప్పుచు నన్ను కొట్టెను. వెంటనే బాబా మా అమ్మను ముదుసలి వనితా నీవు ఎందులకు బాలుని కొట్టెదవు అని అడిగెను. ఆమె బాబాతో నాకు బాబా సేవను చక్కగా చేయుటకు ఆశీర్వదించుము అని చెప్పెను. బాబా నీ కుమారుడు నాకు చక్కగా సేవలు చేయును. భగవంతుడు వానికి స్వచ్ఛమైన కోరికలను ప్రసాదించును. నీవు భయపడకుము అనిరి.

నాకు 12 సం.ల ప్రాయమున, నేను నా బంధువు షిరిడీకి వెళ్లాము. మా వద్ద 100 రూ.లు వుండెను. బాబా మమ్ముఁలను ఒకసారి 10 రూ.లు, మరొకసారి 25 రూ.లు దక్షిణ యడిగెను. నా బంధువుల జేబులో 25 రూ.లు పైకము మిగిలెను. మేము అహమద్ నగరుకు బాబాకు దక్షిణ కొరకు, మా తిరుగు ప్రయాణమునకు సరిపడు డబ్బులు పంపమని వ్రాసాము. ఆ రోజు సాయంత్రము బాబా 26 రూ.లు దక్షిణ యడిగెను. నా బంధువు మా దగ్గర డబ్బులు సరిపోయినవి. మా తిరుగు ప్రయాణమునకు డబ్బలు కావలెను అని చెప్పెను. బాబా వెంటనే నీ జేబులో 25 రూ.లు గలవు. ఎందుకు ఈ హంగామా.

నీవు పైకమునకై వ్రాసిన డబ్బు మనియార్డరు రేపు వచ్చును. కాబట్టి భయపడకుము అని పలికెను. అప్పుడే నా బంధువు 25 రూ.లు బాబాకు యిచ్చెను.

ఎవరి వద్దనుండి నైనను నేను కానుకలు తీసికొనిన వారికి పలురెట్లు తిరిగి యివ్వవలసి యుండును అని బాబా చెప్పెడివారు. అనగా భగవంతుని నీ హృదయముతో సమర్పించిన కానుకలకు పలు విధములుగా తిరిగి వచ్చి చేరును.

బాబా సహస్ర నామ శ్లోకం 654

భక్త రాస్న్యాది సర్వేషా మమోఘాభయ (అమోఖ + అభయ) సంప్రదాయ నమః

రాస్నే మొదలైన భక్తులందరికి వ్యర్థము కాని ఫల దాయకమైన రక్షణనిచ్చు గురు పరంపర గల సాయికి నమస్కారము.

ఇన్ని అనుభవములు గడించిన భక్త రాస్నే జీవితము మిగుల పావనము కదా

(భక్తుల యను భవములు పూజ్యశ్రీ బి.వి. నరసింహస్వామి)

అధ్యాయము - 36

చిన్నవి మరియు పెద్దవియగు జంతువుల యందు బాబా యొక్క ప్రేమ

బాబా ప్రేమ, మేకలలు, పులులు మరియు గుఱ్ఱములకు కూడ విస్తరించినది.

శ్రీ సాయి సచ్చరిత్రలో 46వ అధ్యాయములోని రెండు మేకల కథ

ఒకసారి బాబా మేకల మందలలో రెండింటిని ఆనవాలు పట్టెను. వాటిని ఎక్కువ ధరకు అనగా 16 రూ.లు యిచ్చికొనెను. వాటిని లాలించి, వేరుశెనగల పప్పును పెట్టెను తాత్యా మరియు శ్యామా బాబాతో "మీరు ఏల ఈ బేరములో మోసపోయితిరి" యని యడిగిరి. బాబా యిలా చెప్పెను.

ఈ మేకలు పూర్వ జన్మమున అన్నదమ్ములు వారిరువురు మొదట అన్యోన్యముగా వుండిరి. పిదప బద్ధవైరులైరి. ఒకరినొకరు కొట్టుకొని అదే స్థలములో మరణించిరి. వారు మేకలాగా యిప్పుడు జన్మించిరి. బాబా మేకలపై ప్రేమతో కనికరము చెంది, వాటిని ఖరీదు చేసి, ఆహారము పెట్టె వాని యజమానులకే తిరిగి యిచ్చివేసెను.

మరియొక మారు ఒక మేకపిల్ల నిట్టూర్పుతో సభా మండపమునకు వచ్చి, మరణించెను. దీనిని గమనించి అచ్చటనే వున్న శ్రీమతి తార్కడ్ బాబాతో) మేక పిల్ల మరణించినదని చెప్పెను. కాని బాబా మేక పిల్ల అలసట ఎండవేడిమి వలన మూర్ఛనొందియున్నది. కాని శ్రీమతి తార్ఖడ్ దానికి ఊపిరి ఆడలేదని చెప్పెను.

చివరకు బాబా, రేకు డబ్బాలో నీళ్ళను తీసికొని, మేకపిల్లకు ప్రదక్షిణము చేసి, చుట్టూరా, నీరు పోసెను. నోటిలో కొంచెము నీరు పోసెను. మేకపిల్ల పునిరుజ్జీవిగా చేయబడి, సభా మండపము నుండి బయటకు వెడలిపోయెను. బాబా "వాణి" లో దీనిని గురించి విస్తారముగ చెప్పబడియున్నది.

శిరిడీలో, మహాదేవుని మందిరము ముందు పులియొక్క సమాధిని చూచెదము. ఇదియే బాబా పులికి యిచ్చిన సద్గతి సంఘటనమును తెలియజేయును దీని వివరములు శ్రీ సాయి సచ్చరిత్రలో 31వ అధ్యాయమున చదువరులు చూడగలరు.

అశ్వము శ్యామకర్ల సమాధిని లెండిబాగ్ లో చూడనగును. ఈ అశ్వము బాబా ఆరతులలో, చావడి ఉత్సవములలో నృత్యము చేసెను.

శ్రీ సాయి సచ్చరిత్ర 47 వ అధ్యాయము నందు చెన్న బసప్ప (కప్పీ) మరియు వీరభద్రప్ప (పాము) కథ యివ్వబడియున్నవి. బాబా, వారి గత జన్మ వివరములను మరియు మరు జన్మ యందు గూడ కొనసాగిన వారి శత్రుత్వము గూర్చి చెప్పియున్నారు.

శిరిడీలో దాము అన్నా ఒకసారి సంతర్పణకు బాబాను ఆహ్వానించెను. తాను పాల్గొనుటకు వీలు కానందు వలన, బాబా సేవకుడు బాబా పటేల్‌ను ఆహ్వానించమనెను. తక్కువ జాతి కులమునకు చెందిన వాడని అతనిని కసరకూడదని చెప్పెను. దాము, బాబా అందరిని సమముగా చూచుటకు గ్రహించినవాడు.

దాము యింటికి వెళ్లి, ఘనమైన ఆహారమును తయారుగావించెను. ఒక పళ్లెములో ఆహారమును వుంచి, బాబాకై ప్రత్యేకముగ వుంచెను. అప్పుడు, ఒక నల్ల శునకము వచ్చి పళ్లెములోని ఆహారమును తృప్తిగ భుజించెను. దాము ఆ శునకము ఆహారము గైకొను వరకు వేచి యుండి, నమస్కారము చేసెను. తరువాత అతిథులకందరికి భోజనము పెట్టెను. బాబా సేవకుడు బాబా పటేలును తన ప్రక్కన కూర్చుండబెట్టి, మిగిలిన అతిథుల వలె, అతనిని సత్కరించెను.

ఒకసారి డెంగ్లే వెండి పళ్లెములో బాబా భుజించుటకై ఆహార పదార్థములను వుంచి, బాబా ముందర వుంచెను. బాబా ఏదో కేకలు వేయగ ఒక నల్లకుక్క వచ్చి పళ్లెములోని కొంత ఆహారమును పుచ్చుకొనెను. "ఈ పిచ్చికుక్క కొఱకు నేను యింత శ్రమ తీసికొనినానా" యను ఆలోచన అతని మనస్సులో లేచినది. వెంటనే బాబా పళ్లెమును విసిరివైచి "తీసికొని పొమ్ము" యని చెప్పెను.

అధ్యాయము - 37
హజరత్ దుర్వేష్ హాజి మోహమ్మదు సిద్ధిక్ ఫాల్కే

శ్రీ సాయి సచ్చరిత్ర 11వ అధ్యాయమున సిద్ధిక్ ఫాల్కేను గురించి చెప్పబడియున్నది. బాబా అతనికి వేసిన ప్రశ్నలు, అతని సమాధానములు అచ్చట యివ్వబడియున్నవి.

సిద్ధిక్ ఫాల్కే సుమారు 1841 సంవత్సరమున కళ్యాణ్ (ముంబయి)లో జనించెను. అతను భూస్వామి మరియు ధనికుడు. మక్కా మదీనా యాత్రలను చేసెను. దాదా సాహిబ్ కపర్డే 14 డిసెంబరు నుండి 23 డిసెంబరు 1911 సం.న, ఫాల్కే శిరిడికి వచ్చిన దానిని గురించి తన శిరిడి డైరీలో

తెలిపియున్నారు.

గొప్ప చదువరి యగు దాదా సాహిబ్ ఫాల్కేను గురించి, అతను ఒక సాధువర్తి, కర్మ మార్గమును అనుసరించువాడు, తెలివైన వ్యక్తి యని చెప్పియున్నారు. బాబా ఫాల్కేను మిక్కిలి యిష్టముతో చూచెను మరియు అతని కోరికను అనుగ్రహించెను.

శిరిడికి వచ్చినపుడు ఫాల్కేకు ఒక స్వప్నము కలిగెను. అందులో తనను ముగ్గురు స్త్రీలు మరియు గ్రుడ్డి స్త్రీ ఒకతె, సంతోషపెట్టుటకు వచ్చిరి. కాని ఫాల్కే వారిని తన్ని తరిమివేయుదనని చెప్పుచు బయటకు పొమ్మని ఆదేశించెను. బిగ్గరగ ప్రార్థన చేసెను. ఆ ప్రార్థనను విని వారు పారిపోయిరి. తరువాత అందరిని, గ్రామమునంతటిని ఆశీర్వదించెను. ఫాల్కే స్వప్నము యొక్క అంతరార్థమును ఈక్రింది విధముగ గ్రహింపవచ్చును. ముగ్గురు స్త్రీలు త్రిగుణములు. గుడ్డిదగు స్త్రీ మాయ. వీరు జీవాత్మమును స్వాధినమందు వుంచుకొనుట అనగా సంతోషపరచుటకు చూచెదరు. జీవాత్మ పరమాత్మల ఐక్యము వీరు అడ్డుకొనుటచే సంభవింపదు. వీరలను బయటకు పొమ్మనుట, త్రిగుణా రాహిత్యము పొందుటకు చేయు ప్రయత్నములు. ఫాల్కేకు ప్రార్థనల వలన వీరలను

బయటకు గెంటుటకు, శక్తి కలుగును.

ఈ విషయము శ్రీ మద్భగవద్గీత యందు, 4వ అధ్యాయమున 26వ శ్లోకము నందు చదువరులు గమనింపవచ్చును. – "భక్తితో కూడిన సేవ, అన్ని సమయములందును, తప్పక, త్రిగుణా రాహిత్యమును పొందుటకు శక్తిని కలుగజేయును."

ఆత్మ సాక్షాత్కారమును పొందిన గురువే శిష్యుని, ఆధ్యాత్మిక ప్రగతిలో క్రమముగా ఒక మెట్టు పై నుండి యింకొక పై మెట్టుకు తీసికొని పోగలరు. అందువలన జీవాత్మ త్రిగుణ రాహిత్యమును పొంది, మాయను జయించుటకు, సద్గురువు కటాక్షము మిక్కిలి యవసరము.

దాదా సాహిబ్ బాబా వద్ద కూర్చొనినపుడు యిలా చెప్పారు. "అతను (ఫాల్కె) మర్మ అవయవముల పై చేతులపై దెబ్బలు తినెను. నూనె పూసికొనెను. ఇటు, అటు సంచరించెను. మలము బయటకు వెలువడెను. అగ్ని వద్ద కూర్చొనినప్పుడు ఉపశమనము కలిగెను.

ఇచ్చట దెబ్బలు తినుట అనునది ముగ్గురు స్త్రీలు మరియు గ్రుడ్డి స్త్రీని ఫాల్కే బయటకు పొమ్మనుట. నూనె,

ప్రార్థనకు సంకేతము ప్రార్థనతో త్రిగుణములను మరియు మాయను దాటవచ్చును. మలము బయటకు వచ్చుట యనునది, సంచిత వర్మ వెలువడుట. గురువు తన బిడ్డలను పరీక్షించి తన వద్దకు చేర్చుకొనును.

సిద్ధిక్ ఫాల్కే, కుర్షీద్ యను కన్యను వివాహమాడెను. ఇద్దరు కుమారులు కలిగిరి. వారి పేర్లు, గులామ్ ముస్తఫా మరియు మహమ్మద్ ముక్రమ్. ఇతని వంశీయులు, కళ్యాణ్లో, ఫాల్కేవాడాలో నివసించుయున్నారు. (చి.ప. 37.0) అందరు బాగా చదువుకున్న వారు. ఫాల్కే స్వచ్ఛమైన తెల్లని బట్టలను తొడుగును. ద్వారకామాయిని పేడతో, అలికినప్పుడు బాబా ఫాల్కేను, అచ్చట నేలలో కూర్చొనమని, చెప్పును. ఫాల్కేకు అయిష్టముగా వుండును. కాని అతను లేచినపుడు, బట్టలు ఎప్పటివలె, తెల్లగ శుభ్రముగ వుండును.

బాబా ఫాల్కే పై మిక్కిలి ప్రేమతో వుండెను. అతని పై చాలా మర్యాద వుండెను. అతను తిరిగి వెళ్ళునప్పుడు, బాబ అతనిని 100 అడుగులు వెంబడించును.

శ్రీ సాయి సచ్చరిత్ర, 11వ అధ్యాయమున, ఫాల్కే బాబా అనుగ్రహమును పొందుటను గురించి

వివరింపబడియున్నది. బాబా శ్యామా ద్వారా మూడు ప్రశ్నలను యడిగెను.

1) "బారవీ నూతి వద్ద నున్న ఇరుకు కాలిబాటకు రాగలడా కనుగొనము"
జవాబు: ఫాల్కే అందులకు సమ్మతించెనని శ్యామా బాబాతో చెప్పెను.

2) నలుబది వేల రూపాయలు నాలుగు వాయిదాలలలో యివ్వగలరా.
జవాబు: ఫాల్కే 40 లక్షలు కూడ యిచ్చుటకు సిద్ధము యని జవాబు చెప్పెను.

3) మసీదులో మేకను కోసెదము దాని మాంసము కావలెనా లేక వృషణములు కావలెనా
జవాబు: బాబా వారి కొళంబాలో (మసీదుతో బాబా భిక్ష చేసి తెచ్చెడు భిక్ష పాత్ర) నున్న చిన్న ముక్కతో నైనా సంతుష్టి చెందెనను యని ఫాల్కే జవాబిచ్చెను.

దీని అంతరార్థముః

1) శిష్యుడు (ఫాల్కే) గురువు (బాబా) చూపిన మార్గము, కఠినమైనను దానిని సద్గురువు సహాయముతో,

సులభముగ దాటవచ్చును.

2) శిష్యుడు గురువునకు సంపూర్ణ శరణాగతి చేయుటకు సిద్ధముగా వున్నాడు.

3) శిష్యుడు (ఫాల్కే) గురువు (బాబా) యిచ్చు చిన్న ముక్కలైనా తృప్తిగా గ్రహించును.

బాబా బోధనలను ఈ క్రింది విధముగా అర్థము చేసికొనవచ్చును. బ్రహ్మమును జూచుటకు 5 వస్తువులు సమర్పించవలెను. 1) పంచప్రాణములు 2) పంచేంద్రియములు 3) మనస్సు 4) బుద్ధి 5) అహంకారము మరియు ఈక్రింది యోగ్యతలు అవసరము:

1) స్వేచ్ఛనందుటకు (బంధముల నుండి కృత నిశ్చయుడై విడివడుటకు) తీవ్రమైన కోరిక
2) ఐహిక సుఖ సంపదల యందు విసుగు చెందుట
3) ఇంద్రియములను లోనికి పోనిచ్చి ఆత్మను తదేక దృష్టితో చూడవలెను.
4) దుర్మార్గము నుండి బుద్ధిని మరల్చవలెను
5) ఎల్లప్పుడు సత్యమును పలుకవలెను.
6) శుభమైన దానిని, వేదాంత విషయములను

కోరుకొనవలెను

7) మనస్సును, ఇంద్రియములను స్వాధీనమందుంచు కొనవలెను (రుచులను జయించ వలెను)

8) ఫలా పేక్ష లేకుండ కర్మలను నిర్వర్తించవలెను.

9) గురువు ఆవశ్యకత ముఖ్యము

10) భగవంతుని కటాక్షము మిక్కిలి యవసరము

11) అభిమానమనే భ్రమ, ధనమందు తృష్ణ, దుఃఖమను సుడిగుండము వంటిది

12) కోరికలను / వాంఛాలను పూర్తిగ విడువవలెను.

(శ్రీ సాయి సచ్చరిత్రము 16-17 అధ్యాయములు)

ఫాల్కేను మాత్రమే గాక, మనలను అందరిని ఆత్మానంద స్థితిని పొంది, అనుభవించుటను, గ్రహించవలెననుటయే బాబా యొక్క అభిప్రాయము. దీనిని పొందుటకు బాబా కటాక్షము అవసరము

బాబా, ఫాల్కే పై ఆగ్రహమును చూపుటకు అర్థము

బాబాకు, శిష్యుడు పూర్తి శరణాగతికి సిద్ధముగా వున్నాడని తెలియును. శిష్యుడు ప్రారబ్ధమును పూర్తిగా దహించి కోల్పోవలెనని, గురువు ఆశించును. అందువలన

(బాబా) తన కోపము మరియు ఆగ్రహముతో దానిని దహించి వేసెను.

బాబా ఆగ్రహ ఆవేశములను జూచి ఫాల్కే గాబరా పడెను. ఆ పిమ్మట బాబా కొన్ని గంపల మామిడి పండ్లను కొనెను. ఫాల్కేకు పంపెను. తిరిగి ఫాల్కే వద్దకు వచ్చి తన జేబులో నుంచి 55 రూ.లు తీసి లెక్కపెట్టి, ఫాల్కే చేతిలో పెట్టెను. అప్పటి నుంచి ఫాల్కేను బాబా ప్రేమాదరములతో చూచుచు భోజనమునకు పిలుచుచుండెను. ఫాల్కే ఆనాటి నుంచి తనకిష్టము వచ్చినప్పుడెల్ల మసీదులోనికి వచ్చి పోవుచుండెను. బాబా దర్బారులో అతను కూడ ఒకడయ్యెను.

ఫాల్కే శిరిడీకి తరచు వచ్చుచుండెను. ఫాల్కే కల్యాణ్ లో మరణించెను. తనకు ఘోరి నిర్మాణము వలదనెను. తనను ఒక మామిడి చెట్టు క్రింద సమాధి చేయుమనెను. అతని కుటుంబము అతని కోరికను అలాగే పూర్తి చేసెను. సువాసనతో కూడిన ఒక పూల తోట అతని సమాధి పై వేసిరి. కుటీంబీకులు సమాధిని పూజించెదరు / గౌరవించెదరు. అతని యింటి యెదురుగ ఒక మసీదు వున్నది. అచ్చటనే ఫాల్కే నమాజు చేసెను. (చి.ప. 37.1)

ముగింపు

బాబా అవినాభుణాను బంధమును, తన భక్తులతో మరియు వారి కుటుంబములతో కలిగియుండెను. ఈ భావ ప్రేరితమైన మరియు ఆధ్యాత్మిక బంధములు, గురు–శిష్యుల మధ్య వున్న వాటిని, ఈ పుస్తకములో వివరింపబడినవి బాబా భక్తులు, శిరిడిలో చుట్టు ప్రక్కల గ్రామములలో మరియు దూర ప్రాంతములలో వుండిరి. దగ్గర వున్న వారు బాబాను వారి హారతులను ప్రత్యక్షముగ అనుభవించిరి. దూర ప్రాంతములో వున్న భక్తులకు, బాబా తన చిత్ర పటములతో వారి యిండ్లలో కొలువు తీరి యుండెను. వారు వీటిని బాబా సజీవ రూపములో వున్నట్లు భావించి పూజించుచుండిరి. వారి కుటుంబీకులు యిప్పటికి గౌరవించుచున్నారు. నేటికి వారి యిండ్లకు పోవు భక్తులకు బాబా ఉనికి అచ్చట తెలియుచున్నది.

మనము కూడ ఆయా స్థలములను దర్శించి బాబా యొక్క ప్రేమామృతమును మరియు సువాసనను అనుభవించెదము గాక.

సర్వం సాయి అర్పణమస్తు

షిరిడీ సాయిబాబా మందిరం, లక్ష్మీనగర్, సైదాబాద్, హైదరాబాద్

షిరిడీ సాయిబాబా మందిరం, లక్ష్మీనగర్, సైదాబాద్, హైదరాబాద్

శ్రీ సాయిబాబా యొక్క ప్రేమ, ఈ విశ్వమునంతటది సమైక్యత దృష్టితో ఆవరించియున్నది. అయినప్పటికి, బాబా, బావప్రేరితమైన మరియు ఆధ్యాత్మిక బంధములను, కొందరు భక్తుల యెడ కలిగియుండెను. సాయిబాబా భౌతిక దేహముతో శిరిడి విడిచి యెచ్చటికి పోయి యుండనప్పటికిని, నీమగాంలో వున్న డెంగ్లే గృహమునకు మరియు రహతాలోని చాంద్ గృహములకు వెళ్ళియుండెను. బాబా కొందరు భక్తుల గృహములకు చెక్కిన చిత్ర రూపములో వెళ్లెను. ఈ భక్తుల వంశీకులు, ఈ చిత్రములను పదిలముగ, భక్తి, శ్రద్ధలతో యిప్పటికి కాపాడుచున్నారు. ఈ భక్తులందరు, ప్రస్తుత జన్మలోనే కాక, పూర్వ జన్మలోను కూడా అనుగ్రహింపబడి యుండుట వలననే, సాయిబాబాను తమ తమ గృహములకు ఆహ్వానించు అదృష్టము కలిగియుండిరి.

ఈ పుస్తకము శిరిడి యందు మరియు చుట్టు ప్రక్కలలో గల సాయిబాబా భక్తుల గృహములను గురించి వివరించుచున్నది. ఈ భక్తుల గృహములు వారి జీవితములు సవిస్తరముగ వర్ణింపబడియున్నవి. మనము కూడ వీటిని చదివి, తీర్థయాత్ర చేసిన ఫలమును, బాబా యొక్క అమృత అనురాగ జల్లులను పొందవచ్చును. శిరిడిలో నివసించు భక్తులతో కూడ సాయిబాబాకు గాఢమైన బంధములుండెను. ఈ భక్తులందరు సాయిబాబా తమ గృహముల మీదుగా వెళ్ళుటకు కనిపెట్టుకొని యుండిరి, ఏలనన బాబా పాదధూళి తమ యిండ్లను, ఐహిక జీవితములను, పావనము చేయునని వారి గాఢ విశ్వాసము. ఈ పుస్తకము మనలను గతమునకు పయనింపజేయును. వివిధ సాయి లీలలను వర్ణించి, వాటి మీద మనకు శ్రేష్ఠమగు పాఠములను నేర్పును.

విన్నిచిట్లూరి అరవంకాడు (నీలగిరి)లో జన్మించిరి. మధ్యప్రదేశ్ లోని జబ్బల్ పూర్ లో విద్యను గడించిరి. ఢిల్లీలో వున్న సరెన్ హాస్పిటల్ లో, శిశు వైద్యంను గూర్చి పై చదువులు చదివిరి. తరువాత ఆమె అమెరికాకు పయనించిరి. అచ్చటి వైద్య శాస్త్ర పరీక్షలో ఉత్తీర్ణులైరి. అమెరికన్ అకాడెమి శిశు చికిత్సలో నిపుణురాలు యను బిరుదును పొందెను.

అమెరికాలో నివసించునపుడు తన కుటుంబములో గల కర్మ బంధములను గురించి చింతింప నారంభించెను. ఆమె తండ్రి బాబాను పూజించుచుండెను. కావున ఈమె కూడ చిన్న ప్రాయము నుండి సాయిబాబాను సేవించుచుండెను. బాబాను 60 సం.లు సేవించెను. ఈమె బాబా మంచి స్నేహితుడు యను భావములో పరిగణించుచుండెను. ఎందులకనగ బాబా ఈమె ఏమి చేసినను, అనురాగము చూపుచుండెను.

ఈమె వైద్య వృత్తి నుంచి 50వ సం.న, విరమించి, 1994 సం.న శిరిడీకి వచ్చి, స్థిర నివాసమేర్పరుచుకొనెను. సాయిబాబాను గురించి ఎక్కువగ తెలిసికొనుటకు ప్రయత్నించుచుండెను. సాయిబాబాను గురించి ఎంత ఎక్కువగ తెలిసికొనినను, యింకను తాను అజ్ఞానిగానే వుండుటను గ్రహించెను. ఆహా, అతి గూఢమైన భగవంతుడగు సాయిబాబాను గురించి కొంచెము తెలిసికొనవలెనన్నను ఆమె పెక్కు జన్మలు పొందవలెను. కాని ఆమె అన్వేషణము యింకను సాగుచునే యున్నది.

పెండ్యాల శ్రీనివాస్

డా|| ఓరుగంటి ప్రసాద్

Printed at : సాయిరాం ప్రింటర్స్, 040-23232316